
RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్
తెలుగు దినపత్రిక

17 వ వసంతంలోకి దిగ్విజయంగా..



**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...**
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు :8341110143 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 208 | ఎడిటర్ : బి. వెంకటేశం | ఆదివారం, నవంబర్, 3, 2024 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


## నవంబర్ 25 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు..!

న్యూఢిల్లీ,నవంబర్ 02: పార్లమెంట్ శీతాకాల సమావేశాల నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం సమాయత్తమవుతోంది. నవంబర్ 25, 2024 నుంచి డిసెంబర్ 20, 2024 వరకూ పార్లమెంట్ శీతాకాల సమావేశాలు నిర్వహించాలని కేంద్రం భావిస్తున్నట్లు తెలిసింది. 'వన్ నేషన్, వన్ ఎలక్షన్' ప్రతిపాదనపై ఈశీతాకాల సమావేశాల్లో కీలకంగా చర్చించనున్నారు. వక్ఫ్ సవరణ బిల్లు 2024కు కూడాఈ పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోద ముద్ర పడే అవకాశం ఉంది. 'వన్ నేషన్, వన్ ఎలక్షన్' ప్రతిపాదన, వక్ఫ్సవరణ బిల్లు..ప్రధానంగా ఈ పార్లమెంట్ శీతాకాలసమావేశాలు ఈ రెండు అంశాల చుట్టూనే వాడీవేడిగా సాగనున్నాయి.'వన్ నేషన్-వన్ ఎలక్షన్' ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ ఇప్పటికే ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. జమిలి ఎన్నికలపై మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ కమిటీ ఇచ్చిన నివేదికను మంత్రివర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. జమిలి ఎన్నికల నిర్వహణ కోసం 18 రాజ్యాంగ సవరణలను ఈ హైలె వల్ కమిటీ సిఫార్సు చేసింది.



## డిసెంబర్‌లో సర్పంచ్ ఎన్నికలు..!

### మంత్రి పొంగులేటి సంచలన వ్యాఖ్యలు..?



**హైదరాబాద్,నవంబర్,2,తెలంగాణ పత్రిక :** స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ డిసెంబర్‌లో సర్పంచ్ ఎన్నికలు జరుగుతాయని వచ్చే సంక్రాతి నాటికి కొత్త పాలక వర్గాలు కొలువుదీరుతాయని అన్నారు. శనివారం హైదరాబాద్‌లో మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన మంత్రి... తెలంగాణలో సీఎం మార్పు అంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు. తమప్రభుత్వానికి ఇంకా నాలుగేండ్ల ఒక నెల పీరియడ్ ఉందని అప్పటి వరుక ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డినే కొనసాగుతారన్నారు. కాంగ్రెస్ రెండవ సారి అధికారంలోకి వచ్చాక సీఎం ఎవ రనేది అధిష్టానం నిర్ణయిస్తుందన్నారు. ఏదో ఒకటి మాట్లాడాలి కాబట్టి ప్రతిపక్షాలు అబద్దాలు మాట్లాడుతున్నారని విమర్శించారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా ప్రత్యేక యాప్ సిద్ధం చేసినట్లు మంత్రి వెల్లడించారు.ఎంపికలోఈప్రత్యేకయాప్‌దే కీలకపాత్ర అని అందుకే ఇంత సమయం పట్టిందన్నారు. ఆధార్‌తో సహా అన్నివివరాలు యాప్‌లో పొందుపరుస్తామని తెలిపారు. ఈనెల 5,6 తేదీల నుంచి ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. 15 రోజుల్లో గ్రామ కమిటీల ద్వారా ఎంపిక పూర్తి చేసి ఆ వెంటనే లబ్ధిదారుల జాబితాలను ఖరారు చేస్తామన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని చెప్పారు.

## భాజపా పాలిత రాష్ట్రంతో పోల్చినా మాదే రికార్డు..



**హైదరాబాద్,నవంబర్,2,తెలంగాణ పత్రిక :** ప్రధానిమోదీ విమర్శలకు 'ఎక్స్'వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి సమాధాన మిచ్చారు. "అధికారంలోకివచ్చిన 2రోజుల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షల సదుపాయాన్ని అమల్లోకి తీసుకొచ్చాం. ఉచిత బస్సు ప్రయాణం వల్ల మహిళలకు రూ.3433 కోట్లు ఆదా అయింది. ఏడాది కాకముందే దేశంలోనే అతిపెద్ద రుణమాఫీ అమలు చేశాం. 22 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల వరకు రుణ మాఫీ చేశాం. ఇందులో భాగంగా కేవలం 25రోజుల్లోనే రూ.18వేల కోట్లు జమ చేశాం. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించాం. భాజపాపాలిత రాష్ట్రాల్లో గ్యాస్ ధరలు అధికంగా ఉన్నాయి. తెలంగాణలో రూ.500కే సిలిండర్ ఇస్తున్నాం. ఇప్పటివరకు 43 లక్షల మందికి సిలిండర్ పథకం ద్వారా లబ్ధి చేకూరింది. అధిక సంఖ్యలో ఉద్యోగ నియామకాలు చేపడుతున్నాం. గ్రూప్స్ పరీక్షలను రెగ్యులర్‌గా నిర్వహిస్తున్నాం. 11 నెలల్లోనే 50 వేలకు పైగా ఉద్యోగ నియామకాలు చేపట్టాం. నియామకాల్లో ఏభాజపా పాలిత రాష్ట్రంతో పోల్చినా మాదే రికార్డు. హాస్టల్ విద్యార్థుల డైట్, కాస్మోటిక్ ఛార్జీలను 40శాతానికి పైగా పెంచాం. మూసీ పునరుజ్జీవానికి నడుం బిగించాం.

కబ్జాకుగురైన నీటివనరులను సంరక్షిస్తు న్నాం. ఫ్యూచర్ సిటీ కోసం మాస్టర్ ప్లాన్ ఖరారు చేస్తున్నాం. స్కిల్ వర్సిటీ,స్పోర్ట్స్ వర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నాం. ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానంపై పవిత్రమైన నిబద్ధతతో ఉన్నాం." అని రేవం త్‌రెడ్డి తెలిపారు. ఆర్థికంగా ఆచరణ సాధ్యమై నహామీలు మాత్రమే ఇవ్వాలని తమపార్టీ నాయకులకు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లి కార్జున ఖర్గేసూచించిన నేపథ్యంలో ప్రధాని మోదీతనదైన శైలిలో స్పందించారు. బూటకపు హామీలతో కాంగ్రెస్ చాలాచోట్ల ప్రజల ముందు దోషిగా నిలబడిందని,అందుకే వాస్త వాలను ఆ పార్టీ ఇపుడిపుడే గ్రహిస్తోందని శుక్రవారం ప్రధాని వరుస ట్వీట్లతో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న హిమాచల్ ప్రదేశ్,కర్ణాటక, తెలంగాణల్లో అభివృద్ధి కుంటుపడి, ఆర్థిక పరిస్థితి దిగజారిందని ప్రధాని విమర్శించారు. అంతర్గత రాజకీయాలు,దోపిడీలోబిజీగాఉన్న కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే అమలులో ఉన్న పథకాలను సైతం ఉపసంహరించు కొంటున్నట్లు ఆరోపించారు. హిమాచల్ ప్రదేశ్‌లో ప్రభుత్వఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించడం లేదని, తెలంగాణలో కాంగ్రెస్ హామీ ఇచ్చినరుణ మాఫీ అమలు కోసం రైతులు ఎదురుచూ స్తున్నారని మోదీ పేర్కొన్నారు. కాంగ్రెస్ ఉత్తుత్తి హామీల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రధాని కోరారు. ఈ విమ ర్శల నేపథ్యంలో శనివారం తాజాగా రేవం త్‌రెడ్డి సమాధానమిచ్చారు.

## మోదీ విమర్శలకు రేవంత్ రిప్లై...

## పగలు, పంతాలతో సాధించిదేమిటి..?

### - కేంద్ర మంత్రి బండి సంజయ్

**హైదరాబాద్,నవంబర్,2,తెలంగాణ పత్రిక :** పగలు, పంతాలు, రాజకీయ కక్షలతో సాధించేదేమీ లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఎన్నికల వరకేరాజకీయాలు అని,ఆతర్వాతరాజకీ యాలకు అతీతంగా కలిసికట్టుగా పనిచేసి ప్రజల ఆకాంక్షలను నెరవేరుద్దామని కోరారు. కరీంనగర్ జిల్లాచొప్పదండి నియోజకవర్గం మల్యాల మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి పలుఅభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నడూ ప్రోటోకాల్ పాటించలేదని, కేంద్రం మంజూరుచేసిన నిధులనుకూడా దారి మళ్లించిందని మండిపడ్డారు. కమీషన్లు,పేరు ప్రఖ్యాతలకేప్రాధాన్యమిచ్చిందే తప్పనిబంధనల ప్రకారం పనిచేయలేదని,అధికారులను కూడా పని చేసుకోనివ్వలేదని అన్నారు.మల్యాల నుంచి కాచారం వరకు రోడ్డు విస్తరణ కోసం రూ.25 కోట్లఇచ్చినందుకు ప్రధాని మోదీకి,నితిన్‌గడ్కారీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## అమిత్‌షాపై... అసంబద్ధ ఆరోపణలు..

### కెనడా హైకమిషన్ ప్రతినిధికి భారత్ సమన్లు

**న్యూఢిల్లీ,నవంబర్ 02:** జస్టిన్ ట్రుడో నాయకత్వంలోని కెనడా ప్రభుత్వం భారత్ పట్ల మరోసారి విషం చిమ్మింది. కెనడా గడ్డపై ఖలిస్థానీ సానుభూతిపరులపై దాడుల వెనుక భారత్ పాత్ర ఉందంటూ ఆ దేశ మంత్రి డేవిడ్ మోరిసన్ ఆరోపణలు చేయడంపై భారత్ తీవ్ర అభ్యంతరం తెలిపింది. ఆ ఆరోప ణలు పూర్తిగా అసంబద్ధమైనవని కొట్టిపారేసింది. న్యూఢిల్లీలో కెనడా హైకమిషన్ ప్రతినిధిని పిలిపించి మందలించినట్టు భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ శనివారంనాడు వెల్లడించారు. 'కేంద్ర హోం మంత్రి అమిత్‌షాపై అక్టోబర్ 29న అట్టావాలో జరిగిన పబ్లిక్ సేఫ్టీ అండ్ నేషనల్ సెక్యూరిటీకి సంబంధించిన స్టాండింగ్ కమిటీ ముందు డేవిడ్ మోరిసన్ నిరాధార ఆరోపణలు చేశారు. దీనిపై న్యూఢిల్లీలోని కెనడా హై కమిషన్ ప్రతినిధిని పిలిపించి నిరసన తెలిపాం. మోరిసన్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా నిరాధారమని,అసంబద్ధమైనవని పేర్కొంటూ డిప్లమాటిక్ నోట్ ఆయనకు ఇచ్చాం" అని రణ్‌ధీర్ జైశ్వాల్ తెలిపారు. భారత్‌ను అప్రతిష్టపాలు చేయాలని వ్యూహంలో భాగంగానే నిరాధారమైన సమాచారాన్ని కెనడా ఉన్నతాధికారులు ఉద్దేశపూర్వకంగా అంతర్జాతీయ మీడియాకు లీక్ చేస్తున్నారని, కెనడా ప్రత్య రాజకీయ అజెండా,ప్రవర్తనా విధానమే ఇందుకు కారణమని జైశ్వాల్ తప్పుపట్టారు. ఏమాత్రం బాధ్యత లేని ఇలాంటి చర్యల వల్ల ఇరుదేశాల దౌపాక్షిక సంబంధాలపై తీవ్ర ప్రభావంఉంటుందని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఖలిస్థాన్ అనుకూల వాది నిజ్జర్ హత్య వెనుక భారత్ కుట్ర ఉందంటూ గతఏడాది కెనడా ప్రభుత్వం ఆరోపించినప్పటికీ నుంచి భారత్-కెనడా మధ్య దౌత్య సంబంధాలు దెబ్బతినడం మొదలైంది. కెనడా అభియోగాన్ని భారత్ తీవ్రంగా ఖండించడంతో పాటు ఆధారాలు అడిగినప్పటికీ ట్రుడో సర్కార్ ముఖం చాటేస్తూ వచ్చింది. ఇటీవల తిరిగి నిజ్జర్ హత్య కేసు అనుమా నితుల జాబితాలో భారత హైకమిషనర్ సంజయ్ కుమార్ వర్మ పేరును కెనడా చేర్చడంతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. వర్మతో సహా పలువురుదౌత్యవేత్తలను భారత్ వెనక్కి రప్పిం చింది. ఢిల్లీలోని పలువురు కెనడా దౌత్యవేత్తల ను దేశం నుంచి బహిష్కరించింది.





## ట్రంప్-హ్యారిస్‌లో విజేత ఎవరు..? అందరి చూపూ నవంబర్ 5 వైపే..!





**వాషింగ్టన్,నవంబర్ 02:** అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచార పర్వం తుదిఘట్టానికి చేరింది. నవంబర్ 5న అధ్యక్ష ఎన్నికల ప్రధాన పోలింగ్ జరుగనుండటంతో ఇటు అమెరికాతో పాటు ప్రపంచ దేశాలు ఉత్కంఠతో ఎదురుచూస్తున్నాయి. పోలింగ్‌కు మరో మూడు రోజుల మాత్రమే సమయం ఉన్నందున రిపబ్లిన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్, డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థినిగా ఉన్న భారత సంతతికి చెందిన కమలా హ్యారిస్ గెలుపునకు అత్యంత కీలకమైన రాష్ట్రాల్లో విస్తృత ప్రచారం సాగిస్తున్నారు...

## జీపీ లేఅవుట్ల రిజిస్ట్రేషన్‌ల బంద్ మూర్ఖపు చర్య..

### - సర్కార్‌పై మండిపడ్డ కేటీఆర్



**హైదరాబాద్,నవంబర్,2, తెలంగాణ పత్రిక :** హెచ్ఎండీఏ పరిధిలోని గ్రామ పంచాయితీ లే అవుట్లలో వెలిసిన వెంచర్లలో రిజిస్ట్రేషన్లు బంద్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండిం చారు. ఇది పూర్తిగా మూ చర్యేనని మండిపడ్డారు. ఏమాత్రం పేదలు, మధ్య తరగతి ప్రజల గురించి ఆలోచించకుండా ఇలాంటి పిచ్చినిర్ణయాలు తీసుకోవటం ఆశ్చర్యం కలిగిస్తోందని, పరిపాలన అనుభ వం లేకుండా తుగ్లక్‌ను తలపించేలా రేవంత్ రెడ్డి నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనిర్ణయాలతో పేద ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మేరకు ఈరోజుఓ ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రకటనలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతర్వాత ముఖ్యంగా పేద, మధ్య తరగతి ప్రజలను టార్గెట్ చేసిందని కేటీఆర్ ధ్వజమెత్తారు.మొన్నటి వరకు హైడ్రా, మూసీ పేరుతో పేదల గూడు కూల్చేసిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు తాజాగా హెచ్ఎండీ పరిధిలోఉన్నపేదలు, మధ్య తరగతిని టార్గెట్ చేశారన్నారు. ఎన్నికల ముందు ప్లాట్లకు ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తామని కాంగ్రెస్‌పార్టీహామీ ఇచ్చింది కదా..?ఎన్నో ఏళ్లుగాఆ ప్లాట్లు ఎంతో మంది చేతులు మారాయని..ఇప్పుడు ప్రభుత్వంవచ్చి ఆరిజిస్ట్రేషన్లుచెల్లవు, ఇకమళ్లీ రిజిస్ట్రేషన్ చేయమ ంటే వాళ్ల పరిస్థితి ఏమవుతుంది? ప్రభుత్వమం టే ఏళ్లుగా నెలకొన్న సమస్యలను పరిష్కరించాల్సిందిపోయి..ఇన్నేళ్లుగాలేని సమస్యలను సృష్టించడం దారుణం. రేవంత్ రెడ్డి చేస్తున్న తుగ్లక్ పనులకు పేద,మధ్య తరగతి ప్రజలే సమిధలవుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న సమయంలో వేలాదిగా జీపీల్లో లేఅవుట్లు వెలిశాయి.

## జార్ఖండ్ రాష్ట్రానికి చెల్లించాల్సిన బొగ్గు బకాయిలను చెల్లించండి

### ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్



**రాంచీ,నవంబర్ 02:** జార్ఖండ్ రాష్ట్రఅసెంబ్లీఎన్నికలు నవంబర్ 13,20 తేదీల్లో రెండు దశల్లో జరగ నున్నాయి. ఈ నేపథ్యంలో నేడు, రేపు ఆ రాష్ట్రంలో జరగనున్న ఎన్నికల ప్రచారంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ప్రధానమం త్రి మోడీ పాల్గొననున్నారు. దీంతో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ జార్ఖండ్ రాష్ట్రానికి రావాల్సిన 1.36 లక్షల కోట్ల బొగ్గు బకాయిలను చెల్లించమని మోడీని, అమిత్‌షాను కోరారు. ఈమేరకు ఆయన శనివారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. 'నేడు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, రేపు ప్రధానమంత్రి మోడీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు జార?ండ్‌కు రానున్నారు. ఈ సందర్భంగా జార?ండీలకు చెల్లించాల్సిన రూ. ఒక లక్షా 36 వేల కోట్ల బకాయిలను తిరిగి చెల్లించాలని చేతులు జోడించి అభ్యర్థిస్తున్నాను.

# బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఈటల?

### రాజకీయ అనుభవం, సమస్యపై పోరాడే మనస్తత్వం, ప్రజల తో అనుబంధం,



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్నవంబర్ 2 ( తెలంగాణ పత్రిక)**తెలంగాణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా బీసీ వర్గానికి చెందిన రాజకీయ అనుభవం గల ఈటల రాజేందర్ కు అవకాశం కల్పించేందుకు కేంద్రం సిద్ధం అయినట్టుగా తెలుస్తుంది, రాష్ట్రంలో బిజెపి పార్టీని బలోపతం చేయడంతో పాటు రాబోయే ఎన్నికలలో పార్టీని ప్రజలలోకి తీసుకువెళ్లే నాయకుని కోసం సుదీర్ఘంగా ఆలోచించి కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా రాష్ట్ర పార్టీ పగ్గాలు ఈటలకు ఇవ్వనున్నట్లు ఆలోచిస్తున్నారు,గత ఎన్నికలలో బిజెపి పార్టీ బీసీ ముఖ్యమంత్రి అనే నినాదంతో ఎన్నిక రంగంలోకి దిగిందని ఇప్పుడు కూడా ప్రజల్లోకి పార్టీని తీసుకెళ్లాలని ప్రక్రియతో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండగా ప్రతిపక్షం బి ఆర్ ఎస్ లో ఉంది ఈ రెండు పార్టీలను అధిగమించి ప్రజల్లోకి వెళ్లాల్సి ఉంది, ఈసారి కూడా బీసీ వర్గానికి చెందిన నేతకు అవకాశం ఇస్తే కాంగ్రెస్ పార్టీకి సవాల్ గా పిసిసి నేతను బీసీకి కట్టబెట్టిన కాంగ్రెస్ ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు ప్రయత్నం చేస్తున్నది, అలాగే భారతీయ జనతా పార్టీ అదే దారిలో పయనించేందుకు అడుగులు వేస్తుంది, తెలంగాణలో బలమైన శక్తిగా ఎదగాలని చూస్తున్న కమలం పార్టీ ఆ దేశంగా అడుగులు వేస్తోంది బీసీ నినాదంతో గత ఎన్నికల్లో ప్రచారం చేసిన పార్టీ ఆశించిన సీట్లను సంపాదించుకుంది, 8 మంది ఎమ్మెల్యేలను తన ఖాతాలో వేసుకొని ఈసారి టార్గెట్ అధికారం అన్నట్లుగా పావులు కదుపుతుంది సరైన అవకాశం వస్తే రూలింగ్ లోకి రావాలని చూస్తోంది, మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ వైపు అధిష్టానం చూస్తుందని వినిపిస్తుంది సీనియర్ నేతగా తెలంగాణ రాజకీయాలలో పూర్తి అవగాహన కలిగిన నేతగా ఆయనకు మంచి పేరుంది, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేశారు క్షేత్రస్థాయికి వెళ్లి సమస్యలపై పోరాడే మన స్వతం కలిగిన ఈటలకు అధ్యక్ష పదవి కట్టబెట్టాలని అధిష్టానం ఆలోచన. కాంగ్రెస్కు బీఆర్ఎస్ కు దీటుగా టిఆర్ఎస్ దూకుడును కాంగ్రెస్ ట్రెండ్ ను తట్టుకొని పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లాలంటే అనుభవంతో పాటు విస్తృత పరిచయాలు అవసరం, రెండు పార్టీలను తట్టుకొని రాజకీయ క్షేత్రంలో నిలవాలి అంటే సమర్థవంతమైన నేత అవసరం దానికి తోడు బీసీ సామాజిక వర్గంలో బలమైన నేతగా ఉండడంలో ఆయనతో పార్టీ బలోపేతం అవుతుందనేది బిజెపి నేతల నిర్ణయం, పలువురు రాష్ట్ర నాయకులు ఈటలకు మద్దతు ఇవ్వడంతో ఆయనకు అధ్యక్ష పదవి కట్టబెట్టడం పక్క అని తెలుస్తుంది, ఇప్పటివరకు అధ్యక్షుడిగా ఉన్న కిషన్ రెడ్డి కేంద్ర మంత్రి రెండు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించలేకపోతున్నారు అధ్యక్ష పదవి బీసీ నేతకు కట్ట పెట్టాలని కిషన్ రెడ్డి కేంద్ర పెద్దలకు చెప్పారని తెలుస్తుంది, దీంతో సరైన బీసీ నేత కోసం అధిష్టానం ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తుంది,

# తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం

### గూడూరు మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు గుండెబోయిన మల్లేష్ యాదవ్

**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 2. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-** గూడూరు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన, పత్రిక విలేకరుల సమావేశంలో, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు గుండబోయిన మల్లేష్ మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించిన, బి ఆర్ఎస్ ప్రభుత్వం. అన్ని వర్గాల ప్రజల నుండి, పేదలను గుర్తించి, సంక్షేమ ఫలాలను అందించడానికని, ఆనాడు సర్వ కుటుంబ సర్వే కార్యక్రమాన్ని నిర్వహించి, తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసింది. అదే ఆలోచన ధోరణితోనే నేడు ముఖ్యమంత్రి కులగణన సర్వే నిర్వహించాలని ఆదేశాలిస్తే.. రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఈ సర్వే ఆధారంగానే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయి అనడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం చేయాలనుకుంటున్న కులగణనా సర్వే మాటున మోసం చేయాలనే ఉద్దేశ్యమే కనబడుతుందని అన్నారు. ఈ కులగణన సర్వే ప్రజలకు మేలు చేయడం కోసమా? కీడు చేయడం కోసమా? అనే సందేహానికి స్పష్టంగా తావిస్తుందని అన్నారు. ఈ సర్వే పేరుతో



తెలంగాణ రాష్ట్ర ప్రజలను అయోమయానికి గురి చేస్తుందని ఎద్దేవ చేశారు. తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని, ప్రజాపాలన అనే పేరు మాయమాటల మాటున, కాలయాపన చేస్తుందే తప్ప! కార్యాచరణకు రూపం దాల్చడం లేదని నిశితంగా విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ పాలలోనే ఒక స్పష్టత లేకపోతే, దీనివల్ల ప్రజలకు ఎంత మేలు జరుగుతుందో? లేదో ? అర్థం కాని పరిస్థితి నెలకొని ఉందన్నారు. గ్రామపంచాయతీ పాలన మొత్తం కుంటుపడి పోయిందని, ప్రజలందరూ అన్ని రకాల కష్టాలకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఒక క్లారిటీతో చిత్తశుద్ధితో పని చేయాలని, కాలయాపన కాకుండా, క్షేత్రస్థాయిలో సంక్షేమ పథకాలు అమలయ్యే దిశగా ప్రభుత్వ యంత్రాంగం పని చేయాలని వ్యాఖ్యానించారు.

# రైతు రక్షణ చట్టాలతో పాటు రాజ్యాంగ పరిరక్షణ కృషి చేస్తా...

### నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్, మెదక్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి ఏటి ఆంజనేయులు

**నంగునూరు, నవంబర్ 2 (తెలంగాణ పత్రిక):**రైతు రక్షణ చట్టాలతో పాటు రాజ్యాంగ పరిరక్షణ కృషి చేస్తానని నిజామాబాద్ అదిలాబాద్ కరీంనగర్ మెదక్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి ఏటి ఆంజనేయులు అన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని అప్పాలయిచెరవు గ్రామంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆంజనేయులు మాట్లాడుతూ పట్టభద్రులు ఈ నెల ఆరవ తేదీ వరకు ఓటు హక్కు నమోదు చేసుకుని ఎన్నికల్లో తనకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. తనను గెలిపిస్తే నిరుద్యోగ ఉపాధి, మహిళలకు ప్రత్యేక రక్షణ చట్టాలు, ఉద్యోగులకు పెన్షన్, టి ఏ, డి ఏ పెంపు కు కృషి చేస్తానన్నారు. ఉచిత కోచింగ్ సెంటర్స్ ఏర్పాటుకు,కార్మికులకు కోసం కార్మిక చట్టాల అమలుకై పోరాడుతానని చెప్పారు. ఉచిత విద్య, వైద్యం ప్రతి ఒక్కరికి అందేలా చేస్తానన్నారు. వీటి అమలు కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై వత్తిడి తెస్తానన్నారు. నేను ఒక నిరుపేద కుటుంబానికి చెందిన వాడినేనని డిగ్రీ చదివి ఏ ఉద్యోగం కూడా రాకుండా ఎన్నో అవమానాలు, ఇబ్బందులు పొందనన్నారు. నాలాగా ఏ విద్యావంతుడు కూడా



బాధపడొద్దని అందుకే పట్టభద్రుల ఎమ్మెల్సీ లో పోటీ చేస్తున్నానని చెప్పారు. నాలాంటి వాడికి ఓట్లేసి గెలిపించినట్లయితే నాలాగా ఎవరూ కూడా ఇబ్బందులు పడే అవకాశం ఉండదన్నారు. వడ్ల కొనుగోలులో ప్రభుత్వం జాప్యం చేయడం వల్ల రైతులు తమ ధాన్యాన్ని నష్టానికి ప్రైవేటు మిల్లర్లకు అమ్ముకుంటున్నారని, దీనిపై వెంటనే చర్య తీసుకోవాలన్నారు. తేమశాతం మీద కండిషన్స్ లేకుండానే వడ్లు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులను ఇబ్బందుల పాలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి వడ్లు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో రైతులతో ప్రభుత్వ కార్యాలయాల ముట్టడి కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

# వెన్నల ఫౌండేషన్ సారథ్యంలో 35000 వేళ రూపాయలు ఆర్థిక సహాయం అందజేత

### పాలకుర్తి స్థానిక శాసన సభ్యురాలు హనుమండ్ల యశస్విని రెడ్డిక్రీడలలో రాణిస్తున్న తెలంగాణ రైతు బిడ్డ తేజాస్విని

**తెలంగాణ పత్రిక :** పాలకుర్తి/తొర్రూరుబీహైదరాబాద్ మల్లా రెడ్డి కాలేజీ నందు ఇంజనీరింగ్ చదువుతున్న తేజస్విని రెడ్డి అటు విద్య లోను ఇటు క్రీడల లోనూ రానిస్తున్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లాకి చెందిన ఒక సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన బల్గూరి తేజస్విని మహిళల జాతీయ స్థాయి ఫెన్సింగ్ మరియు కబడ్డీ క్రీడాకారులు, గతంలో ఎన్నో రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని మెడల్స్ సాధించారు.ఈనెల 06-11-2024 నుండి 11-11-2024 వరకు జమ్మూ అండ్ కాశ్మీర్ లో జరగబోయే ఫెన్సింగ్ జాతీయ స్థాయి పోటీలలో మన తెలంగాణ రాష్ట్ర%శీ% తరుపున పాల్గొననున్నారు..ఈ విషయం ఏమైల్యే దృష్టికి రాగా వారు తక్షణమే స్పందించి క్రీడాకారులని



ప్రోత్సహించడం మన బాధ్యత అని వెన్నల ఫౌండేషన్ సారథ్యంలో 35000 వేళ రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ సమావేశంలో వెన్నెల స్ట్రాటెజిక్ నెటవర్కింగ్ ముఖ్య కార్యనిర్వాహన అధికారి బండి చైతన్య రెడ్డి పాల్గొన్నారు.

# తహసిల్దార్ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**దుబ్బాక ప్రతినిధి,నవంబర్02(తెలంగాణ పత్రిక):**దుబ్బాక మండల నూతన తహసిల్దార్ గా పదవి బాధ్యతలు చేపట్టిన సంజయ్ కుమార్ ను శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్,దుబ్బాక మండలం పిఏసిఎస్ వైస్ చైర్మన్ కాల్వ నరేష్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా నాయకులు మల్లు గారి రామచంద్రారెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు తునికి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక సర్వేతో ఉదాత్తమైన లక్ష్యం సాకారం అవుతుంది

### - కుల గణన సర్వేతో సరికొత్త వెలుగు
### - సమాజంలో సమానత్వం దిశగా సాటిలేని అడుగులు
### - సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో సంపూర్ణ వివరాలు
### - ఎన్యుమరేటర్లు గా ఉపాధ్యాయ సేవలు
### - పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు





**పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్-02 (తెలంగాణ పత్రిక):**పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్. కే గార్డెన్స్ లో పెద్దపల్లి డిసిసి అధ్యక్షులు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ రాజ్ ఠాకూర్ తో కలిసి కుల గణన సమగ్ర కుటుంబ సర్వే పై పెద్దపల్లి జిల్లా స్థాయి విస్తృత మరియు రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై సమగ్ర కుల గణన ద్వారా ఇంటింటి సర్వే అవశ్యకతను అలాగే ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీల విధంగా కుల గణన చేసి ఎన్రోల్మెంట్ అధికారులతో ప్రతి ఇంటికి గడప కి వెళ్లి సమగ్ర సర్వే అంశాలను నాయకులకు, కార్యకర్తలకు వివరించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు.అనంతరం ఎమ్మెల్యేలు పలు కుల సంఘాల నాయకులు, మేధావులు కుల గణన పట్ల సలహాలను సూచనలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ల చైర్మన్లు మినుపాల ప్రకాష్ రావు, ఈర్ల స్వరూప, గందు సంజీవ్ తొట్ల తిరుపతి యాదవ్, మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, కాదర్ల శ్రీనివాస్, బుషణవెన రమేష్ గౌడ్, సమా రాజేశ్వర్ రెడ్డి, వేగొళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, గజవెన సదయ్య, సురేష్ గౌడ్, అల్ల సుమన్ రెడ్డి పట్టణ కౌన్సిలర్లు, రామగుండం కార్పొరేటర్లు, మంథని నాయకులు, పలు కుల సంఘాల నాయకులు, సభ్యులు, మహిళా సోదరీమణులు,పెద్దపల్లి, రామగుండం, మంథని, ధర్మపురి నియోజకవర్గాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు అన్యక్రాంతం అవుతుందన్న సిపిఎం నాయకుల ఫిర్యాదు మేరకు

### హైడ్రా డిప్యూటీ కలెక్టర్ మాదాపూర్ లో పర్యటన..





**రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, నవంబర్ 02, (తెలంగాణ పత్రిక)**ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం సిపిఎం ఇచ్చిన ఫిర్యాదు మేరకు మాదాపూర్ లోని 41/14 సర్వే నంబర్లు జరుగుతున్న నిర్మాణాలను పరిశీలించిన హైడ్రా డిప్యూటీ కలెక్టర్ విజయ్ కుమార్.సిపిఎం నాయకులు శోభన్, ప్రభుత్వ భూముల పరిరక్షణ కోరుతూ వివరాలు తెలపగా తమ శాఖ నుండి చర్యలు తీసుకుంటామని హైడ్రా అధికారులు.ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం ఏ విధంగా జరుగుతుందో డిప్యూటీ కలెక్టర్ కు వివరించిన సిపిఎం జోన్ కార్యదర్శి చల్లా శోభన్ జోన్ సభ్యులు కొంగరి కృష్ణ. సీతారామయ్య. మాణిక్యం. వరుణ్. శ్రీనివాస్.ఈ సందర్భంగా సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శోభన్. మాట్లాడుతూ శేర్లింగంపల్లి మండలం పరిధిలోని ఖానా మెట్ విలేజ్ లో 41/14 సర్వే నంబర్లు మొత్తం 250 ఎకరాలకు సంబంధించిన ప్రభుత్వ భూమిని గత ప్రభుత్వం వివిధ సంస్థలకు కేటాయించింది అని తెలిపిన సిపిఎం శోభన్.సుమారుగా 70 ఎకరాల భూమి ఇంకా ప్రభుత్వ ఆధీనంలో ఉన్నప్పటికీ అనేక పర్మిషన్లు తీసుకొని ప్రభుత్వ భూములనే లక్ష్యంగా చేసుకుంటూ ప్రైవేటు సర్వేనెంబర్లు వేసి 41/14లో నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపిచ్చిన సిపిఎం నాయకులు.గతంలో రెవెన్యూ యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదంటున్న సిపిఎం నాయకులు.ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కోసం ఏర్పడిన హైడ్రా కమిషన్ దృష్టికి తీసుకెళ్లగా కమిషన్ సభ్యులు ఈరోజు పర్యటించడం తమ పోరాటానికి బలాన్ని ఇచ్చిందని ఆయన తెలిపారు. హైడ్రా పై తమకు సంపూర్ణ నమ్మకం ఉందని ప్రభుత్వ భూముల రక్షణ కోసం హైడ్రాకు తమ పార్టీ వైపు నుండి సంపూర్ణ సహకారం ఉంటుందన్న సిపిఎం..

# దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తాం

### డీసీసీ అధ్యక్షులు, గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ తూంకుంట నర్సారెడ్డి

**కుకునూరుపల్లి, నవసంబర్ 02,(తెలంగాణ పత్రిక):**కుకునూరుపల్లి మండల కేంద్రంలో శనివారం ముదిరాజుల కుల దైవం పెద్దమ్మ తల్లి అమ్మవారిని గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తూంకుంట నర్సారెడ్డి దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన, ముదిరాజ్ సంఘము సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం తరపున తమ సహకారం ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ అధ్యక్షులు



విరుపాక శ్రీనివాస్ రెడ్డి, కొంతం కర్ణాకర్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ లు కాచం నవీన్, ఐలం శివ మాజీ ఎంపీటీసీ ఇండ్ల కనకయ్య ముదిరాజ్, మల్లం ఐలయ్య, కొంతం రాజు, శ్రీకాంత్ రెడ్డి, కిష్టారెడ్డి, రెడ్డమైన రవీందర్, కోల ఉపేందర్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ పిస్క అమరేందర్, ముదిరాజ్ కమిటీ సభ్యులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# మన్నేవారి జలాల్ పూర్ గ్రామంలోని కాళికాదేవి ఆశ్రమాన్ని

### శ్రీ జగదాంబ త్రీ శక్తిపీఠం అధిపతి బ్రహ్మశ్రీ తాలూరి బనారస్ బాబా సందర్శించారు





**మెదక్ జిల్లా వెల్దుర్తి ప్రతినిధితెలంగాణ పత్రిక** నవంబర్ 2మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం మన్నేవారి జలాల్ పూర్ గ్రామంలోని కాళికాదేవి ఆశ్రమాన్ని శ్రీ జగదాంబ త్రీ శక్తిపీఠం అధిపతి బ్రహ్మశ్రీ తాలూరి బనారస్ బాబా సందర్శించారు. ఈ సందర్భంగా కాళికామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ కాళికామాత దేవాలయం గోశాల వద్ద నిత్య అన్నదానం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులకు ప్రవచనాలను వినిపించారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీమాతా ఉద్ధం సేవ ట్రస్టు చైర్మన్, కాళికా మాత దేవాలయం వ్యవస్థాపకులు సత్యనారాయణ, వెల్దుర్తి మండల మహిళా అధ్యక్షురాలు ముక్తాబాయ్, కొమిరిశెట్టి రమేష్ గుప్తా,వెల్దుర్తి మండల టిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు సహకారం శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాజీ కార్పొరేషణ్ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్

**తెలంగాణ పత్రిక నవంబర్02** జహీరాబాద్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ రామ కృష్ణ రెడ్డి జన్మదిన సందర్భంగా మాచునూర్ ఫార్మ్ హౌస్ లో కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ కార్పొరేషన్ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్ ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు కొనింటి మానికిరావు డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అశోక్ షేరి సురేందర్ రెడ్డి అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ పత్రిక

## సంపాదకీయం

### రష్యా ఒంటరి కాదు-'బ్రిక్స్' సందేశం

ఉడుత ఊపులకు భయపడేది లేదు, ఆంక్షలు విధించినా మరొకటి చేసినా రష్యా ఒంటరి కాదు అన్నదే రష్యాలోని కజాన్ పట్టణంలో జరిగిన పదహారవ వార్షిక " బ్రిక్స్‌ప్లస్ " శిఖరాగ్ర సభ సందేశం. ప్రపంచాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకోవాలని చూస్తున్న అమెరికా, దానిఅనుంగు దేశాలకు సున్నితంగా చేసిన ఒక హెచ్చరిక ఇది. అయితే నిర్దిష్టంగా సాధించిందేమిటి? అని అడిగేవారికి అరగ్లాసు నిండిన ఉదాహరణ మాత్రమే చెప్పగలం. ప్రభుత్వాల మధ్య సహకారం, వివిధ అంశాలపై ఉమ్మడి అవగాహన సాధన వంటి వాటిపై కేంద్రీకరణతో ప్రారం భమైన ఈ కూటమి ఇంకా బాల్యదశలోనే ఉంది. అమెరికా డాలరు ఆధిపత్యం నుంచి బయటపడటంతో పాటు అనేక అంశాల మీద సానుకూల వైఖరితో ముందుకు పోతున్న కారణంగానే ఈ కూటమిలో చేరేందుకు అనేక దేశాలు ముందు కొస్తున్నాయి. ముప్పు ఊహిస్తున్నవారు బుసలు కొడుతున్నారు. స్థాపకదేశాలైన బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా తరువాత చేరిన దక్షిణ కొరియాలతో పాటు ఇరాన్, ఈజిప్టు, ఇథియో పియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ తొలిసారిగా సభ్యత్వహో దాతో హాజరు కాగా మరికొన్ని కొత్త దేశాలు కజాన్ సభకు హాజరయ్యాయి. గతం లోనే ఆహ్వానం అందుకున్న సౌదీ అరేబియా, అర్జెంటీనాలతో పాటు కొత్తగా ఆసక్తి చూపుతున్న లేదా దర ఖాస్తు చేసుకున్న అజర్‌బైజాన్, బెలారస్, టర్కీ, మంగోలియా వంటి రెండు డజన్ల దేశాలకు పుతిన్ ఆహ్వానం పంపాడు. రానున్న రోజుల్లో లాంఛనాలు పూర్తి చేసుకొని అవి చేతులు కలపబోతున్నాయి. ప్రపంచ భూవిస్తీర్ణంలో 30, జనాభాలో 45శాతం ఉన్న దేశాలు ఈ కూటమిలో ఉండగా జీడీపీలో 27శాతం, 5.2లక్షల కోట్ల డాలర్ల విదేశీ మారక ద్రవ్యం కలిగిన ఈ కూటమి దేశాలను చిన్నవైనా పెద్ద దేశాలైనా విస్మరించజాలవు. న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్, బ్రిక్స్ కంటింజెంట్ రిజర్వు అరేంజ్‌మెంట్, బ్రిక్స్ గణాంకాల ఉమ్మడి ప్రచురణ వంటి చొరవలతో ఇటీవలి కాలంలో వివిధ అంశాలలో ధనిక దేశాల జి7 కూటమికి ఇవి సవాలు విసురుతు న్నాయి. దీనర్ధం, అమెరికా నాయ కత్వంలోనికి కూటమి దేశాల మాదిరి ప్రపంచంలో దేశాలు, ప్రాంతాల మధ్య తంపులు పెట్టడం, ఆక్రమిం చటం, దురాక్రమణదారు లకు మద్దతు వంటి దుర్మార్గాలకు బ్రిక్స్ లేదా బ్రిక్స్ ప్లస్ మద్దతునిస్తుందని కాదు. అభివృద్ధిలో పోటీపడతుంది. తానాషాహీ నహీ చెలేగీ అని హెచ్చరిస్తాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసేందుకు చట్టవిరుద్ధమైన బెదిరింపు చర్యలు, ఆంక్షలు చెల్లవని, అవి ఐరాస లక్ష్యాలు, నిరంతర వృద్ధి, పర్యావరణ ఒప్పం దాలకు విరుద్ధమని కజాన్ ప్రకటన హెచ్చరించింది. స్థాపకదేశాలైన బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా తరువాత చేరిన దక్షిణ కొరియాలతో పాటు ఇరాన్, ఈజిప్టు, ఇథియోపియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ తొలిసారిగా సభ్యత్వహొదాతో హాజరు కాగా మరికొన్ని కొత్త దేశాలు కజాన్ సభకు హాజరయ్యాయి. గతం లోనే ఆహ్వానం అందుకున్న సౌదీ అరేబియా, అర్జెంటీనాలతో పాటు కొత్తగా ఆసక్తి చూపుతున్న లేదా దర ఖాస్తు చేసుకున్న అజర్‌బైజాన్, బెలారస్, టర్కీ, మంగోలియా వంటి రెండు డజన్ల దేశాలకు పుతిన్ ఆహ్వానం పంపాడు. రానున్న రోజుల్లో లాంఛనాలు పూర్తి చేసుకొని అవి చేతులు కలపబోతున్నాయి. ప్రపంచ భూవిస్తీర్ణంలో 30, జనాభాలో 45శాతం ఉన్న దేశాలు ఈ కూటమిలో ఉండగా జీడీపీలో 27శాతం, 5.2లక్షల కోట్ల డాలర్ల విదేశీ మారక ద్రవ్యం కలిగిన ఈ కూటమి దేశాలను చిన్నవైనా పెద్ద దేశాలైనా విస్మరించజాలవు. పలుచోట్ల హింసా కాండ, సాయుధ వివాదాలు పెరగటం పట్ల ఆందోళన వెల్లడించింది. ఏ ఒక్కదేశం పేరు ఈ ప్రకటనలో ప్రస్తావిం చకపోటాన్ని అవకాశంగా తీసుకుని ఉక్రెయిన్ యుద్ధం మీద కూటమి ఏకాభిప్రాయానికి రాలేకపోయిందని, ఇది తమ విజయమే అని ఉక్రెయిన్ చెప్పుకుంది. అదే అయితే సైనిక చర్య జరుపుతున్న రష్యాను కూడా బ్రిక్స్ తప్పు పట్టలేదు. ఈ వివాదంలో ఈ కూటమిలోని రెండు పెద్ద దేశాలైన చైనా, భారత్‌లు తట స్థంగా ఉన్నాయి, ఇదే సమయంలో పశ్చిమ దేశాల ఆంక్షలను ఖాతరు చేయకుండా రష్యా నుంచి చమురు, ఇతర ఉత్పత్తులను ఈ రెండు దేశాలు గతంకంటే ఎక్కువగా కొనుగోలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సభ ఆక్రమిత పాలస్తీనా ప్రాంతం, దక్షిణ లెబనాన్‌లో నెలకొన్న పరిస్థితి మీద తీవ్ర ఆందోళన వెల్లడిం చింది. ప్రత్యేకించి సామూహిక మారణకాండ జరుపుతున్న గాజా, పశ్చిమగట్టు ప్రాంతాలలో ఇజ్రాయిల్ చర్యలను నిలిపి వేయాలని డిమాండ్ చేసింది. ఉగ్రవాదంతో సహా ముఖ్యమైన సమస్యలన్నింటి పట్ల బ్రిక్స్ సభ తన వైఖరిని తెలిపింది. పశ్చిమదేశాలు ఏర్పాటుచేసిన సంస్థలు కలవరపడుతున్న సమయంలో బ్రిక్స్ కూటమి కొత్త ఊపిరి పోసు కుంటున్నది. రష్యాను దెబ్బతీసేందుకు ఉక్రెయిన్ శాంతిసభల పేరుతో చేసిన ప్రయత్నం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే మాదిరిగా ఉంది తప్ప మరో అడుగు ముందుకు పడటం లేదు. తక్షణమే డాలరుకు ప్రత్నామాయంగా మరో కరెన్సీని బ్రిక్స్ ముందుకు తీసుకురాలేకపోయినా, ముందుగా తమ కరెన్సీలను పటిష్టపరచుకొనే పనిలో నిమగమైంది. అంతర్జాతీ య బ్యాంకింగ్, విత్త,ద్రవ్య చట్టాలు మొదలైన వాటి మీద కసరత్తు జరుపుతున్నది. వందల ఏండ్లపాటు ప్రపంచ సంపదల ను కొల్లగొట్టి తెగబలిసి ఇంకా కావాలంటున్న సామ్రాజ్యవాద- ధనిక దేశాలు తమ ఆధిపత్యాన్ని అయితే గడ్డిపోచలు ఒకటైతే గజాన్ని కూడా బంధిస్తాయన్నట్లుగా తగిన సమయం రావాలి.

## సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న నవంబర్ 07వ తేదీన జాతీయ సెమినార్ ను విజయవంతం చేయండి..

**రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, నవంబర్ 02,(తెలంగాణ పత్రిక)**మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (ఐక్య)(యంసిపిఐ.యు), రివల్యూషనరి మార్క్సిస్టు పార్టీ ఆఫ్ ఇండియా(ఆర్ యం పి ఐ)ల ఆద్వర్యంలో ఏర్పడ్డ కమ్యూనిస్టు కో-ఆర్డినేషన్ కమిటీ(సీసీసీ) సమావేశం లు నవంబర్ 5,6,7 తేదీలలో హైదరాబాద్ బాగ్ లింగం పల్లి ఓంకార్ భవన్ లో జరుగుతున్న సందర్భంగా అక్టోబర్ విప్లవ వార్షికోత్సవం సందర్భంగా నవంబర్ 7న ఉదయం 10-30 నుంచి సాయంత్రం 6 గంటల వరకు సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాదులో.ప్రస్తుత రాజకీయ పరిస్థితులుహా మతోన్మాద కార్పోరేట్ శక్తుల ప్రమాదం వామపక్ష కమ్యూనిస్టు శక్తుల కర్తవ్యం అనే అంశంపై జాతీయ సెమినార్ ను విజయవంతం చేయాలని యంసిపిఐ (యు) గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్ పిలుపు నిచ్చారు.02-11-2024హౌ మియాపూర్ డివిజన్ ఎం ఎ నగర్ లోనీ పార్టీ కార్యాలయం ముందు పార్టీ గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ సెమినార్ గోడ పత్రిక(పోస్టర్) ఆవిష్కరణ జరిగింది.ఈ సందర్భంగా మైదం శెట్టి రమేష్ మాట్లాడుతూ దేశం లో కమ్యూనిస్టు పార్టీ లు ఐక్యంగా లేక పోవటం వలన దేశ ప్రజలు ఆర్ధికంగా, సామాజికంగా, రాజకీయంగా, విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో తీవ్ర అణిచివేత కు గురై పేదరికం, నిరుద్యోగం, అసమానతలు తీవ్రంగా పెరుగుతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది అని వీటికి మరింత ఆజ్యం పోసినట్టుగా కేంద్రం లో అదికారంలో ఉన్న మైనారిటీ బిజెపి ప్రభుత్వం దేశ ప్రజలపై యుద్ధం చేస్తున్నది అని దేశం లో 80'/, ఉన్న హిందూ ప్రజలపై జి యస్ టి పేరుతో, రైల్వే రంగం ప్రైవేటీకరణ పేరుతో, యల్ ఐ సి, రక్షణ రంగం, విమాన యానం,ఓడ రేవులు, చివరి కి యుద్ద రంగంలో వాడుతున్న పరికారాలను కూడా కార్పోరేట్ సంపన్న వర్గాల కు ఆదాని, అంబానీ లకు అప్పచెప్పి, 78 సంవత్సరాల కాలం నుంచి ఉన్న విదేశాంగ విధానాన్ని కూడా దెబ్బ కొట్టేందుకు కూడా వెనుకాడడం లేదు అని అందులో బాగంగా నే ఆదాని ఏరో అండ్ డిఫెన్స్ కంపెనీ హెర్మస్ 900 అనే డ్రోన్లను ఇజ్రాయెల్ కు సరపరా చేస్తు ఈ బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ల ప్రభుత్వంగా మారుతున్న ది. ఈ కార్పొరేట్ వర్గాల దోపిడీ యదేచ్ఛగా సాగేందుకు ఫాసిస్టు విధానాలను అనుసరించి ప్రజా పోరాటాల ను ఉద్యమాలను అణిచి వేస్తున్నది అని దీనికి ప్రజా పక్ష పార్టీలు అయిన కమ్యూనిస్టు పార్టీ లు తగిన ఐక్య కార్యాచరణ తో ముందుకు వెళ్ళుటకు యంసిపిఐ(యు)- ఆర్ యం పి ఐ ల ఆద్వర్యంలో కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ జాతీయ



సెమినార్ అక్టోబర్ విప్లవ వార్షికోత్సవ స్ఫూర్తితో నవంబర్ 7 వ తేదీన సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉదయం 10-30 నిమిషాల కు ప్రారంభం అయి సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుంది అని దీనికి వామపక్ష మేదావులు, విద్యావంతులు, ప్రజాతంత్ర వాదులు,యువతవిద్యార్థి, కార్మిక సకల వర్గాలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్, కార్యదర్శి వర్గ సభ్యులు ఇస్లావత్ దశరథ్ నాయక్, పల్లె మురళి, కమిటీ సభ్యులు పి భాగ్యమ్మ, డి మధుసూదన్, బికె నారాయణ, ఆకుల రమేష్, తదితరులు పాల్గొన్నారు..

## వరి ధాన్యం సేకరణలో ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలి

### పౌరసరపరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 02**:వరి ధాన్యం సేకరణలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా సవ్యంగా నిర్వహించాలని రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలేకుండా శనివారం అయన హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు ,పౌరసరఫరాల శాఖ అధికారులతో ఈ వానాకాలం ధాన్యం సేకరణ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఇప్పటికే కొన్ని జిల్లాలలో పెద్ద మొత్తంలో దాన్యం వస్తున్నదని ,రానున్న నెల రోజులపాటు జిల్లా కలెక్టర్లు ధాన్యం సేకరణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంత్రి అన్నారు. ఈ ఖరీఫ్ లో రాష్ట్రవ్యాప్తంగా 150 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని ,ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇది వరకే 20 వేల కోట్ల రూపాయలను ధాన్యం సేకరణకు కేటాయించడం జరిగిందని చెప్పారు. ధాన్యం సేకరణలో భాగంగా ఈ సంవత్సరం కొత్తగా మిల్లింగ్ చార్జిలను పెంచడం జరిగిందని, సన్నధాన్యానికి, దొడ్డు ధాన్యానికి ప్రత్యేక కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం, సన్నధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరిగిందని, అలాగే మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించేందుకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, కేవలం 10 శాతం బ్యాంకు గ్యారంటీ తీసుకుని ధాన్యాన్ని కేటాయించడం జరుగుతున్నదని, పక్క రాష్ట్రాలలో 100కు 100% బ్యాంక్ గ్యారంటీ తీసుకుంటున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్లు జిల్లాలలో ప్రస్తుతం ఉన్న గోడౌన్ ల సామర్థ్యానికి అదనంగా నిలువ సామర్థ్యానికి మధ్యంతర గోడౌన్లను గుర్తించాలని కోరారు .అంతేకాక రాష్ట్రవ్యాప్తంగా 7572 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని



ప్రతిపాదించడం జరిగిందని, ఇంకా ఎక్కడైనా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనట్లయితే తక్షణం ప్రారంభించాలని ఆదేశించారు.ధాన్యం సేకరణలో ఎలాంటి సమస్యలు రాకుండా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని అన్నారు.రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ డి ఎస్ చౌహన్ ధాన్యం సేకరణ పై పలు సూచనలు చేశారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,డిఎస్ఓ వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## బీజేపీ సభ్యత్వం స్వీకరించిన మండల ప్రజలకు ధన్యవాదాలు

### - బీజేపీ మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్..

**చిగురుమామిడి,నవంబర్02(తెలంగాణ పత్రిక)**:మండల పార్టీ కార్యాలయం లో ఇప్పటి వరకు మండలంలో అయినా బీజేపీ సభ్యత్వలపై ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో పైడిపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి ముఖ్యంగా దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ని,పార్టీ పట్ల అభిమానం చిగురుమామిడి మండలం లో ఇప్పటి వరకు బీజేపీ సభ్యత్వాలు నాలుగు వేలు పూర్తికవడం చాలా సంతోషం ఈ సందర్భంగా మండల ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నం.రాబోయే కాలంలో కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ద్వారా చిగురుమామిడి మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుంది కావున ప్రజలు అందరూ బీజేపీ కి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.చిగురుమామిడి మండలంలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినా ధాన్యం సేకరించడం నిర్లక్ష్యం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం తక్షణమే అన్ని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరించి ప్రజలకు ఇబ్బంది కాకుండా చూడాలని ప్రజల వైపున భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం.తక్షణమే ధాన్యం సేకరించకపోతే రైతలందరిని ఏకం చేసే బీజేపీ ఆద్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షులు కంది



శంకర్, మాజీ మండల అధ్యక్షులు అచ్చ రవీందర్,ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు గర్దస్ సతీష్,విశ్వకర్మ సెల్ మండల అధ్యక్షులు గోళ్లపల్లి సదాచరి,వ్యమకూర చంద్రశేఖర్ రెడ్డి,బరిగేల మోహన్,మూదిగిరి రాజు,రాజీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వే కోసం అవసరమైన ఎన్యుమరేటర్ లను నియమించుకోవాలి






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 2. తెలంగాణ పత్రిక**శనివారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్ లు, ఎంపీఓ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 6 నుండి ప్రారంభం కానున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే లో భాగంగా అవసరమైన ఎన్యుమరేటర్ లుగా ప్రైమరీ పాఠశాలల ఉపాధ్యాయులను నియమించుకోవచ్చని తెలిపారు. ఎన్యుమరేటర్ లకు అపాయింట్మెంట్ ఉత్తర్వులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని సూచించారు. ఎన్యుమరేటర్ లకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రొజెక్టర్ ఏర్పాటుచేసి నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సీపీఓ రాజారాం, జడ్పీ సిఈఓ చందర్, జిల్లా విద్యా శాఖాధికారి రాజు, ఎంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్ లు, ఎంపీఒ లు, తదితరులు పాల్గొన్నారు.

## బ్రేకింగ్ న్యూస్ వేములవాడ

**వేములవాడ నవంబర్ 02**రాజన్న సిరిసిల్ల జిల్లాతెలంగాణ దినపత్రికతెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సామాజిక ఆర్థిక మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహిస్తున్న మున్సిపల్ సిబ్బంది పై రాం మందిర్ విధి లో కుక్కలు దాడి చేసాయి... ఈ ఘటన లో మున్సిపల్ సిబ్బంది కి గాయాలు అయ్యాయి



## ములుగు జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో. ములుగు జిల్లా రవాణా అధికారి.గా భారగాడి శ్రీనివాస్,



**తెలంగాణ పత్రిక అక్టోబర్ 2.(ములుగు జిల్లా ప్రతినిధి)**ములుగు జిల్లా రవాణా శాఖ అధికారి.( డి టి ఓ)గా బాధ్యతలు చేపట్టిన భారగాడి శ్రీనివాస్ ని మర్యాద పూర్వకంగాకలిసి.శుభాకాంక్షలు తెలియజేసిన.కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి శానబోయిన అశోక్, మాజీ పీసీసీ కార్యదర్శి రియాజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ మత్స్య సెల్ నాయకులు గోల్కొండ సాంబయ్య,

## నేడు మాస్టిన్ హక్కుల పోరాట సమితి

### -ముఖ్యఅతిథిగా హాజరుకానున్న రాష్ట్ర నాయకులు...

### - మాస్టిన్ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు దర్శనం శంకర్..

చిగురుమామిడి,నవంబర్02(తెలంగాణ పత్రిక):తెలంగాణ మాస్టిన్ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఈనెల 3న ఆదివారం 12గంటలకు చిగురుమామిడి మండలం రామంచ గ్రామంలోని మాస్టిన్ కాలనీలో సభ నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు దర్శనం శంకర్ తెలిపారు.శనివారం గ్రామంలో జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తెలంగాణ మాస్టిన్ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ నాగిళ్ల



నరసయ్య,రాష్ట్ర అధ్యక్షులు బుద్దుల గంగ నరసయ్య,నాకెళ్ళ బాబురావు,బుద్దుల రమేష్,నాగిళ్ల కిష్టయ్యలు సమావేశానికిహాజరవుతున్నట్టు తెలిపారు.ఈ సమావేశానికి మాస్టిన్ కులస్తులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయలని కోరారు.ఈ సమావేశంలో నరసింహా,రాజవౌళి,సంపత్,పెద్ద సారయ్య,అంజయ్య, చందు,నల్లగొండ స్వామిలు ఉన్నారు.

## కార్తీక మాసంలో శివుడికి చేసే పూజలు ఇవే!



వేములవాడ నవంబర్ 02రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ దిన పత్రిక నేడు కార్తీక మాసం ప్రారంభం కావడంతో శివాలయాలకు భక్తులు పోటెత్తుతున్నారు. ఈ సందర్భంగా సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా స్వామివారికి విశిష్ట పూజలను నిర్వహిస్తున్నట్లు అర్చకులు తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం మహాన్యాసక పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, సాయంకాలం మహాలింగార్చన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ప్రతిరోజు దీప మహొూత్సవం ఉంటుందని తెలిపారు

## కార్తీక దీపాలు వెలిగిస్తున్న భక్తులు

**వేములవాడ నవంబర్ 02రాజన్న** సిరిసిల్ల జిల్లాతెలంగాణ దినపత్రికవేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయానికి శనివారం భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. కార్తీక మాసం నేపథ్యంలో మొదటి రోజు మహిళా భక్తులు రావి చెట్టు వద్ద కార్తీక దీపాలు వెలిగించి స్వామి అందర్నీ చల్లగా చూడు అంటూ రాజన్న స్వామిని మహిళా భక్తజనం వేడుకున్నారు. హరిహరులకు ఇష్టమైన మాసం కార్తీక మాసం కావడంతో హరిహర క్షేత్రమైనటువంటి రాజన్న ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు.



# వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరగా ప్రారంభించాలి

## - రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**నస్పూర్ కలెక్టరేట్, నవంబర్ 2, తెలంగాణ పత్రిక:** ప్రభుత్వం రైతుల సంక్షేమం కొరకు పెద్దపీట వేస్తుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమీషనర్ డి. ఎస్. చౌహాన్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా మద్దతు ధర నిర్ణయించి రైతుల వద్ద నుండి వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో జిల్లాలలో కొనుగోలు కేంద్రాలను త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే క్రమంలో తేమ, తప్ప, తాలు ఇతర అంశాలలో పాటించవలసిన జాగ్రత్తలను వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని, వరి కోత సమయంలో హార్వెస్టర్ నిర్వాహకుల సమన్వయంతో పని చేయాలని, ఆర్.పి.ఎం. 18 నుండి 20 వరకు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, నీడ, గోదాములు, టార్బాలిన్లు గన్నీ సంచులు, తూకం, తేమ యంత్రాలు, ధాన్యం క్లీనర్లు ఇతర అన్ని సదుపాయాలతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు తరలించే సమయంలో రవాణా, ఎగుమతి-దిగుమతిలో హమాలీల నిర్వహణ ఇతర అంశాలపై పర్యవేక్షించాలని తెలిపారు. రైస్‌మిల్లులలో రిజిస్టర్లను స్పష్టంగా నిర్వహించాలని, రైస్‌మిల్లర్లతో ఒప్పందాల ప్రక్రియ పకడ్బంధీగా ఉండాలని తెలిపారు. సన్నరకం వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ అందిస్తుందని, ఈ క్రమంలో సన్నరకం, దొడ్డురకం వడ్ల సేకరణకు వేర్వేరుగా కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలు, రైస్‌మిల్లర్లలో ధాన్యం అధికంగా ఉన్న సమయంలో గోదాములలో నిల్వ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని, వర్షాభావ పరిస్థితులలో రైతులు నష్టపోకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని, రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన 15 రోజులలోగా సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేసే విధంగా బ్యాంకర్లు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. అనంతరం రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాలను సేకరించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఇతర బలహీన, అన్ని వర్గాల అభ్యున్నతికి సరైన నిర్ణయాలు తీసుకొని అవసరమైన ప్రణాళికలు తయారు చేసి అమలు చేసేందుకు సర్వే చేపట్టబడుతుందని తెలిపారు. జిల్లాలలో ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లను నియమించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఎన్యుమరేషన్ బ్లాక్‌లను కేటాయించి కుటుంబాల వివరాలు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అధికారులు, క్షేతస్థాయి బృందాలు సమన్వయంతో వేని తేసి ఎన్యుమరేషన్‌లో తలెత్తే సమస్యలను పరిష్కరించాలని, వివరాల సేకరణలో గోప్యత, నైతిక ప్రమాణాలు పాటించాలని, కేటాయించిన బ్లాక్‌లో అన్ని కుటుంబాలను ఖచ్చితంగా నమోదు చేయాలని, సర్వే సమయంలో కుటుంబంలో ప్రతి ఒక్కరి ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఒక వేళ



వ్యవసాయ భూమి కలిగి ఉన్నట్లయితే ధరణి పాస్ పుస్తకం అందుబాటులో ఉంచుకునేలా తెలియజేయాలని, ఎన్యుమరేటర్లు మార్గదర్శకాలను అనుసరించి సర్వే నిర్వహించాలని, సూపర్‌వైజర్లు క్షేతస్థాయిలో ఎన్యుమరేటర్ల పనితీరును పర్యవేక్షించి అవసరమైన సహాయాన్ని అందించాలని తెలిపారు. ఈ నెల 6 నుండి 18వ తేదీ వరకు గుర్తించిన ఇండ్ల నుండి పూర్తి సమాచారాన్ని సేకరించాలని, 19 నుండి 27వ తేదీ వరకు సేకరించిన వివరాలను నిర్ణీత నమూనాలో నమోదు చేయాలని, 27 నుండి 29వ తేదీ వరకు వివరాలను పునబీపరిశీలించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో గుర్తించబడిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను దాదాపు ప్రారంభించడం జరిగిందని, కేంద్రాలకు అవసరమైన యంత్రాలు, పరికరాలు అందుబాటులో ఉంచడం జరిగిందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియలో భాగంగా నియమించిన ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో సర్వే ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రవెన్యూ) సబావత్ మోతిలాల్స్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా చెట్లు కొట్టివేత, పట్టించుకోని రామంచ గ్రామపంచాయతీ



చిన్న కోదూర్.( తెలంగాణ పత్రిక). నవంబర్. 2.సిద్దిపేట జిల్లా చిన్నకోదూరు మండలం రామంచ గ్రామంలో. చెట్లు పెట్టే కార్యక్రమంలో భాగంగా రామంచ గ్రామ పంచాయతీకి సంబంధించిన చెట్టు గుర్తుతెలియని వ్యక్తి అక్రమంగా చెట్టు కొట్టిన సందర్భంగా ఆధారాలతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫిర్యాదు చేసిన పట్టించుకోని రామంచ గ్రామపంచాయతీ సెక్రటరీ. ఈ సమస్యపై కాంగ్రెస్ పార్టీ నాయకులు సమస్యను సెక్రెటరీ దృష్టికి తీసుకెళ్లిన నిర్లక్ష్య సమాధానంతో వివరణ ఇచ్చిన సెక్రటరీ చెట్టు కొట్టిన వ్యక్తులపై తగిన చర్యలు తీసుకొని దీనికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరుతున్నారు

## ప్రారంభానికి పరిమితమైన వరి కేంద్రాలు



**(చందుర్తి మండలం . తెలంగాణ పత్రిక నవంబర్ 02.)**మండలంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రోజులు గడుస్తున్న ఇప్పటికి ధాన్యం మాత్రం తూకం వేయడం లేదని రైతులు వాపోతున్నారు. ఈ సందర్భంగా చందుర్తి మండల ఓబిసి మోర్చ అధ్యక్షులు చింతకుంట సాగర్ మాట్లాడుతూ,ఓ పక్క వర్షాలు కురుస్తూ రైతులు ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు

## మందమర్రి పోస్ట్ ఆఫీస్ ను సందర్శించిన ఎంపీ గడ్డం వంశి




**మందమర్రి టౌన్ సెప్టెంబర్ 2(తెలంగాణ పత్రిక)**మందమర్రి పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ ను సందర్శించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ. పోస్ట్ ఆఫీస్ కు అన్ని విధాలుగా అండగా ఉంటానని దాని నిర్మాణాన్ని కావలసిన అన్ని వసతులు అధికారులతో మాట్లాడి తెలియజేస్తానని తెలిపారు. అదేవిధంగా మందమర్రిరైల్వేస్టేషన్లో రిజర్వేషన్ కౌంటర్ ఏర్పాటు చేయాలని కోరగా దానికి అనుకూలంగా స్పందించి వెంటనే రిజర్వేషన్ కౌంటర్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచిస్తానని తెలియజేశారు.

# అన్ని వర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..



**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక నవంబర్ 02:**రాజన్న సిరిసిల్ల జిల్లా పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా, నిరుపేదల ఆరోగ్య రక్షనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కే కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన సమగ్ర కులగణన ఇంటింటి సర్వే అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ పిలుపు మేరకు సమగ్ర కుల గణన ఇంటింటి సర్వే పై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని అన్నారు.రాహుల్ గాంధీ పిలుపు మేరకు కులగణనకు గత ఎన్నికల్లో పిలుపునిచ్చారు అని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కులగణన చేపడుతామని ఇచ్చిన హామీ ప్రకారం కులగణన చేస్తున్నామని అన్నారు. మూడు నెలల్లో కులగణన పై హైకోర్టుకు నివేదిక సమర్పిస్తామని అన్నారు.అన్ని వర్గాల వారు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలపై మీ సలహాలు సూచనలు ఇవ్వాలని అన్నారు.రాష్ట్రంలోని 80 వేల మంది అధికారులతో సర్వే చేస్తున్నామని,50 ప్రశ్నలతో ఒక్క అధికారికి 150 ఇల్లులు చొప్పున కేటాయిస్తున్నామని అన్నారు.గ్రామాల్లో ఉన్న కాంగ్రెస్ నాయకులు అధికారులకు సహాయ సహకారాలు అందించాలని,ప్రతిక్కరు పాల్గొని పండుగ వాతావరణంలో కుల గణన జరగాలని అన్నారు.కుల గణన ఆధారంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు జరుగనున్నాయని,రాజకీయాలకతీతంగా కుల గణన చేస్తున్నామని అన్నారు.2014 లో 16 వేల కోట్ల నిల్వవతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సోనియమ్మ ఇచ్చింది అని,తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయినప్పుడు 60 వేల కోట్లు కు అప్పుడు సంవత్సరానికి 6 వేల కోట్ల రూపాయలు మిత్తి కట్టేది అని,గత ప్రభుత్వం చేసిన 7 లక్షల కోట్ల అప్పుకు కడుతున్న మిత్తి నెలకు 6 వేల కోట్ల రూపాయలు అని అన్నారు.రైతు రుణమాఫీ మొదటి, రెండో విడుత లో 36 వేల కోట్ల రూపాయలు మాఫీ చేసామని,ఆధార్ కార్డులో తప్పుడు ఉండడం వలన కొందరి రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ కాలేదు, త్వరలో వారికి కూడా రుణ మాఫీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, పిసిసి సీనియర్ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం, నాయకులు సంగీతం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అనాధ ఆశ్రమంలో పెళ్లి రోజు జరుపుకున్న కాంగ్రెస్ నాయకురాలు రజిత లక్ష్మణ రాజు,



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్‌నవంబర్ 2 ( తెలంగాణ పత్రిక )**శనివారం కాంగ్రెస్ నాయకురాలు వీరబోయిన రజిత లక్ష్మణ్ రాజు ల పెళ్లిరోజు ను పురస్కరించుకొని హాస్పిటల్స్ లో పేషెంట్స్ కి పండ్లు. అనాధ ఆశ్రమంలో పిల్లలకి పుస్తకాలు పండ్లు పంపిణీ చేసి అనంతరము పిల్లలందరూ కలిసి కేక్ కట్ చేసి రజిత లక్ష్మణ్ రాజు దంపతులకు పూర్వక శుభాకాంక్షలు తెలిపారు,

# వడ్ల కొనుగోలు ప్రక్రియ వెంటనే ప్రారంభిస్తాము

### రైతులకు ఇబ్బంది లేకుండా వడ్ల కొనుగోలు జరుగుతుందిశుక్రవారం రెండు చోట్ల ప్రారంభించడం జరిగింది
### అకాల వర్షాల వల్ల రైతులకు ఇబ్బందుల గురించి కలెక్టర్ తో చర్చించడం జరిగింది
### సోమవారం నుండి కొనుగోలు ప్రక్రియ వేగవంతం అవుతుందిలారీలు, కూలీ సమస్యల విషయమై ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగింది
### రైతులు, అధికారులు సమన్వయం చేసుకొని ముందుకి పోవాలిప్రతి వారం వడ్ల కొనుగోలు విషయంలో సమీక్షా సమావేశం ఉంటుందికామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 2. తెలంగాణ పత్రిక**కామారెడ్డి నియోజక వర్గ పర్యటనలో భాగంగా కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించడము జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ వడ్ల కొనుగోలు ప్రక్రియ వెంటనే ప్రారంభిస్తామని అన్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా వడ్ల కొనుగోలు జరుగుతుందనీ కొన్ని కారణాల వల్ల కొనుగోలు ప్రక్రియ ఆలస్యం అయ్యిందనీ కానీ నిన్న రెండు చోట్ల ప్రారంభించడం జరిగిందనీ అన్నారు. అకాల వర్షాల వల్ల రైతులకు ఇబ్బందుల గురించి కలెక్టర్ తో చర్చించడం జరిగిందనీ అన్నారు. సోమవారం నుండి కొనుగోలు ప్రక్రియ వేగవంతం అవుతుందనీ అన్నారు. లారీలు, కూలీ సమస్యల విషయమై ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందనీ అన్నారు. రైతులు, అధికారులు సమన్వయం చేసుకొని ముందుకి పోవాలనీ అన్నారు. ప్రతి వారం వడ్ల కొనుగోలు విషయంలో సమీక్షా సమావేశం ఉంటుందనీ రైతులకు అండగా తాను ఉంటానని మాట ఇచ్చారు.

# తప్ప,తాలు పేరిట రైతులను దోపిడికి గురి చేయొద్దు

## రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు షేర్ నర్సారెడ్డి



**జగిత్యాల నవంబర్ 02(తెలంగాణ పత్రిక)** వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలి,తూకం వేసిన వెంటనే రైతులకు తక్ పట్టి కోనుగోలు రసీదును ఇవ్వాలి,తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యాన్ని నివారించి కోనుగోళ్ళ ప్రక్రియను వేగవంతం చేసేందుకు తక్షణమే తగు చర్యలు చేపట్టాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు . కోనుగోలు కేంద్రాల్లో సకాలంలో గన్నీ సంచులను, లారీలను సమకూర్చడంలో జరుగుతున్న జాప్యం కారణంగా రైతులు ధాన్యం రాశుల కుప్పల వద్ద పడిగాపులు కాస్తున్నందున జాప్యాన్ని నివారించేందుకు అధికారులు తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ధాన్యాన్ని తూకం వేసిన అనంతరం రైతులకు తక్ పట్టి కోనుగోలు రసీదును తప్పనిసరిగా ఇచ్చే విధంగా అధికారులు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. తప్ప, తాలు పేరిట రైతులను దోపిడీకి గురి చేస్తున్న రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. వరి ధాన్యం కొనుగోలు డబ్బులను ఎలాంటి జాప్యం లేకుండా తక్షణమే రైతుల బ్యాంకు అకౌంట్లలో జమ చేసి సకాలంలో రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు .

# బాధ్యతలు స్వీకరించిన గడుగు గంగాధర్





**నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 02**తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ అండ్ ఫార్మర్ కమిషన్ కమిటీ మెంబర్ గా గడుగు గంగాధర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు.నిజామాబాద్ జిల్లాకు చెందిన సీనియర్ నాయకులు గడుగు గంగాధర్ కు ఇటీవలకమిషన్ మెంబర్ గా బాధ్యతలు అప్పజెప్పగాశనివారం బాధ్యతలు స్వీకరించారు.తనపైనమ్మకంతో ఈ బాధ్యతలు అప్పజెప్పిన రాష్ట్రనాయకులకు ధన్యవాదాలు తెలిపారు.అందరూసమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్రికల్చర్ అండ్ ఫార్మర్‌కమిషన్ కమిటీ చైర్మన్ కోదండ రెడ్డి,ఎమ్మెల్సీ, కోదండరాం,డైరెక్టర్లు,కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడల్లో నైపుణ్యం సాధించాలి

## అంతర్జాతీయ వాలీబాల్ ప్లేయర్ భాగ్యరాజ్

**హుజూర్ నగర్ రూరల్/ మేళ్ళ చెరువు/ నవంబర్ 2( తెలంగాణ పత్రిక):** సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో కృషి విద్యాలయం నందు అంతర్జాతీయ వాలీబాల్ ఆటగాడు భాగ్యరాజ్ క్రీడలలో ఎలా రాణించాలి అనే విషయం గురించి విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగ్యరాజ్ మాట్లాడుతూ ప్రతి పాఠశాల నందు కచ్చితంగా ఒక పీరియడ్ను క్రీడలకు కేటాయించాలని క్రీడలలో రాణించాలంటే మన శరీరం ఫిట్ గా ,దృఢంగా ఉండాలని ప్రతిరోజు ఎక్సర్సైజులు చేయాలని ప్రతిరోజు క్రీడలు ఆడటం వలన శారీరకంగా, మానసికంగా,దృఢంగా ఉంటామని ఎటువంటి సమస్యనైనా పరిష్కరించ కోగలిగే నైపుణ్యం వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు




సోమవరపు రమేష్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో. ములుగు జిల్లా రవాణా అధికారి.గా భారగాడి శ్రీనివాస్,

**తెలంగాణ పత్రిక అక్టోబర్ 2.(ములుగు జిల్లా ప్రతినిధి)**ములుగు జిల్లా రవాణా శాఖ అధికారి.( డి టి ఓ)గా బాధ్యతలు చేపట్టిన భారగాడి శ్రీనివాస్ ని మర్యాద పూర్వకంగాకలిసి.శుభాకాంక్షలు తెలియజేసిన.కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి శానబోయిన అశోక్, మాజీ పీసీసీ కార్యదర్శి రియాజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ మత్స్య సెల్ నాయకులు గోల్కొండ సాంబయ్య,



# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి.. రైస్ మిల్లర్లు సీఎంఆర్ సేకరణకు సహకరించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి







**తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 02:**ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ వాన కాలం పండించిన ధాన్యం సేకరణ, కష్టం మిల్లింగ్ రైస్ (సి ఎం ఆర్) సకాలంలో చెల్లించేందుకు జిల్లా రైస్ మిల్లర్లు సహకరించాలని కోరిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరిక మేరకు జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ ఏకగ్రీవంగా అంగీకరించింది.ఇదే విషయమై శనివారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో, అలాగే కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా రైస్ మిల్లర్లతో, జిల్లా కలెక్టర్, పౌరసరఫరాల అధికారులు సమావేశం నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం 2024 -25 ధాన్యం సేకరణ, అలాగే కష్టం మిల్లింగ్ రైస్ విషయంలో పలు మార్పులు తీసుకువచ్చిందని, ఇందులో భాగంగా సన్న రకానికి 500 రూపాయల బోనస్ ఇవ్వడం, మిల్లర్లకు మిల్లింగ్ చార్జీలు పెంచడం, సిఎంఆర్ కేటాయింపుకు మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించడం వంటివి ప్రభుత్వం నుండి వచ్చిన కొత్త నియమాలని, వీటన్నిటిపై ఇదివరకే మిల్లర్లకు తెలియజేయడం జరిగిందని, అందువల్ల వీటిని దృష్టిలో ఉంచుకొని మిల్లర్లు సాధ్యమైనంతవరకు 2024-25 దాన్యం సేకరణకు సహకరించాలని, అలాగే ధాన్యం డెలివరీ చేయడంలో,సి ఎం ఆర్ పై సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు దాన్యం కేటాయించిన 10 రోజుల్లో బ్యాంకు గ్యారంటీ సమర్పించేందుకు అండర్ టేకింగ్ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కోరారు.ఇందుకు జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు నారాయణ, మిర్యాలగూడ రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ లు రైస్ మిల్లర్ల తరపున మాట్లాడుతూ, సీఎంఆర్ సకాలంలో చెల్లించేందుకు మిల్లర్లకు అవసరమైన వసతులు కల్పించాలని, అలాగే 10 రోజులు ఉన్న బ్యాంకు గ్యారంటీ అండర్ టేకింగ్ సమయాన్ని 15 రోజులకు పెంచాలని, పెండింగ్ లో ఉన్న ట్రాన్స్పోర్ట్ బిల్లులు, మిల్లింగ్ చార్జెస్ చెల్లించాలని, ఇందుకు తాము ప్రభుత్వ ఆదేశాల మేరకు సీఎంఆర్ చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. అదే విధంగా బియ్యం చెల్లించే శాతాన్ని తగ్గించాలని మిల్లర్లు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వీటన్నిటిపై సమీక్షించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మిల్లులకు ధాన్యం పంపించిన 15 రోజుల్లో మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించేందుకు సమ్మతించారు. ఆ విధంగా తక్షణమే అండర్ టేకింగ్ లు ఇవ్వాలని కలెక్టర్ కోరగా, రైస్ మిల్లర్లు అక్కడికక్కడే జిల్లా కలెక్టర్ కు సమర్పించారు. అలాగే పెండింగ్ లో ఉన్న ట్రాన్స్ పోర్ట్ చార్జీలు,మిల్లింగ్ చార్జీలు చెల్లించేందుకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని ఆమె తెలియజేశారు.అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్ ,ఎల్ డి ఎం శ్రామిక్ ,నల్గొండ ఆర్డిఓ అశోక్ రెడ్డి, రైస్ మిల్లర్లు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# కులగణనకు సిద్ధం కావాలి

### -ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులకు మర్రి నిరంజన్ రెడ్డి పిలుపు



**ఇబ్రహీంపట్నం నవంబర్ 02 (తెలంగాణ పత్రిక): -**తెలంగాణలో ఆర్థిక,సామాజిక అసమానతలు తొలగించేందుకు సీఎం రేవంత్ రెడ్డి తల పెట్టిన కుల గణన సర్వేకు కాంగ్రెస్ శ్రేణులు పూర్తిగా అధికార యంత్రాంగానికి సహకరించాలని మర్రి నిరంజన్ రెడ్డి కోరారు. ఈ నెల 6 నుంచి ప్రారంభం కానున్న కుల గణన సర్వే 30 నాటికి పూర్తి చేసి దేశానికి ఆదర్శంగా నిలుస్తామని టీ పీ సీ సీ సభ్యులు,ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ అభివృద్ధి ఫలాలు పేద వర్గాలకు అందేలా రాజ్యాంగం ప్రసాదించిన సమాన హక్కులు బడుగు బలహీన వర్గాలకు అందేలా కాంగ్రెస్ కృషి చేస్తుందన్నారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ చెప్పినట్టు అన్ని వర్గాలకు సమ న్యాయం జరగాలంటే కుల గణన సర్వే అవసరమని మర్రి నిరంజన్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో చేపట్టబోయే ఈ సర్వేపై విపక్షాలు అనవసర రాద్ధాంతం చేయకుండా మేధావులు,సామాజిక వేత్తలు,కుల సంఘాల పెద్దలు సహకరించి అమూల్యమైన సలహాలు ఇవ్వాలని కోరారు. భారతదేశం సూపర్ పవర్ కావాలంటే కుల మతాలకు అతీతంగా మనందరం కలిసి మెలిసి ఉండాలి,కాబట్టి బీసీ కులగణనలో అందరూ కూడా భాగస్వామ్యం అయ్యి ఈ ప్రక్రియను విజయవంతం చేయాలి అని అన్నారు.

# పేద విద్యార్థుల తరపున పెద్దన్నయ్యగా నిలిచిన సీఎం రేవంత్ రెడ్డి

**తుంగతుర్తి : నవంబర్ 2. ( తెలంగాణ పత్రికా ) ప్రతినిధి:** నాగారం మండల కేంద్రంలో శనివారం రోజున ఎన్ ఎస్ యు ఐ నాగారం మండల అధ్యక్షులు మొదల విజయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి వారు మాట్లాడారు. పేద విద్యార్థుల పెద్దన్నగా నిలిచిన సీఎం రేవంత్ రెడ్డి. ప్రభుత్వ హాస్టల్స్ విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచిన నేపథ్యంలో సీఎంకు ధన్యవాదాలు తెలిపిన నేతలు చరిత్రలో లేని విధంగా విద్యార్థులకు 40% ఛార్జీలు పెంపు 16 సంవత్సరాలుగా పెంచని డైట్ చార్జీలు, కాస్మోటిక్ ఛార్జీలు పెంచిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిది. గతంలో ఎన్నడూ లేని విధంగా డైట్ కాస్మోటిక్ ఛార్జీలు 40% పెంచడంపై హర్షం వ్యక్తం చేసిన నేతలు ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు తోడుసు లింగయ్య యాదవ్ గారు మాట్లాడుతూ ప్రభుత్వ హాస్టల్లలో చదువుకునే విద్యార్థులకు మంచి పౌష్టిక ఆహారం అందిస్తేనే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందనే లక్ష్యంతో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారు పనిచేస్తున్నారు.డైట్ చార్జీలు ఏడేండ్లుగా , కాస్మోటిక్ చార్జీలు గత 16 సంవత్సరాలుగా పెరగలేదు ఏడేళ్ల కింద డైట్ చార్జీలు కొంచెం పెంచినట్టే పెంచి బిఆర్ఎస్ ప్రభుత్వం గొప్పగా ప్రచారం చేసుకుంది ఏడేళ్లుగా నిత్యవసర సరుకుల ధరలు గణనీయంగా పెరిగాయి, వాటికి అనుగుణంగా డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచలేదు గత పదేండ్లు గా ప్రభుత్వ వసతి గృహాలలో ఉండేటువంటి విద్యార్థులు అర్థాకలితో అలమటించారు గత పది సంవత్సరాలుగా పాలించినటువంటి భారత రాష్ట్ర సమితి పాలకులు, విద్యా వ్యవస్థను నాశనం పట్టించారుపదేళ్ళు అధికారంలో ఉండి ప్రభుత్వ వసతి గృహాలలో మౌలిక వసతులు కల్పించలేదు హాస్టల్లో ఉండేటువంటి విద్యార్థుల సమస్యలను గుర్తించిన సీఎం రేవంత్ రెడ్డి గారు పాఠశాలల్లో మౌలిక సదుపాయల కల్పన కోసం ప్రత్యేక దృష్టి పెట్టారు డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచడంతో 7.65 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి జరగనుందిపిల్లలకు కడుపునిండా భోజనం పెట్టాలని,పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచిన సీఎంకు ధన్యవాదాలు. ఎన్ ఎస్ యు ఐ సోషల్ మీడియా




కోఆర్డినేటర్ పసునూరు పత్తెపురం రాఖీ,మాసిరెడ్డి పల్లి ఎన్ ఎస్ యు ఐ గ్రామ శాఖ అధ్యక్షులు నాతి శ్రీను, గంట నవీన్,నాగారం బంగ్లా ఎన్ ఎస్ యు ఐ గ్రామ శాఖ అధ్యక్షులు కన్నబోహీన నాగరాజు,శిలా రవీందర్, నాగారం మండల నాయకులు గజ్జల సైదులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## ఎరువుల గోదాములను తనిఖీ చేసిన

# జిల్లా వ్యవసాయ అధికారి



**మేడిపల్లి, భీమారం. నవంబర్ 2 (తెలంగాణ పత్రిక)** మేడిపల్లి మండలం కట్లకుంట, పోరుమల్ల గ్రామాల్లోని సొసైటీ పరిధిలోని ఎరువుల గోదాములను జిల్లా వ్యవసాయ అధికారి రామచందర్ తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా గోదాములలో నిల్వ ఉంచిన యూరియా, డిఎపి మరియు ఇతర ఎరువుల నిల్వలను పరిశీలించి, వాటి రికార్డులను తనిఖీ చేయడం జరిగింది. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఎరువులను రైతులకు అందించడంలో సొసైటీలు ప్రముఖ పాత్ర వహించాలని తెలిపారు. రానున్న రబి సీజన్ కోసం సరిపడా ఎరువులను ఇప్పుడే నిల్వ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి తో పాటు మండల వ్యవసాయ అధికారి షాహిద్ అలీ పాల్గొన్నారు.

# ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

### రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



**ఆసిఫాబాద్ నవంబర్ 2, తెలంగాణ పత్రిక** ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి. ఎస్. చౌహన్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని ఎన్ ఐ సి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్ రాజస్థాన్ మండల అధికారి లోకేశ్వర్ రావు తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో 34 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు కార్యచరణ రూపొందిస్తున్నామని, ఈనెల 15వ తేదీ నుండి వరి కోతలు ప్రారంభం అవుతాయని తెలిపారు. సహకార శాఖ, ఐ కె పి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందులో భాగంగా గోదాముల పరిశీలన, జిల్లాలోని రైస్ మిల్లర్లతో సమావేశం, బ్యాంకు గ్యారంటీ, మిగిలిన సి ఎం ఆర్ లక్ష్యాలను పూర్తిచేసే విధంగా చర్యలపై పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, నీడ, తూకం యంత్రాలు, టార్పాలిన్ కవర్లు, తేమ యంత్రాలు, గన్నీ సంచులు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం సన్న రకం వడ్లకు బోనస్ ఇస్తున్నందున సన్నరకం, దొడ్డు రకం దాన్యం కొనుగోలు కొరకు వేరువేరుగా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాలు, మార్కెటింగ్, వ్యవసాయ, సహకార శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నార్సింగి రైస్ మిల్లులో అగ్ని ప్రమాదం

### షార్ట్ సర్క్యూట్ తో చిలరేగిన మంటలు
### తగలబడిన భారీ ఎత్తున గన్ని సంచులు







**మెదక్ జిల్లా వెల్దుర్తి ప్రతినిధితెలంగాణ పత్రిక నవంబర్ 2**మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో న్యూ తిరుమల బిన్నీ రైస్ మిల్లు షార్ట్ సర్క్యూట్ వల్ల ఒక్కసారిగా మంటలు చిల్లరేగడంతో భారీ ఎత్తున నిల్వ ఉంచిన కొత్త గన్ని బ్యాగులు పూర్తిగా తగలబడ్డాయి అక్కడ ఉన్న కార్మికులు రైస్ మిల్ యజమానికి సమాచారం అందించారు వెంటనే రైస్ మిల్ యజమాని రామయంపేట్ అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు అక్కడికి చేరుకున్న అగ్నిపాపక సిబ్బంది మంటలను ఆరిపోయినప్పటికీ పూర్తిస్థాయిలో గన్ని బ్యాగు లు తగలబడ్డాయి సుమారు తొమ్మిది లక్షల నుండి 12 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని రైస్ మిల్ యజమాని ఎర్రం శ్రావణ్ కుమార్ వాపోయారు. తమను ప్రభుత్వం అందుకోవాలని కోరారు.

# ధాన్యం కొనుగోళ్లు ప్రారభించి మిల్లులు అలాట్మెంట్ చేయాలి తాటికొండ సీతయ్య



**తుంగతుర్తి: నవంబర్ 2 ( తెలంగాణ పత్రిక ) ప్రతినిధి :**తాటికొండ సీతయ్య ఎక్స్ ఎంపీపీ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట అమ్ముకోవడానికి ఐకేపీ సెంటర్లలో పోసి నెల రోజులు కావస్తున్న ప్రభుత్వం కొనుగోళ్లు ప్రారంభించాలేదని. మిల్లులు అలాట్మెంట్ చేయలేదని అన్నారు.. అన్నారం గ్రామ ఐకేపీ సెంటర్ లో బి ఆర్ ఎస్ శ్రేణులతో కలిసి నిరసన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ప్రజలు నమ్మి నాన బోసుకుంటే పుచ్చిబుర్రలైన చందంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీరు ఉందని. ఎన్నికల ముందు అన్ని పంటలకు. అన్ని రకాల దాన్యానికి క్వింటాలుకు 500బోనస్ ఇస్తానని చెప్పి మాట మార్చి సన్న దాన్యానికే ఇస్తామని చెప్పి ప్రకటించాడాన్ని తప్పు పట్టారు.. అలాగే సన్న దాన్యానికి వేరేచోట. దొడ్డు దాన్యానికి వేరేచోట విడి విడి గా ఐకేపీ కేంద్రాలు కేటాయించడం వలన రైతులు ఇబ్బందికి గురౌతున్నారని అన్నారు.. ఏ గ్రామానికి సంబంధించిన సన్న ధాన్యం ఆగ్రామ ఐకేపీ సెంటర్ లోనే అమ్ముకొనే విధంగా అవకాశం కల్పించాలని అన్నారు.. రైతాంగం ఇప్పటికే 2 లక్షల రుణ మాఫీ కాకపోవడం. పంట పెట్టుబడి కోసం రైతు భరోసా రాకపోవడం వలన ప్రయివేటు వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు చేసి ఇబ్బందులకు గు రౌతు న్నారని.. అయ్యో రామచేంద్ర రేవంత్ రెడ్డిని నమ్ముకొని కెసిఆర్ పోగొట్టుకొని తినే అన్నం లో మట్టి పోసుకుంటిమి అని రైతులు బాధపడుతున్నారని అన్నారు ప్రభుత్వం 6గ్యారంటీలా లోని 13పథకాలను అమలు చేయలేక ప్రజల యొక్క భావాలను పక్క దారి పట్టించే విధంగా ప్రతిపక్ష నాయకులను అరెస్ట్ చేస్తామని.. కేసులు పెడ్తామని బెదిరింపులు చేస్తూ కాలం గడుపుతుందని అన్నారు. ప్రజలకు పాలన అందించలేని ప్రభుత్వపెద్దలు విదేశీ పర్యటనలు చేస్తూ కాలం గడుపుతున్నారని అన్నారు. ప్రజలు ఇకనైనా నిజాలను గ్రహించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి. కాంగ్రెస్ ప్రభుత్వనికి సరియైన గుణ పాఠం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ దొంగరి శ్రీనివాస్. మండల నాయకులు బేడాడ రాములు మట్టిపెల్లి వెంకట్. కాదారిదాసు. ఎక్స్ సర్పంచ్ సోమశేఖర్. ప్రవీణ్. బింగి సోమయ్య.ఇసాకర్.. తదితరులు పాల్గొన్నారు

## ఎత్మసూర్, దండారి సంస్కృతిని ప్రపంచానికి

# పరిచయం చేసిన గొప్ప వ్యక్తి కనకరాజు

### నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ సి. ఎం. డి. కర్నాటి వరుణ్ రెడ్డి




**ఆసిఫాబాద్ నవంబర్ 2, తెలంగాణ పత్రిక** తెలంగాణ చరిత్రలో భాగమైన ఎత్మసూర్, దండారి సంస్కృతిని ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప వ్యక్తి, పద్మశ్రీ గ్రహీత కనకరాజు అని నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ సి. ఎం. డి. కర్నాటి వరుణ్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లాలోని కనకరాజు స్వగ్రామమైన మార్లవాయి గ్రామాన్ని సందర్శించి కనకరాజు చిత్రపటం వద్ద నివాళులు అర్పించి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా సి. ఎం. డి. మాట్లాడుతూ తాను జిల్లాలో పనిచేసిన కనకరాజుతో ఉన్న సాన్నిహిత్యం గుర్తు చేసుకున్నారు. తెలంగాణ చరిత్రలో భాగమైన ఎత్మసూర్, దండారి సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి చాటాడని, 55 సంవత్సరాలుగా గుస్సాడీ నృత్యాన్ని ప్రదర్శిస్తూ వందల ప్రదర్శనలు ఇచ్చారని అన్నారు. గుస్సాడి కళను భావితరాలకు అందించేందుకు అనేకమంది యువతకు గుస్సాడీ నృత్యం నేర్పించారని అన్నారు. ఆదివాసుల సంప్రదాయక నృత్యం గుస్సాడీ కి ప్రాణం పోసిన కనకరాజు చిరస్మరణీయుడని అన్నారు.

# భక్తి శ్రద్ధలతో సమస్త ఆత్మల దినోత్సవం



**మందమర్రి, నవంబర్ 02 (తెలంగాణ పత్రిక): -**పట్టణంలోని సిఎస్ఐ సెయింట్ థామస్ చర్చ్ ఆధ్వర్యంలో శనివారం క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో సమస్త ఆత్మల దినోత్సవాన్ని ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవులు తమ కుటుంబాలకు చెందిన పెద్దల సమాధులను అందంగా పూలతో అలంకరించి, కొవ్వొతులు వెలిగించి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవ మత పెద్దలు మాట్లాడుతూ, నిద్రించిన విశ్వాసులను జ్ఞాపకం చేసుకొని, వారు ప్రభువు నందు ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టరేట్ కార్యదర్శి బి రవి, పాస్టరేట్ స్టీవార్డ్ బి సంజీవయ్య, కోశాధికారి బి కిషోర్ కుమార్, రాజారత్నం, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సంస్థలు అందించే సహాయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

### సిద్దిపేట జిల్లా విద్యాశాఖాధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి



**నంగునూరు, సెప్టెంబర్ 2 (తెలంగాణ పత్రిక):**ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలతో పాటు, స్వచ్ఛంద సంస్థలు అందించే సహాయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని డీఈవో ఎల్లంకి శ్రీనివాస రెడ్డి సూచించారు. శనివారం సిద్దిపేట అర్బన్ మండలంలోని వెల్కలోని ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు వశిష్ఠ పరంపర గోకులాశ్రమం వారు అందించే పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీఈవో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని చదువుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ముంద్రాతి రమేశ్, పాకాల రాజయ్య, మగ్దుంపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

## -రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి నవంబర్-2-తెలంగాణ పత్రిక:-** శనివారం హైదరాబాదు నుంచి రాష్ట్ర పౌర సరఫరాల ప్రత్యేక కార్యదర్శి దేవేందర్ సింగ్ చౌహాన్ తో కలిసి ఆయన వరి ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఇప్పటికే అన్ని జిల్లాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, సన్న, దొడ్డు రకాల ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ధాన్యం భద్రపరచు గోదాములు వేరువేరుగా ఉండెలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం రాష్ట్ర పౌర సరఫరాల ప్రత్యేక కార్యదర్శి దేవేందర్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఇప్పటివరకు ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు, సేకరించిన ధాన్యానికి సంబంధించిన వివరాలను జిల్లాల వారీగా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్లు ఎప్పటికప్పుడు నేరుగా వరి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి, ధాన్యం కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించాలన్నారు. కొనుగోలుకు సంబంధించిన వివరాల రిపోర్టులను ఎప్పటికప్పుడు తమకు అందజేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో మొత్తం 287 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు గాను, ఇప్పటివరకు 97 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రానున్న రెండు రోజుల్లో అన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రతీ కొనుగోలు కేంద్రంలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. తూకపు యంత్రాలు, తేమ యంత్రాలు, టార్పలిన్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. రానున్న రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు తమ ధాన్యం తడవకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ధాన్యం బస్తాల కొరత ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఇంటింటి సమగ్ర సర్వేకు సంబంధించి ఏర్పాట్లపై రాష్ట్ర ప్రణాళిక శాఖ ప్రత్యేక కార్యదర్శి సందీప్ సుల్తానియా హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని జిల్లాల్లో సర్వేకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాల వారీగా ఇంటింటి సమగ్ర సర్వేకు సంబంధించి ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సర్వే నిర్వహణకు సరిపడినంతమంది ఎన్యుమరేటర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, కంప్యూటర్లను సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటికే ఇంటింటి సమగ్ర సర్వేకు సంబంధించి హౌస్ లిస్టింగ్ ప్రక్రియను చేపట్టినట్లు తెలిపారు. ఎన్యుమరేటర్లందరికీ శిక్షణను పూర్తి చేశామని, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులచే సర్వే ను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. త్వరలోనే వీరందరికీ శిక్షణను కల్పిస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, సీపీఓ జీవరత్నం, డిఎస్ఓ కిరణ్ కుమార్, డిఎం వేణుగోపాల్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, డిఆర్డిఓవిజయలక్ష్మి, ఏడి మార్కెటింగ్ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.హాపాల్గొన్నారు.








## నేడు నిర్వహించే మండల మహాసభను జయప్రదం చేయండి

### సీపీఎం తొర్రూరు మండల కార్యదర్శి ఎండీ యాకూబ్



**తెలంగాణ పత్రిక :** పాలకుర్తి/ తొర్రూరు బీతొర్రూరు మండలం గుర్తూరు గ్రామంలో నిర్వహించే సీపీఎం పార్టీ 5వ మండల మహాసభను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి ఎండి యాకూబ్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుర్తురు గ్రామంలో నిర్వహిస్తున్న మండల మహాసభకు పార్టీ సభ్యులు శాఖా కార్యదర్శులు గ్రామ పార్టీ కార్యదర్శులు మండల కమిటీ సభ్యులు పార్టీ సానుభూతిపరులు అధిక సంఖ్యలో గుర్తురులోని వై వి నగర్ పెరుమాండ్ల జగన్నాథం పిచ్చమ్మల ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, కార్యదర్శివర్గ సభ్యులు అల్వాల వీరయ్య లు హాజరవుతున్నారని ప్రతి ఒక్కరూ ఈ మహాసభలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి బాధ్యతల స్వీకరణకు భారీగా తరలిరావాలి

### కాంగ్రెస్ యువ నాయకుడు కౌడ శ్రీనివాస్ గుప్తా



**నర్సాపూర్ ప్రతినిధి నవంబర్: 02( తెలంగాణ దినపత్రిక )**మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియామకమైన చిలుముల సుహాసిని రెడ్డి ఈనెల 4న పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు. చైర్ పర్సన్ గా నియమించి పది రోజులు దాటుతున్న అధికారికంగా బాధ్యతలు తీసుకోలేదు. ఈనెల4న మంత్రులు కొండా సురేఖ, దామోదర్ రాజనర్సింహ సమక్షంలో బాధ్యతలు తీసుకోనున్నారు. ఈ కార్యక్రమానికి కౌడిపల్లి మండలం తో పాటు నియోజకవర్గం నుంచి ఆయా గ్రామాల పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని కౌడిపల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, మెదక్ జిల్లా ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ సభ్యుడు కౌడ శ్రీనివాస్ గుప్తా కోరారు.

## పై చదువుల కోసం విదేశాలకు వెళ్లి స్వదేశానికి తిరిగి వచ్చి రోడ్డు ప్రమాదంలో మృతి



**మెదక్ జిల్లా వెల్దుర్తి ప్రతినిధితెలంగాణ పత్రిక నవంబర్ 2వెల్దుర్తి :** రోడ్డు ప్రమాదంలో మండల పరిధిలోని ఆరెగూడెం గ్రామానికి చెందిన ఓ విద్యార్థి మృతి చెందాడు. ఈ సంఘటన శనివారం తెల్లవారుజామున జరిగింది.ఆరెగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ మైపాల్ రెడ్డి ఇందిర దంపతులకు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉండగ కుమార్తె వివాహం చేశారు.మైపాల్ రెడ్డి ఇద్దరు కుమారులు విదేశాల్లో చదువుతున్నారు.చిన్న కుమారుడు వేన్నవరం సాయి కిషోర్ రెడ్డి 24 లండన్ లో ఎంబీఏ పూర్తిచేసుకొని ఇటీవలే ఇంటికి వచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు.శనివారం తెల్లవారుజామున 3:30 గంటల ప్రాంతంలో తన స్నేహితుడితో కలసి పని నిమిత్తం సుచిత్ర సర్కిల్ కు తన ద్విచక్రవాహనం వెళ్తున్న క్రమంలో మార్గ మధ్యలో రోడ్డు మధ్యలో ఉన్న పైపు కి తగిలి వాహనం అదుపు తప్పి పడిపోవడంతో తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. విదేశాల్లో ఉన్నత చదువులు పూర్తిచేసుకోని ఉద్యోగం చేస్తూ తమను పోషించే కొడుకు రోడ్డు ప్రమాద రూపంలో విగతజీవి కావడంతో మహిపాల్ రెడ్డి దంపతుల రోధనలు మిన్నంటాయి.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియ వేగవంతం చేయాలి

## రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా



**ఆసిఫాబాద్ నవంబర్ 2, తెలంగాణ పత్రిక** సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన అంశాలపై ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వేగవంతం చేయాలని రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా అన్నారు. హైదరాబాద్ నుండి ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. సర్వే ప్రక్రియ కొరకు ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లను నియమించడం జరిగిందని, ప్రతి ఎన్యుమరేటర్ ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వ్యక్తిగత వివరాలు, కుటుంబ వివరాలు సేకరించాలని తెలిపారు. కేటాయించిన ఎన్యుమరేషన్ బ్లాక్ క్రింద నిర్ణయించిన కుటుంబాల వివరాలు నమోదు చేయాలని, వివరాల సేకరణలో గోప్యత, నైతిక ప్రమాణాలు పాటించాలని, కేటాయించిన బ్లాక్‌లో అన్ని కుటుంబాలను ఖచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు.జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల ఎన్. ఐ. సి. వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, ముఖ్య ప్రణాళిక అధికారి కోటయ్య నాయక్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల ఆరవ తేదీ నుండి ప్రారంభమయ్యే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కొరకు జిల్లాలు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేస్తున్నామని, ప్రస్తుతం ఇంటి యజమానుల జాబితాను రూపొందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 1 వేయి 543 ఎన్యూమరేషన్ బ్లాక్ లను గుర్తించడం జరిగిందని, జిల్లాలోని 335 గ్రామపంచాయతీలు, 2 మున్సిపాలిటీలలో సర్వే నిర్వాహన కొరకు ఎస్. జి. టి. లు, ఇతర సమర్థులైన సిబ్బందిని నియమించడం జరుగుతుందని తెలిపారు. 168 మంది అధికారులను పర్యవేక్షించడం కొరకు సూపర్వైజర్లుగా నియమించడం జరిగిందని, అధికారుల సమన్వయంతో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సర్వే ప్రక్రియను నిర్వహించేందుకు అధికారులకు, సిబ్బందికి శిక్షణ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్లు, విద్యాశాఖ అధికారులు, తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు తదితరులు పాలుగోన్నారు.

# సమగ్ర కుల గణన స్థితిగతులను ఉద్దేశించి మాట్లాడిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్

**నర్సాపూర్ ప్రతినిధి నవంబర్:02( తెలంగాణ దినపత్రిక )**మెదక్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో సమగ్ర కుల గణన స్థితిగతులను ఉద్దేశించి మెదక్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిలుగా మల్కాజిగిరి మాజీ శాసన సభ్యులు మైనంపల్లి హన్మంతరావు, మెదక్ ఎమ్యేలే మైనంపల్లి రోహిత్ రావు, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి రాజి రెడ్డి హాజరైనారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాలకు రాజకీయ, ఉద్యోగ రంగాలలో సమున్నత స్థానం కల్పించాలనే కృత నిశ్చయంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు,టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మరియు తెలంగాణ ప్రభుత్వం కుల గణన ను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతుంది.రాహుల్ గాంధీ గతంలో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు చేపట్టిన భారత్ జూడో యాత్రలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే కులగణను చేపడతామని చెప్పిన వాగ్దానం లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాహుల్ గాంధీ ఆలోచనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కులగణన చేసి తీరుతామని ముందడుగు వేశారన్నారు. ఈ కులగనలతో ప్రతి ఒక్కరికి సమన్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కులగణన చేయాలని ఉద్దేశంతో నవంబర్ తేదీలోపు కులగణనను పూర్తి చేయాలనే సంకల్పంతో ఉందన్నారు. ఈ సర్వే రాబోయే కాలంలో అన్ని రకాల పథకాలను లబ్ధిదారులకు అందించేందుకు ఒక మెగా హెల్త్ చెకప్ మాదిరిగా ఉపయోగపడుతుందన్నారు. ఈ నేపథ్యంలో ఈ సర్వేలో సమాచారం సేకరిస్తున్నవారు, సమాచారం తెలుపుతున్నవారు ప్రతి తెలంగాణ బిడ్డ ఈ సర్వేలో భాగస్వాములు కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టిపీసీసీ అధికార ప్రతినిధి రామచందర్,రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి, సుప్రభాత రావు, మెదక్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుజాత, మెదక్ మున్సిపల్ చెర్మెన్ చెంద్రపాల్, మహిపాల్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, గంగాధర్, మెదక్ ,నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు,మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకులు,కుల సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి

### పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ కు వినతి పత్రం



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 02 (తెలంగాణ పత్రిక):-**బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని జిల్లా కేంద్రంలోని పద్మనాయక గార్డెన్ లో ప్రజా సంఘాల, బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సమగ్ర సమావేశంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి అక్కల రమేష్ పెద్దపెల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ ను కలిసి కామారెడ్డి జిల్లాలో జరిగిన బీసీ డిక్లరేషన్ సభలో ఇచ్చినటువంటి హామీలలో పలు అంశాలతో కూడినటువంటి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి అక్కల రమేష్ మాట్లాడుతూ, బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని రాబోయే ఐదేళ్లకు బీసీలకు లక్ష కోట్లు రూపాయలు కేటాయించాలని అన్నారు. నామినేటెడ్ పదవులలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చట్టం చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాలలో, ఉన్నతవిద్యలో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని, స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ పెంచి వాటిని ఏబిసిడి గ్రూపులుగా వర్గీకరించాలని, ఈడబ్ల్యూఎస్ రాష్ట్రంలో ఉపసంహరించుకోవాలని కోరుతూ, పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు.

# పోరాటాల ఫలితంగా సాంఘీక సంక్షేమ హస్టల్ విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు

## డిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్



**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 02, (తెలంగాణ పత్రిక):**డిబిఎఫ్ తో పాటు దళిత, బిసి, విద్యార్థి సంఘాల పోరాటం ప్రయత్నాలతో హాస్టళ్లు, గురుకులాలు, ఇతర విద్యా సంస్థల్లోని విద్యార్థినీ, విద్యార్థులకు డైట్, కాస్మోటిస్ చార్జీలు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వానికి డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ కృతజ్ఞతలు తెలిపారు. శనివారంనాడు గజ్వేల్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం డైట్, మెస్ చార్జీలు పెంచకుండా కాలయాపన చేసి విద్యార్థులకు అన్యాయం చెసిందన్నారు. డైట్ చార్జీలు బాలికలకు, బాలురకు 3 నుంచి 7వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు రూ.950 నుంచి రూ.1330కు, 8 నుంచి 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు రూ.1100 నుంచి రూ.1540కు, ఇంటర్ నుంచి పీజీ వరకు విద్యార్థినీ విద్యార్థులకు రూ.1500 నుంచి రూ. 2100కు పెంచారని వివరించారు. కాస్మొటిక్ చార్జీలు బాలికలకు 3 నుంచి 7వ తరగతి విద్యార్థినులకు రూ.55 నుంచి రూ.175కు ,8 నుంచి 10వ తరగతి విద్యార్థినులకు రూ.75 నుంచి రూ.275లకు బాలురకు 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు రూ.62 నుంచి 150కు ,8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు రూ.62 నుంచి రూ.200కు పెంచుతూ 10 రొజులలో అమలులొకి తీసుక రావాలని అదేశించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ వీటిని పకడ్బందిగా అమలుచేసి విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపే డైట్, మెస్ చార్జీలను పెంచిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. అద్దె భవనాలలో నడిపిస్తున్న పాఠశాలలకు స్వంత భవనాలు నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు రాచకొండ వెంకటేశం, డిబిఎఫ్ రాష్ట్రకార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, జర్నలిస్ట్ పుట్ట రాజు, జామాత్ ఇస్లామిక్ అర్గనైజర్ కాశీం, డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు, తూర్పు యాదగిరి, రాచకొండ రవి, జెగ్గ కిషన్, సత్యనారాయణ, మంద స్వామి, డిబిఎఫ్ రాష్ట్ర నాయకులు దుబాష్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన డిఎంహెచ్ఓ ను కలిసిన హెచ్ వన్ యూనియన్ నేతలు

**నంగునూరు, నవంబర్ 2 (తెలంగాణ పత్రిక):**సిద్దిపేట నూతన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పల్వన్ కుమార్ ని శనివారం తెలంగాణ మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ హెచ్ వన్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాకీర్ హుస్సేన్, మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ ఓ గారిని శాలువాతో సత్కరించి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓలు రవీందర్ రెడ్డి, లింగమూర్తి, యూనియన్ నాయకులు హెల్త్ అసిస్టెంట్లు లింగం గౌడ్, రాజ్ కుమార్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 8న జిల్లాలో యువజనోత్సవాలు

## జిల్లా యువజన క్రీడా అధికారి కీర్తి రాజ్వీరు

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 02 (తెలంగాణ పత్రిక):-**జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 8వ తేదీన యువజనోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా యువజన క్రీడా అధికారి కీర్తి రాజ్వీరు ఒక ప్రకటనలో తెలిపారు. 15 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలబాలికలు, యువతీ, యువకులు వివిధ విభాగాలలో పాల్గొని, జిల్లా ప్రథమ స్థానంలో వచ్చిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని, ఇంటర్, డిగ్రీ, పిజి, ఒకేషనల్, కస్తూరిభా బాలికల విద్యాలయం, సాంఘిక సంక్షేమ, మైనార్టీ, ఎస్సి, ఎస్టి కళాశాలలు, పాఠశాలు, వసతిగృహాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు. థమటిక్, గ్రూప్ ఫోక్ డాన్స్, గ్రూప్ ఫోక్ సాంగ్, సోలో ఫోక్ డాన్స్, సోలో ఫోక్ సాంగ్, పొయెట్రీ, స్టోరీ రైటింగ్, పెయింటింగ్, హాండీక్రాఫ్ట్, టెక్స్టైల్స్, అగ్రో ప్రోడక్స్ ఇతర అంశాలలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని యువతీ, యువకులు జిల్లా కళాకారులు ఈ పోటీలకు అధిక సంఖ్యలో హాజరు కావాలని తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ

## కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను జాప్యం చేయకుండా ట్యాబ్ ఎంట్రీ చేయాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 02:**ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను జాప్యం చేయకుండా ట్యాబ్ ఎంట్రీ చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. శనివారం ఆమె నల్గొండ జిల్లా, తిప్పర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, అలాగే ఇదే మండలం అంతాయ గూడెం వద్ద ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ రెండు కేంద్రాలలో రైతులు, కేంద్రం నిర్వాహకులు, కూలీలు, హమాలీలతో ఆమె ధాన్యం సేకరణకు సంబంధించిన ముఖాముఖి మాట్లాడారు. వ్యవసాయ మార్కెట్ యార్డు లోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతు నాగయ్యతో మాట్లాడుతూ ఎన్ని రోజుల క్రితం ధాన్యాన్ని తీసుకువచ్చారని ?అడగగా,వారం రోజుల క్రితం ధాన్యం తేవడం జరిగిందని ,తేమ ఎక్కువగా ఉన్నందున ఇక్కడే ఆరబెట్టుకుంటున్నట్లు రైతు జవాబు ఇవ్వగా, తిరిగి వర్షం వచ్చే అవకాశం ఉన్నందున వెంటనే ధాన్యం కొనుగోలు చేసి పంపించాలని నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రంలో ఎంత మంది హమాలీలు ఉన్నారని? అడగగా, కాంట్రాక్టర్ మాట్లాడుతూ 45 మంది ఉన్నారని తెలిపారు. అనంతరం కలెక్టర్ అంతాయ గూడెం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్వాహకులతో మాట్లాడుతూ ఇప్పటివరకు ఎంతమంది రైతులు ధాన్యం తీసుకువచ్చారని ప్రశ్నించగా? 60 మంది రైతులు వచ్చారని, 30 కాంట ఏర్పాటు చేయడం జరిగిందని, రోజు ఒక లారీ లోడుకు సంబంధించిన దాన్యం కేంద్రానికి వస్తున్నదని, ఇప్పటివరకు 500 ట్రక్ షీట్లు పంపించడం జరిగిందని తెలిపారు. అయితే వాటికి సంబంధించి ఇంకా ట్యాబ్ ఎంట్రీ చేయకపోవడంపై ధాన్యం అమ్మిన రైతులకు ప్రభుత్వం రెండు రోజుల్లోనే డబ్బులు జమ చేస్తున్నదని, అందువల్ల ఆలస్యం చేయకుండా ట్రక్ షీట్లు వాపస్ తెప్పించుకొని ట్యాబ్ ఎంట్రీలను ఎప్పటికప్పుడు వేయాలని ఆదేశించారు. ఈ



సందర్భంగా జిల్లా కలెక్టర్ ఈ కొనుగోలు కేంద్రం ద్వారా కొన్న ధాన్యాన్ని పరిశీలించారు. ధాన్యం చెత్త,చెదారం,మట్టి పెల్లలు లేకుండా శుభ్రంగా మిల్లులకు పంపించాలని చెప్పారు. కూలీలతో ఆమె మాట్లాడుతూ ఎక్కడినుండి వచ్చారని? అడగగా బీహార్ నుండి వచ్చినట్లు తెలిపారు. తెలంగాణలో ప్రజలు పూర్తిగా ధాన్యం భోజనం పైన ఆధారపడి ఉంటారని, అందువల్ల ఎలాంటి తాలు, మట్టి పెల్లలు తేమ వంటివి లేకుండా ధాన్యాన్ని శుభ్రం చేసి పంపించాలని ఆమె కూలీలకు సూచించారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు,పౌర సరఫరాల జిల్లా మేనేజర్ హరీష్ , తహసిల్దార్ ,కేంద్రం నిర్వాహకులు, కలెక్టర్ వెంట ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు వెంటనే ప్రారంభించాలి

## దుబ్బాక శాసన సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి



**దుబ్బాక ప్రతినిధి, నవంబర్ 02 (తెలంగాణ పత్రిక):**దుబ్బాక మార్కెట్ యార్డులో శనివారం వడ్ల కొలుగోలు విధానాన్ని పరిశీలించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని చూసి చల్లించిపోయారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు కొండంత అమలులో శూన్యం అన్నారు.

రైతులు ఆరుగాలం పండించిన పంట నీళ్ళ పాలు అయినదనీ తక్షణమే వడ్ల కొనుగొలు చేయాలని జిల్లా కలెక్టర్ కు ఫోన్ చేసి ఆదేశాలు ఇచ్చారు. దుబ్బాక మార్కెట్ యార్డ్ లో ఉన్న గోదాములన్ని ఖాళీగానే ఉన్నాయని త్వరగా కొనుగోలు చేసి అట్టి గోదాంలలో ధాన్యం నిల్వ చేయ్యాలన్నారు. ఎమ్మెల్యే తో కలెక్టర్ మాట్లాడుతూ తక్షణమే అధికారులను ఆదేశించి కొనుగోలు త్వరగా జరిపి మార్కెట్ లో ఉన్న ధాన్యం గోదాములలో నిల్వ చెయ్యాలని అధికారులను ఆదేశిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కౌన్సిలర్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఆ ఊరిలో మద్యం నిషేధం

**తెలంగాణ పత్రిక,కన్నాయిగూడెం నవంబర్ 02:**ములుగుజిల్లా కన్నాయి గూడెం మండలలోని గంగగూడెం ఊరిలోమందు నిషేధం.గత 30 ఏళ్లుగా మద్యపాన నిషేధం పాటిస్తూ పలు గ్రామాలకుసూర్తిదాయకంగానిలుస్తోంది. పచ్చని పొలాలు, ఊరి మధ్య నుండి పారే సెలయేరు, చక్కని పల్లె వాతావరణానికి నిలు వెత్తు పతిరూపం ఆ గ్రామం. సుమారు దాదాపుగా 90 శాతంమంది మద్యానికి దూరంగా ఉంటున్నారు. వీరిలో ఈ మార్పు రావడానికి మహిళలు రోడ్డెక్కి నిరసనలుచేయలేదు. నిశ్శబ్ద విప్లవంతో కూడిన సత్యాగ్రహంతో గ్రామంలో మార్పును సాధించుకుని ఆదర్శ గ్రామంగా నిలిచారు. అయితే ఈ మార్పు అప్పటికప్పుడు వచ్చిందికాదు, కొన్నిఏళ్ల శ్రమ దాగి ఉంది. ఒకప్పుడు గంగగుడెం గ్రామం అశాంతికి కేరాఫ్ అడ్రాస్ గా ఉండేది. ఎప్పుడూ గొడవలు, కొట్లాటలు ఉండేవి. పోలీస్ ల నిఘానీడలో గ్రామం బిక్కుబిక్కుమంటూ ఉండేది. ఆ గ్రామంలోఅశాంతికి ప్రధాన కారణం వీధికొకటిగా వెలసిన సారాయి దుకాణాలు. ఫుల్లుగా తాగిన మందుబాబుల ఆగ డాలకుఅడ్డూ అదుపులేకుండా పోయేది. తాగడానికి డబ్బులు లేకపోతే దోపిడీ,దొంగతనాలకు తెగబడేవారు. కాని ఇవన్నీ 30ఏళ్ల క్రితం నాటి మాట. గ్రామస్థులందరూసాధిం చిన నిశ్శబ్ద విప్లవంతో గ్రామంలో సమూల మార్పులు జరిగాయి. ఏళ్లుగా పాటుగా గంగగుడెం గ్రామప్రజలు మద్యంపై సాధించిన యుద్ధంలో గ్రామస్థులదే పై చేయి అయ్యింది. మద్యపానం రహిత గ్రామంగా గంగగుడెం గ్రామం పోలీస్, ఎక్సైజ్ రికార్డుల్లోకి చేర్చేందుకు అవకాశాలు కనిపిస్తున్నాయి. గ్రామంలో మందు దొరకక పోవడంతో 90 శాతం మంది మందుబాబులు మద్యానికి గుడ్ బై చెప్పేసారు. ఎవరైనా మద్యం తాగాలంటే పక్క గ్రామానికి వెళ్లాల్సిందే. గంగగుడెం గ్రామజనాభ సుమారు 300 మంది. ఒకప్పుడు సార, లిక్కర్ బెల్ట్ దుకాణాలకు కొదువే ఉండేది కాదు. నిత్యం త్రాగుడికి బానిసలైన భర్తలను చూసి వారిని మార్చాలని సంకల్పిం చారు మహిళలు. ఆ ఊరి పెద్దలు, యువత ఆ మహిళా సంకల్పానికి చేయూతనిచ్చారు. గ్రామంలో అశాంతికి సార మహమ్మారే కారణం అని అమ్మకం దారులను తమ అమ్మ కాలను నిలిపివేయాల్సిందిగా ప్రాధేయపడ్డారు. లాభాల కక్కుర్తికి అలవాటు పడిన దళారులు లెక్కచేయలేదు. అలాగని మహిళలు వెనకడుగు వేయలేదు. మద్యం అరువు ఇవ్వ లేదని మహిళ గొంతుకోసేసిన




సంఘటనలు ఎన్నో చూసి ఉంటాము, ఈ నేపథ్యంలో గ్రామ మహి మరింత చైతన్య పరిచింది. సార దుకాణదారులతో పలుమార్లు చర్చలు జరిపి నష్టాన్ని వివరించి దుకాణాలను మూసివేసేలా కదం తొక్కారు గంగగుడెం గ్రామ ప్రజలు. దీంతో ప్రవృత్తి మార్చు కుని కూరగాయల దుకాణాలను పెట్టుకున్నారు. మహిళా సంకల్ప బలం ఫలితంగా ప్రశాంతతకు మారుపేరుగా మారింది గంగగూడెం.

## రాష్ట్ర కబడ్డీ పోటీలకు కోమటిపల్లి ఆణిముత్యం..

## ప్లేయర్ సిద్దు-కోచ్ మధుకర్ లకుఅభినందన..







**(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి నవంబర్ 2:**మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం కోమటిపల్లి జడ్పిహెచ్ఎస్ పూర్వ విద్యార్థి కబడ్డీ క్రీడా ఆణిముత్యం నాగబెల్లి సిద్దు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ మేరకు అక్టోబర్ 30న,ఉమ్మడి వరంగల్ జిల్లా హనుమకొండ జె.ఎన్.ఎస్ స్టేడియంలో జరిగిన అండర్ 17 ఇయర్స్ కబడ్డీ విభాగంలో సిద్దు అ సాదారణ ప్రతిభ కనబరిచి స్టేట్ గేమ్స్ కు సెలెక్టయ్యాడు. త్వరలో మహబూబ్నగర్ జిల్లాలో జరిగే రాష్ట్ర కబడ్డీ పోటీలలో ఆయన ఆడనున్నాడు. సిద్దుకు కోచ్ గా స్థానిక హై స్కూల్ పి.ఇ.టి ఎల్సుగొండ మధుకర్ సార్ వ్యవహరించారు. దీంతో సిద్దును,కోచ్ మధుకర్ ను గ్రామస్తుల తో పాటు పాఠశాల గణితశాస్త్ర ఉపాధ్యాయులు ఇల్లందుల నరేందర్,ఉపాధ్యాయ బృందం అభినందించారు. క్రీడాకారుడు సిద్దు మాట్లాడుతూ కోచ్ మధుకర్ సార్ శిక్షణ నన్ను రాష్ట్రస్థాయికి ఎంపికయ్యేలా చేసిందని సంతోషిస్తూ తెలిపాడు.

# సమగ్ర కులగణనతో సామాజిక న్యాయం...

## రాజకీయంగా బీసీలకు పెరగనున్న అవకాశాలు ..

## ఆర్థిక సర్వే తో ఉపాధి కల్పన కు ప్రణాళిక..

## గ్రామగ్రామాన కాంగ్రెస్ కార్యకర్తలు కంకణబద్ధులై

## కుల సర్వే ను ప్రతి ఇంటికి చేరవాయాలి

**నర్సాపూర్ ప్రతినిధి నవంబర్: 02( తెలంగాణ దినపత్రిక )**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, బీసీ కులగణనతో బీసీలకు అన్ని అంశాలలో అవకాశాలు పెరుగుతాయని పిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలోని ద్వారకా గార్డెన్స్ మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేతో బీసీలకు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. సమగ్ర ఇంటింటి సర్వే తో సేకరించిన వివరాలతో ప్రజల ఆర్థిక పరిస్థితిని అంచనా వేసి వారికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ప్రణాళికలు రూపొందించవచ్చన్నారు. బీసీ కుల గణన తర్వాత జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు పెరిగి రాజకీయంగా అవకాశాలు



పెరుగుతాయని స్పష్టం చేశారు. సమగ్ర కుటుంబ సర్వే ద్వారా తెలంగాణ లోని అన్ని వర్గాలకు మేలు చేకూర్చేలా నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, పీసీసీ అధ్యక్షుల నిర్ణయం పట్ల ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కులగణన తర్వాత సంక్షేమ పథకాలు మరింత వేగవంతమై అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమం అభివృద్ధి అందుతుందని హామీ ఇచ్చారు. ఈ కులగణన కార్యక్రమని కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతి గడపకు చేరవేయాలి అని అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ గారు వివిధ మండల,బ్లాక్ అధ్యక్షులు,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 100 శాతం అక్షరాస్యత సాధన దిశగా కృషి చేయాలి

## రాష్ట్ర పాఠశాల విద్య సంచాలకులు నర్సింహారెడ్డి

**నస్పూర్ కలెక్టరేట్, నవంబర్ 2, తెలంగాణ పత్రిక:** 100 శాతం అక్షరాస్యత సాధన దిశగా కృషి చేయాలని రాష్ట్ర పాఠశాల విద్య సంచాలకులు నర్సింహారెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర వయోజన విద్య సంచాలకులు ఉషారాణితో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పాఠశాల విద్య సంచాలకులు మాట్లాడుతూ రాష్ట్రంలో 100 శాతం అక్షరాస్యత సాధన దిశగా న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమం ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని నిరక్ష్యరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం లక్ష్యంగా నిర్ధేశించడం జరిగిందని, ఇందు కొరకు వాలంటరీ టీచర్లను గుర్తించి వారి ద్వారా నిరక్షరాస్యులైన వయోజనులకు విద్యాభ్యాసం అందించి అక్షరాస్యులుగా మార్చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వృత్తి శిక్షణ కేంద్రాల ద్వారా ఆకర్షించి వయోజనులను విద్యావంతులుగా మార్చాలని, వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అందుబాటులో గల శిక్షకులను గుర్తించి వారికి కేటాయించిన లక్ష్యాలను సాధించే దిశగా సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఆన్లైన్ టీచింగ్, లర్నింగ్, అసెస్మెంట్ యాప్ ద్వారా నిరక్షరాస్యులు, వాలంటరీ శిక్షకుల వివరాలు నమోదు చేసి ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతుందని, ఈ యాప్ ద్వారా డిగ్రీ, జూనియర్ కళాశాలల విద్యార్థులు, అంగన్వాడీ టీచర్లు, పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు, ప్రభుత్వ ఉద్యోగులు తమ వివరాలు నమోదు చేసుకొని స్వచ్ఛందంగా నిరక్షరాస్యులకు విద్యాబోధన చేయవచ్చని తెలిపారు. 15 సం?ల నుండి 85 సం%ళి%?ల వరకు అక్షరాస్యులుగా మార్చాలని, యు. ఎల్. ఎల్. ఎ.ఎస్. యాప్ ద్వారా వాలంటీర్లను గుర్తించి మ్యాచింగ్–బ్యాచింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, అంగన్వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు, సహాయకులు తమ పరిధిలోని నిరక్షరాస్యులను గుర్తించి వారి వివరాలు నమోదు చేయాలని, (గ్రామాలు, మున్సిపాలిటీలను నిరక్షరాస్యులను గుర్తించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దే విధంగా కృషి చేయాలని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ (రవెన్యూ) సబావత్ మోతిలాల్ మాట్లాడుతూ న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమం మొదటి విడతలో జిల్లాలో 20 వేల 425 మంది లక్ష్యం కాగా 18 వేల 248 మంది నిరక్షరాస్యులను గుర్తించడం జరిగిందని, వీరికి విద్య అందించేందుకు 2 వేల 49 మంది వాలంటీర్లను నియమించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాలను 100 శాతం అక్షరాస్యత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చైతన్యంతో మూఢనమ్మకాల నిర్మూలన

# పే మాట్లాడుతున్న ఎస్సై రంజిత్ రెడ్డి

**నర్సాపూర్ ప్రతినిధి నవంబర్: 02( తెలంగాణ దినపత్రిక )**సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు నరేష్,కౌడిపల్లి: విద్యార్థులు ప్రజలను చైతన్యవంతం చేసినప్పుడే మూఢనమ్మకాలను నిర్మూలించవచ్చని ఎస్సై రంజిత్ రెడ్డి, సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు కౌడిపల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాల కళాశాలలో మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వ్యక్తిత్వ వికాసం– సైన్సు– మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎస్సై రంజిత్ రెడ్డి ,ఉప్పులేటి నరేష్ హాజరై మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని. దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మూఢనమ్మకాలు



లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. డ్రగ్స్ మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఉప్పులేటి నరేష్ మాంత్రికులు భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హరిబాబు, ఏటీపీ బాబు, డిప్యూటీ వార్డెన్ లక్ష్మణ్, పోలీస్ సిబ్బంది, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# పోస్ట్ ఆఫీస్ ను సందర్శించిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ

## పోస్ట్ ఆఫీస్ నూతన భవన నిర్మాణానికి కృషిరైల్వే

## స్టేషన్లో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తాం

## పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**మందమర్రి, నవంబర్ 02 (తెలంగాణ పత్రిక):**–పట్టణంలో పోస్ట్ ఆఫీస్ నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తానని, అదేవిధంగా పట్టణ రైల్వే స్టేషన్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి సైతం కృషి చేస్తానని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలిపారు. శనివారం పట్టణంలోని సింగరేణి అద్దె భవనంలో కొనసాగుతున్న పోస్ట్ ఆఫీస్ ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణి అద్దె భవనంలో కొనసాగుతున్న పోస్ట్ ఆఫీస్ శిదిలావస్థకు చేరిందని, కనీస సౌకర్యాలు సైతం లేకపోవడంతో ఉద్యోగులు, కార్యాలయానికి వివిధ సేవల కోసం వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని వెంటనే కేంద్ర ప్రభుత్వం, తపాల శాఖ ఉన్నతాధికారులతో చర్చించి, పోస్ట్ ఆఫీస్ నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా పట్టణంలోని రైల్వే స్టేషన్లో



టికెట్ బుకింగ్ కౌంటర్ స్టేషన్ కు పశ్చిమం వైపు ఉండడంతో ప్రయాణికులు టికెట్ కొనుగోలు చేసేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే టికెట్ బుకింగ్ కౌంటర్ ను రైల్వే స్టేషన్ కు తూర్పు వైపు ఏర్పాటు చేసేందుకు తన వంతు కృషి చేసి, ప్రయాణీకుల ఇబ్బందులు తీరుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ అధికారి సుధాకర్ గౌడ్, సిబ్బంది జాఫర్, మల్లేష్, వెంకటేష్, సుధాకర్, అఖిల్ వంశీ, కాంగ్రెస్ నాయకులు బండి సదానందం యాదవ్, మంద తిరుమల్ రెడ్డి, ఎండి పాషా, ఇసాక్ జావిద్ లు పాల్గొన్నారు.

# ఒప్పంద ప్రాతిపదికన బోధన సిబ్బంది పోస్టుల భర్తీ

## ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్

**ఆసిఫాబాద్ నవంబర్ 2, తెలంగాణ పత్రిక** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఒప్పంద ప్రాతిపదికన గౌరవ వేతనం పద్ధతిలో బోధన సిబ్బంది పోస్టులను భర్తీ చేసేందుకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలిపారు. 21 విభాగాలలో 6 ప్రొఫెసర్, 20 అసోసియేట్ ప్రొఫెసర్, 20 అసిస్టెంట్ ప్రొఫెసర్, 52 సీనియర్ రెసిడెంట్ పోస్టులను భర్తీ చేయడం జరుగుతుందని, ఈ నెల 4వ తేదీ నుండి 8వ తేదీ వరకు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు దరఖాస్తులు జరుగుతుందని, వాక్ ఇన్ ఇంటర్వ్యూ పద్ధతిన అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 12వ తేదీ ఉదయం 10 గంటలకు హాజరుకావాలని తెలిపారు. విద్యార్హత, కులం, నివాస ధ్రువీకరణ పత్రాలు, ఇతర ధ్రువీకరణ పత్రాలు ఒరిజినల్స్, ఒక జత నకలు ప్రతులతో హాజరు కావాలని, అభ్యర్థులు నవంబర్ 1, 2024 నాటికి 69 సంవత్సరాలు లోపు వయసు కలిగి ఉండాలని, పోస్టుల ఖాళీలు, విద్యార్హత వివరాల కొరకు కళాశాల వెబ్ సైట్ %ష్ట్ జూ://స్త్రఎఎెఎబ ఎతీఝఎఎష్ట్రవవఝంఱటఝఎఝ.శీతీస్త్ర% లో సంప్రదించవచ్చని తెలిపారు.

# కార్తీక మాసం సందర్భంగా శివాలయంలో మాలను ధరించిన స్వాములు

తుంగతుర్తి: నవంబర్ 2. ( తెలంగాణ పత్రిక ) **ప్రతినిధి:**శనివారం రోజు కార్తీక మాసం సందర్భంగా తుంగతుర్తి మండల కేంద్రంలోనీ శివాలయంలో గురుస్వామి హరికృష్ణ గారి ఆధ్వర్యంలో శివ స్వాములు 25 మంది సా యి మాల వేశారు. ఈ కార్యక్రమంలో వెంపటి గ్రామం నుండి ఒకరు గానుగు బండ గ్రామం నుండి ఒకరు, మిగతా స్వాములు తుంగతుర్తి గ్రామం నుండి జగ్రిపోతుల సోమయ్య, పూసపెల్లి దశరథ,చిన్నస్వామి, యువరాజ్ స్వామి, బ్రహ్మచారి స్వామి, శ్రీశైలం స్వామి,గణేష్ స్వాములు, పల్లి స్వామి, మరియు మిగతా స్వాములందరూ శనివారం రోజున మాల ధరించినారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

- ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన ఇంటర్మీడియట్ గోడౌన్ లను గుర్తించాలి
- రైస్ మిల్లుల వద్ద తాళ్ళ పేరుతో ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదు

ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి





**తెలంగాణ పత్రిక సూర్యాపేట జిల్లా నవంబర్ 02 :** జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోలు పై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ధాన్యం కొనుగోలు పై తీసుకోవాల్సిన చర్యల గురించి పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహన్ అధికారులకు సూచించారు. మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు. జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలోప్రారంభించాలని,కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు. దొడ్డు రకం ధాన్యం సన్న రకం కోనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని అన్నారు. జిల్లాలో రైస్ మిల్లర్ల వద్ద తాళ్ళు పేరుతో ఎటువంటి ధాన్యం కోతలు జర్గవద్దని, కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాత కొనుగోలు చేయాలని, రైతుకు ఎటువంటి నష్టం రావడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి సూచించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లతో సమావేశాలు నిర్వహించాలని, జీఓ 27 పై చర్చించాలని, రైస్ మిల్లర్లచే బ్యాంక్ గ్యారంటీ సమర్పిస్తామని అండర్ టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయవచ్చని అన్నారు.రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్ర పరిచేందుకు అవసరమైన మేర ఇంటర్మీడియట్ గో డౌన్ సన్నద్ధం చేయాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా బార్డర్ల వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ రెవెన్యూ పి. రాంబాబు మాట్లాడుతు జిల్లాలో 266 కోనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసామని తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు 27 పై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించామని, ముందుగా రైస్ మిల్లర్లు అండర్ టేకింగ్ సమర్పించి తర్వాత బ్యాంకు గ్యారంటీలు సమర్పించాలని సమాచారం అందించామని అన్నారు. ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలాప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ సమావేశంలో డి ఎస్ ఓ రాజేశ్వర్, డిసిఓ పద్మజ,మెప్మా పిడి రేణుక,డియమ్ మార్కెట్,ఆదికారులు,సిబ్బంది, పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రం ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే

- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు



**కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 2. తెలంగాణ పత్రిక**అడ్లూరు ఎల్లారెడ్డి సొసైటీ పరిధిలోని కుప్రియాల్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు మదన్మోహన్ రావు విచ్చేయడం జరిగింది. వారి చేతుల మీదుగా కొనుగోలు కేంద్రం ప్రారంభించి రైతుల సమస్యల పై సమావేశం నిర్వహించడం జరిగింది. స్థానికంగా గోడౌన్ అత్యవసరమైన సందర్భంగా ఎమ్మెల్యే కావలసినటువంటి భూమిని సీసీఎల్ లో మాట్లాడి ఇప్పిస్తానని తెలియజేయడమైనది. గ్రామానికి రోడ్డు విస్తరణ కూడా చేపట్టాలని గ్రామస్తుల విజ్ఞప్తిని ఎమ్మెల్యే చేయిస్తానని మాట ఇవ్వడం అయినది. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మర్రి సదాశివరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సంగ్యా నాయక్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగారెడ్డి, సీనియర్ నాయకులు ఇర్షాద్ ఉద్దీన్, లింగాగౌడ్, లడ్డు శ్రీనివాస్ రెడ్డి, రూపేందర్ రెడ్డి ,సంకరి రాజలింగం,లింగారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజిరెడ్డి, సొసైటీ డైరెక్టర్లు భాస్కర్,భత్తుల రాములు, కృష్ణారెడ్డి, లక్ష్మా గౌడ్, గ్రామస్తులు కృష్ణారెడ్డి వెంకట్రెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కిష్టంపేట లో మొదలైన ఇంటింటి సర్వే



**(చందుర్తి మండలం.తెలంగాణ పత్రిక.నవంబర్ 02)**ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సోసియో ఎకనామిక్ సర్వేలో భాగంగా శనివారం చందుర్తి మండలం కిష్టంపేట గ్రామం లో ఇంటింటికి స్టిక్కర్ల కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. మొదట గ్రామంలో,వార్డులో ఎన్ని కుటుంబాలు ఉన్నాయనే వివరాలను సేకరించారు .ఇంటింటికి వెళ్లి సొసైయో ఎకానమిక్ సంబంధించిన స్టిక్కర్లను కిష్టంపేట కార్యదర్శి గొర్రె పర్శరాములు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కిష్టంపేట కార్యదర్శి పర్శరాములు మాట్లాడుతూ, గ్రామ ప్రజలు అందరు నేటి నుండి జరుగుతున్న సర్వే కు సహకరించవలసిందిగా కోరారు. మూడు బృందలుగా ఏర్పాడి ఇళ్లను గుర్తిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో సర్వే సూపరవైజర్ శంకరమ్మ , గసికంటి పుష్పలత, మొకానపెల్లి లావణ్య, గసికంటి జ్యోతి పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలి

సర్వేపై ప్రజలకు అవగాహన కల్పించాలి -
కులాల వివరాలు నమోదు చేయించాలి
- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు




**తెలంగాణ పత్రిక సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 02 :** కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు సోనియా గాంధీ, ఎఐసిసి నాయకులు రాహుల్ గాంధీ, ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల ప్రకారం సూర్యాపేట జిల్లా లో నవంబర్ 6 వ తేది నుండి నిర్వహించే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని సర్వేను విజయవంతం చేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు శనివారం సాయంత్రం డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే , డిసిసి విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల, బడుగుల సంక్షేమం కోసం, రైతుల సంక్షేమం కోసం పనిచేస్తుందని అన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అనేక విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చిందని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ, తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర లో సమగ్ర కుల గణన చేస్తామని హామి ఇచ్చారని, కామారెడ్డి లో బిసి డిక్లరేషన్, వరంగల్ సభలో ఇచ్చిన హామి రైతు డిక్లరేషన్ కు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి వుందని ఆయన అన్నారు. సమగ్ర కుల గణన సర్వేలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని గ్రామంలో ఇంటింటికి వెళ్లి సర్వే చేయడానికి వచ్చిన ఎన్యుమరేటర్ లకు సహకరించాలని అన్నారు.ప్రతి ఒక్కరూ తమ కులం నమోదు చేసేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సర్వే చాలా ముఖ్యమైనదని, సిఎం రేవంత్ రెడ్డి సాహసోపేత నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, పిసిసి నాయకులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, పార్టీ సూర్యాపేట పట్టణ అధ్యక్షులు అంజద్ ఆలి, పిసిసి డెలిగేట్ లక్ష్మారెడ్డి, సూర్యాపేట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల జిల్లా నాయకులు, పెద్దసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్లు గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

కార్మిక సంఘంజిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతారాములు



**తెలంగాణ పత్రిక,వేములపల్లి నవంబర్ 02:**కాంగ్రెస్ ప్రభుత్వం కల్లు గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘంజిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతారాములు అన్నారు. శనివారం మండలంలోని కామేపల్లిగూడెంలో గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ జిల్లాలొ సుమారు 30 వేల కుటుంబాలకు పైగా గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. వృత్తి పోరాటంలో గీత కార్మికులు ప్రమాదాల బారిన పడుతున్నారని వారికి కాటమయ్య రక్ష సేఫ్టీ కిట్లులను అందజేయాలన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారంతో చెట్లు నరికి వేస్తున్నారని దీంతో ఉపాధి కోల్పోతున్నారన్నారు. బెల్టు షాపులను నియంత్రించాలని రుణాలు అందించి ఆర్థిక సాయం చేయాలన్నారు. ప్రమాదంలో చనిపోయిన వారికి పది లక్షలు, అంగవైకల్యం కలిగిన వారికి లక్ష రూపాయలు వెంటనే అందచేయాలన్నారు.గీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు లింగస్వామి జిల్లా కమిటీ సభ్యులు నరసింహ సైదులు సత్తయ్య అంజయ్య, వీరయ్య పాపయ్య రవి వెంకన్న సైదులు పెద్ద నరసయ్య సుధాకర్ బక్కయ్య ముత్యాలు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పామాయిల్ ఫ్యాక్టరీ మేనేజర్ కళ్యాణ్ ను అభినందించిన ఎమ్మెల్యే జారె

- పామాయిల్ రైతుల ఆనందమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం
-మీడియా సమావేశంలో ఎమ్మెల్యే జారె

**అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 2, (తెలంగాణ పత్రిక)**తెలంగాణ రాష్ట్ర పామాయిల్ రైతుల ఆనందమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆ దిశగా రాష్ట్రాన్ని భారతదేశంలోనే ముందుంచిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మలకు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అప్పారావుపేట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ పామాయిల్ గెలల ధర 19,000 వేలు దాటినందున ధర పెరుగుదలకు విశేషంగా కృషిచేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అలాగే ఆయిల్ ఫెడ్ రైతు సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మలేషియా టెక్నాలజీతో నిర్మించినటువంటి అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో 19.40 శాతం ఓఈఆర్ ఆయిల్ రికవరీ శాతం వచ్చినందున ఆయిల్ రికవరీలో మలేషియా తో పోటీపడి ఆ దేశంలో 19.50 శాతం రికవరీకి దరిదాపుగా చేరినందున రైతులకు పామాయిల్ గెలల ధర గరిష్టంగా పెరగటానికి కారణమైందని ఓఈఆర్ పెరుగుదలకు విశేషంగా కృషిచేసి పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ యాజమాన్యం 19.40 శాతం ఓఈఆర్ సాధించినందుకు నియోజకవర్గ రైతుల పక్షాన యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అలాగే రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆయిల్ ఫెడ్ సూచనలు పాటించి పూర్తిగా పక్వానికి వచ్చిన నాణ్యమైన గెలలు ఫ్యాక్టరీకి తరలించి ఆయిల్ రికవరీ శాతం మరింత పెంచే విధంగా రైతులు కృషి చేయాలన్నారు. తద్వారా రానున్న రోజుల్లో పామ్ ఆయిల్ గెలల ధరలు ఇంకా పెరిగే అవకాశం ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం పామయిల్ ఫ్యాక్టరీ మేనజర్ కళ్యాణ్ ను ఘనంగా సన్మానించారు. ఈ క్రమంలోనే పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ సిబ్బంది ఎమ్మెల్యే జారెను శాలువా తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పామాయిల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆలపాటి ప్రసాద్, కోటగిరి సీతారామ చంద్రస్వామి, మాజీ ఎంపీపీ సోయం ప్రసాద్, మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరావు, సొసైటీ చైర్మన్ ఏలిన రాఘవరావు, ఆర్యవైశ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దారా యుగంధర్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దారా మల్లికార్జునరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్య ప్రసాద్, కాంగ్రెస్ మండల నాయకులు చిన్నంశెట్టి యుగంధర్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కేవీ సత్యనారాయణ, పగడాల రాంబాబు, కాంగ్రెస్ పార్టీయువ నాయకులు చామర్తి గోపి శాస్త్రి, సీమకుర్తి వెంకటేశ్వరరావు, పామాయిల్ రైతులు, పామాయిల్ ఫ్యాక్టరీ సిబ్బంది అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర

- వెనేక్కేపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి



సైదాపూర్,నవంబర్02(తెలంగాణ పత్రిక):ప్రభుత్వం తరపున ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే వరి పంటను విక్రయించి మద్దతు ధర పొందాలని వెనేక్కేపల్లి విశాల పరపతి సహకార సంఘం చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి తెలిపారు. శనివారం కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని వెనేక్కేపల్లిలో విశాల సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోని,ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు.కొనుగోలు సెంటర్ కు నాణ్యమైన వడ్లను తీసుకొచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలన్నారు.ఏ గ్రేడ్ వరిధాన్యంకు 2320,సన్న వడ్లకు 500రూపాయల బోనస్ ప్రభుత్వం అందిస్తుందాన్నారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని నిర్వాకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండారపు శ్రీనివాస్,డైరెక్టర్ ములుపాల రవి, సంగం సీఈఓ శ్రీధర్,ఉద్యోగులు బిక్షపతి,రైతులు తాళ్లపెల్లి శ్రీనివాస్,వెల్ది రాజు,దుంపేటి ఆంజనేయులు,మాడెపు యాదగిరి,గొట్టపర్తి తిరుపతి,తాళ్లపెల్లి రాజు,సుంక అనిల్,మునిపాల శ్రీనివాస్,మునిపాల ప్రసాద్,హమాలి కార్మికులు మద్ది భిక్షపతి,ఎగుర్ల రవి,కొమురయ్య,బీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు ఆశ్రమ పాఠశాల ముగ్గురు బాలికలు, రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకుఎంపిక

గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ కె. లలితా కుమారి



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- నవంబర్ 2. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- అక్టోబర్ నెల 29, 30వ తారీఖులలో, ఐటిడిఏ. ఏటూరునాగారంలో జరిగిన, వరంగల్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాల, గిరిజన ఆశ్రమ పాఠశాలల జిల్లా స్థాయి క్రీడల పోటీలలో, గూడూరు మండలంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలోని ముగ్గురు విద్యార్థినిలు ఎంపికయ్యారు. నెల్లికుదురు మండలం నరసింహుల గూడెంకు చెందిన, పదవ తరగతి విద్యార్థిని, తాటిపూనేమ్ రశ్మిత వాలీబాల్, 800 మీటర్ల రన్నింగ్ క్రీడలకు , గూడూరు మండలంలోని చెరువు ముందు తండాకు చెందిన, ఎనిమిదో తరగతి విద్యార్థిని వాంకుడోత్ చైతన్య కబడ్డీ క్రీడకు , మండలంలోని జంగు తండాచెందిన, ఎనిమిదో తరగతి లకావత్ హరిణి షార్ట్ పుట్ క్రీడకు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. శనివారం రోజున గిరిజన ఆశ్రమ పాఠశాలలో, రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన ముగ్గురు బాలికలను సన్మానించి, అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలకు గాను ఆదిలాబాద్ జిల్లా, ఉట్నూరు ఐటీడీఏలో, నవంబర్ 5వ తేదీ నుండి 7వ తేదీ వరకు, జరిగే పోటీలలో పాల్గొంటున్నట్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ కె. లలిత కుమారి, డిప్యూటీ వార్డెన్ ఎస్.దేవాదేవి, పిడి, జి. లక్ష్మి, ఉపాధ్యాయులు ప్రసాద్, అమృత, శ్రీలత, ఉమారాణి, అనురాధ, రమాదేవి, శ్రీను, వీరయ్య, సత్యవతి, విజయ, ఝాన్సీ, పుష్పలత, స్వప్న, భారతి, హైమ, అమృత, సంపత్, జానయ్యలు తెలియజేశారు.

# ప్రతి ఒక్కరు పౌర హక్కులు, అట్రాసిటీ చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**నస్పూర్ కలెక్టరేట్, నవంబర్ 2, తెలంగాణ పత్రిక:** ప్రజలు పౌర హక్కులు, ఎస్.సి., ఎస్.టి. అట్రాసిటీ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని, ఆ దిశగా సంబంధిత అధికారులు, జిల్లా స్థాయి విజిలెన్స్ %డ% మానిటరింగ్ కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సముదాయంలో గల జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో మంచిర్యాల డి.సి.పి. భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్‌రావు, హరికృష్ణ, మంచిర్యాల, బెల్లంపల్లి, జైపూర్ ఎ.సి.పి.లు ప్రకాష్ రవికుమార్, వెంకటేశ్వర్లు, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్‌రెడ్డితో కలిసి ఎస్.సి., ఎస్.టి., అట్రాసిటీపై ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి త్రైమాసిక సమావేశంలో జిల్లా అధికారులు, కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అట్రాసిటీ పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు సకాలంలో న్యాయం చేయాలని, చట్టంపై ప్రజల్లో పూరి స్థాయి అవగాహన కల్పించాలని, ఎస్.సి., ఎస్.టి. విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ బాధితులకు సత్వర న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటుందని అన్నారు. కమిటీ సభ్యుల ప్రతిపాదన మేరకు వివిధ అట్రాసిటీ కేసులలో విచారణలో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించే దిశగా ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, గ్రామాలలో సివిల్ రైట్స్ జే సందర్భంగా నిర్వహించే సభలలో పంచాయతీరాజ్, పోలీస్, రెవెన్యూ, అటవీ, ఆరోగ్య, వ్యవసాయ సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యేలా చూడాలని, రాజస్వ మండల అధికారి పర్యవేక్షించాలని, ఆయా మండలాల తహాళశిల్దార్ల సమన్వయంతో (గ్రామసభల వివరాలు అందిరికీ తెలిసే విధంగా నిర్దిష్ట సమయానికి ముందు నుండి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పురపాలక సంఘాల పరిధిలో సివిల్ రైట్స్ డే సభలను నిర్వహించడం కమీషనర్లు బాధ్యతగా తీసుకోవాలని, ఈ సభలకు అందరు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. త్రైమాసికంలో సమావేశాలు ఏర్పాటు చేసేందుకు వేదికలకు సంబంధించిన వివరాలు కమిటీ సభ్యులకు, నాయకులకు తెలియజేయాలని అన్నారు. నమోదైన కేసులపై పూర్తి స్థాయి విచారణ జరుపాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్నకేసులను సత్వరమే పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, జిల్లా అధికార యంత్రాంగం మండల, గ్రామ స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలకు పూర్తి స్థాయి అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కళాజాత ద్వారా సివిల్ రైట్స్ దే, పౌరహక్కులు, అట్రాసిటీ చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజలకు వివరించడం జరుగుతుందని తెలిపారు. ఎస్.సి., ఎస్.టి, బి.సి. వసతి గృహాల విద్యార్థులకు మెస్ చార్జీలను 40 శాతం పెంచడం జరిగిందని, మెను ప్రకారం పోషక విలువలు గల నాణ్యమైన ఆహారం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం డి.సి.పి. మాట్లాడుతూ బాధితులకు సత్వర న్యాయం చేసేందుకు విచారణతో పాటు ఎఫ్.ఐ.ఆర్. ప్రక్రియ వేగవంతం చేసేందుకు సంబంధిత ఎస్. హెచ్.ఓ.లు, సి.ఐ., ఎస్.ఐ.ల సమన్వయంతో విచారణ ప్రక్రియ వేగంగా జరుపుతామని, సివిల్ రైట్స్ డే సందర్భంగా స్థానిక సి.ఐ., ఎస్.ఐ.లు గ్రామసభలో పాల్గొనేలా చర్యలు తీసుకుంటామని, భూ సంబంధిత సమస్యలను తహాశిల్దార్ల సమన్వయంతో పరిష్కారం దిశగా కృషి చేస్తామని అన్నారు. ఎస్. సి, ఎస్. టి. అట్రాసిటీ అండ్ మానిటరింగ్ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ వసతి గృహాలలో పిల్లలకు వైద్య శిబిరాలు నిర్వహించాలని, అట్రాసిటీ కేసులో చనిపోయిన వారికి పరిహారం త్వరగా ఇప్పించాలని, విద్యార్థినీ, విద్యార్థులకు నూతన వసతి గృహాలను కేటాయించాలని కోరారు. సివిల్ రైట్స్ డే కార్యక్రమానికి సంబంధిత అధికారులు తప్పనిసరిగా హాజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ మానటరింగ్ సభ్యులు జిల్లపెల్లి వెంకటేశం, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# బీసీ కులగణన చేపట్టడం చారిత్రాత్మక నిర్ణయం

### -సమావేశంలో బీ.సి కులాల మేధావులు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి నవంబర్-2-తెలంగాణ పత్రిక:-** నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్థానిక మంజులపూర్ హౌటల్ మారుతి ఇన్ లో డీసీసీ అధ్యక్షుడు కుచాడి శ్రీహరి రావు ఆధ్వర్యంలో భైంసా మార్కెట్ కమిటీ అధ్యక్షుడు ఆనంద్ రావు పటేల్ అధ్యక్షతన నిర్వహించిన బీసీ కులాల మేధావుల సదస్సు కార్యక్రమంను శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బీసీ మేధావులు, ప్రతినిధులు, బీసీల్లోని అన్ని కులాల ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై తమ తమ గళాలను వినిపించారు. ఈ సందర్భంగా నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్ మాట్లాడుతూ.. కామారెడ్డి సభలో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం బీసీల కులగణన చేపట్టడం, బీసీలకు కాంగ్రెస్ పార్టీతోనే న్యాయం జరుగుతుందని ఇచ్చిన మాటకు కాంగ్రెస్ పార్టీ నిలబడుతుంది అనడానికి ఇదే నిదర్శనం అని కాంగ్రెస్ పార్టీ వల్ల బీసీలకు త్వరలోనే మంచి రోజులు రానున్నాయని తెలిపారు. భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్ మాట్లాడుతూ నవంబర్ 6 నుండి జరగబోయే బీసీ కులగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తప్పులు లేకుండా ప్రజలు తమ తమ కులాల వివరాలు తెలియజేయాలని అప్పుడు బీసీ కులాల సర్వే ఆధారంగా బీసీల్లోని అన్ని కులాలకు న్యాయం చేయడం సులువు అవుతుందని పేర్కొన్నారు. డాక్టర్ కృష్ణంరాజు మాట్లాడుతూ బీసీల కులగణన చేపడుతున్నందుకు కాంగ్రెస్ ప్రభుత్వనికి కృతజ్ఞతలు తెలియజేశారు. మొన్న ప్రకటించిన 37 కార్పొరేషన్ లలో అధిక సంఖ్యలో బీసీలకు స్థానం కల్పించడం హర్షణీయమన్నారు. కుల సంఘాల ఫెడరేషన్ లు ఏర్పాటు చేస్తున్నందుకు కూడా బీసీలను ఆర్థిక%శీ%గా, రాజకీయంగా ముందుకు తీసుకుపోవడమే అని అన్నారు. పలువురు వివిధ సంఘాల నాయకులు ప్రతినిధులు మాట్లాడుతూ ఇప్పటి వరకు ఏ రాజకీయ పార్టీ గాని ఏ ప్రభుత్వం చేయని ధైర్యం కాంగ్రెస్ ప్రభుత్వం చేసి కులగణన చేపట్టడం తెలంగాణ చరిత్రలో లిఖింపబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సోమా భీమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నిర్మల్ పట్టణ అధ్యక్షుడు నాందేడపు చిన్నూ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లారెడ్డి, మైనార్టీ నాయకులు హాజర్, అయ్యన్న గారి పోశెట్టి, గాజుల రవికుమార్, కొట్టే శేఖర్, డా.ఈసవేని మనోజ్ యాదవ్, ఏఎంసీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, మాజీ నిర్మల్ ఏఎంసీ చైర్మన్ చిలుక రమణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాజిద్ అహ్మద్, భైంసా ఏఎంసీ వైస్ చైర్మన్ ఫారూఖ్, ఎంబడి రాజేశ్వర్, మహిళ అధ్యక్షురాలు గంగ భవాని, వివిధ కుల సంఘాల నాయకులు, మేధావులు, బీసీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.







## కాలభైరవ ఆలయంలో కార్తీక మాస ఆకాశ దీప ఆరంభ మహొత్సవం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్ నవంబర్ 2 ( తెలంగాణ పత్రిక)**ఉప్పల్ హెచ్ఎండి ఏ భగయత్ లేఅవుట్ స్వయంబుగా వెలసిన కాలభైరవ ఆలయము నందు కార్తీక మాసము సందర్భంగా నిత్యము పూజలు జరుగుతుంటాయి, కార్తీక మాస ఆరంభ ఆకాశ దీప మహొత్సవాన్ని శనివారం సాయంత్రం ఆలయ అర్చకులు కన్నయ్య పంతులు పూజతో ఆకాశ దీపాన్ని అలంకరించారు , ఈ కార్యక్రమంలో క%శీ%చమీది శివయ్య, కమ్మ లక్ష్మణ్, షామీర్పేట వినోద్ రెడ్డి రెడ్డిగారు సంజీవరెడ్డి కంబాలపల్లి యాదయ్య, అధిక సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,




# బీటెక్ విద్యార్థికి లయన్ ల్యాప్టాప్ వితరణ...

### ప్రతిభవంతులైన విద్యార్థులకు ఎల్లవేళలా ఆదుకుంటాండాక్టర్, కాపా మురళీకృష్ణ




**(తెలంగాణ పత్రిక ఖమ్మం, వైరా నవంబర్ 2)**వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బీటెక్ స్టూడెంట్ గద్దె ఉషారాణికి, హారిక, గద్దె నీరజ సహకారంతో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సాయిబాబా మందిరం లో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపామురళీకృష్ణ చేతుల మీదుగా లాప్టాప్ ను అందించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రతిభ కలిగిన విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తుందని ఆర్థిక చేయూతనిస్తుందని తెలిపారు కష్టపడి ఇష్టంగా చదువుకుంటే ఎంతటి గమ్యాన్ని సాధించవచ్చునని లక్ష్యం ముందు అన్ని సమస్యలను అధిగమించవచ్చు అని ఆయన అభిప్రాయపడ్డారు ప్రభుత్వ విద్యాలయాల్లో చదివి అత్యుత్తమ మార్కుల సంపాదించిన ప్రతి విద్యార్థికి తమ క్లబ్ చేయూతనందిస్తుందని విద్యార్థులు చిన్నతనం నుండే మంచిగా చదువుకొని మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన సూచించారు అంతేకాకుండా ప్రయోజకులైన తరువాత సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు సాయం చేసి ఆదుకున్నప్పుడే మానవ జన్మకు సార్థకత ఉంటుందని అన్నారు ప్రతి ఒక్కరూ సేవా మార్గంలో నడిచి సమాజంలో సేవలు అందించాలని సూచించారు లయన్స్ క్లబ్ ద్వారా లాప్టాప్ అందించిన ప్రోత్సాహంతో మంచి ర్యాంక్ తో బీటెక్ పూర్తి చేస్తానని గద్దె ఉషారాణి తెలిపారు అనంతరం ఆర్ ఎల్ ఎల్ ఐ ద్వారా శిక్షణ పొంది సర్టిఫికెట్ అందుకున్న చింతోజు నాగేశ్వరరావును క్లబ్ సభ్యులందరూ అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిఎస్టి కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబు జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్ రావు లయన్స్ క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్ మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు గద్దె నీరజ మాదినేని దుర్గాప్రసాద్ కొల్లా రాంబాబు ఏపూరి రాజారావు చెరుకూరు తదితరులు పాల్గొన్నారు

# జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జారె

**అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 2, (తెలంగాణ పత్రిక)**ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం అశ్వరావుపేట కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులతో దమ్మపేట మండలం మల్లారం రైతువేదికలో శనివారం నుంచి నవంబర్ 8వ తారీకు వరకు జరగనున్న జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరాన్ని స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ ప్రారంభించారు. అనంతరం శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ వ్యవసాయ కళాశాల విద్యార్థులు వారం రోజులపాటు మల్లారం గ్రామంలోనే ఉంటూ గ్రామస్తులను చైతన్య పరుస్తూ గ్రామాలలో ఉండే సమస్యలను అధిగమించటానికి అవలంబించాల్సిన అధునాతన పద్ధతులపై ప్రయోగాలు నిర్వహిస్తారని, అలాగే గ్రామస్తులతో మమేకమై గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తారని రైతులకు ఉపయోగపడేలా భూసార పరీక్షలు చేసి పరీక్షల ఆధారంగా సేంద్రీయ వ్యవసాయంతో అధిక దిగుబడులు సాధించే విధంగా రైతులను ప్రోత్సహిస్తారని, అదేవిదంగా గ్రామస్తులు ఆరోగ్యంగా ఉండేందుకు తీసుకోవలసిన జాగ్రత్తల కోసం వైద్య శిబిరం నిర్వహిస్తారని, పశు సంపదపై కూడా రైతులకు తగు సూచనలు ఇస్తారని ఈ చక్కటి అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం కళాశాల విద్యార్థులు వ్యవసాయ అనుబంధంగా రూపొందించిన ప్రత్యేక స్టాళ్లను పరిశీలించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మల్లారం గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.








# పేద కుటుంబంలో రత్నమై వెలిసిన సృజన్ తేజస్వి రఘు

### -కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్-02 (తెలంగాణ పత్రిక):**పేద కుటుంబానికి చెందిన సొన్నాయిటంకం సృజన్ తేజస్వి రఘు ఎంబిబిఎస్ లో సీటు సాధించిన సందర్భంగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రఘును శాలువతో సత్కరించి మెమొంటో అందజేశారు. శనివారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్ లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో ఈ సన్మానం జరిగింది. కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, పిల్లవాని తల్లిదండ్రులైన సన్నాయి టెంకం రజిత మల్లేశం కృషి పట్టుదలను అభినందించారు. పిల్లల ఎదుగుదలలో తల్లిదండ్రుల పాత్ర కీలకమైందని కలెక్టర్ అన్నారు. అట్టడుగు వర్గానికి చెందిన రఘు ఎలాంటి కోచింగ్ లేకుండా ఎంబిబిఎస్ లో సీటు సాధించడం బీసీ జాతికే గర్వకారణమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీమన్నారాయణ పేర్కొన్నారు.ఈ సన్మానం కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కౌన్సిలర్ భూతగడ్డ సంపత్, రాష్ట్ర జాతీయ బిసి సంక్షేమ సంఘం మహిళ ప్రధాన కార్యదర్శి కారు పాకల సరోజ సత్యనారాయణ, పెద్దపల్లి జిల్లా జిల్లా రజక సంఘం నాయకులు బొడ్డుపల్లి శ్రీనివాస్ లతోపాటు తాడూరు వివేక్, నాగుల మల్యాల వెంకటేశ్వర్లు, నాగుల మల్యాల అశోక్, కీర్తి కుమార్ పాల్గొన్నారు.



# వైద్య సహాయం నిమిత్తం 1 లక్ష రూపాయల ఎల్ వో సి అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ గారు

జగిత్యాల పట్టణ టి ఆర్ నగర్ 47వ వార్డుకీ చెందిన చిట్యాల మురళీ తుంటి ఎముక సంబంధిత సమస్య తో భాదపడుతుండగా వారి ఆరోగ్య పరిస్థితిని,ఆర్థిక స్థితిని స్థానిక కౌన్సిలర్ చాంద్ పాషా జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ గారి దృష్టికి తీసుకురాగా ముఖ్యమంత్రి సహాయ నిది ద్వారా నిమ్స్ లో శస్త్ర చికిత్స నిమిత్తం 1 లక్ష రూపాయల ఎల్ ఓ సి ని ఈరోజు మురళీ కి అందజేసిన జగిత్యాల శాసన సభ్యులు డా.సంజయ్ కుమార్ గారు. ఎల్ ఓ సి రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే గారికి మురళీ వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చాంద్ పాషా తదితరులు ఉన్నారు.



# నిర్దేశిత గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.

### - అంగన్ వాడి మరమ్మత్తు పనులలో వేగం పెంచాలి




**ఎద్దపల్లి ప్రతినిధి,నవంబర్-02 (తెలంగాణ పత్రిక):**గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనుల పై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పెండింగ్ ఉన్న చిన్న చిన్న పనులను త్వరగా పూర్తి చేసి సంబంధిత బిల్లులు సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అంగన్వాడీ కేంద్రాల మరమ్మత్తు, టాయిలెట్ల నిర్మాణానికి మంజూరు చేసిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. పంచాయతీరాజ్ విభాగం ద్వారా చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సబ్ సెంటర్ల నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో ఈఈ పంచాయతీ రాజ్ గిరీష్ బాబు, సంబంధిత అధికారులు,ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ఎంపీ వినోద్ కుమార్ మాటలు హాస్యాస్పదం

## - బిజెపి సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్




(చందుర్తి మండలం. తెలంగాణ పత్రిక. నవంబర్ 02.)భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపా అధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్ శనివారం చందుర్తి మండల కేంద్రం లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా అయన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ,స్వయం ప్రకటిత మేధావి అయినటువంటి కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయిన్ పెల్లి వినోద్ కుమార్ తనను పార్లమెంట్ ప్రజలు ఎక్కడ మరిచిపోతున్నారో అని ఒక ఆవేదనతో శనివారం సిరిసిల్లలో ప్రెస్ మీట్ పెట్టి కేంద్ర మంత్రి బండి సంజయ్ పై చేసినటువంటి వ్యాఖ్యలు పూర్తిగా హాస్యాస్పదం అయ్యాయి.గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం లో ఉన్నప్పుడు తెలంగాణకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎన్నిసార్లు వచ్చిన కనీసం ప్రధానమంత్రిని వెళ్లి కలవకుండా తెలంగాణ అభివృద్ధికి సహకరించిన కేంద్రాన్ని చాలాసార్లు బదనాం చేసే కార్యక్రమాలు చేసిన టిఆర్ఎస్ నేడు కేంద్రంపై చేసినటువంటి వ్యాఖ్యలు వారికి ఉన్న అవగాహన లోపం పూర్తిగా కల్పిస్తా ఉంది.కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంటుకు చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు వారి పాదయాత్రలో పూర్తి స్థాయిలో ప్రజలకు వివరించడం జరిగింది. కోవిట్ లాంటి క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొని పార్లమెంట్ ప్రజలకు పూర్తిస్థాయి అందుబాటులో ఉండి పార్లమెంటు అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్నటువంటి బండి సంజయ్ గారికి కేంద్రం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కేటాయించి పార్లమెంట్ ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లడానికి అవకాశం కల్పించింది వారు మరింత కృషిచేసి ప్రజలకు చేరువవుతున్నారని అక్కసుతో నేడు బోయిన్ పెల్లి వినోద్ కుమార్ చేసినటువంటి గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు తెలంగాణ యువతను మత్తుకు బానిసలు చేసి అనేకమైన వాగ్దానాలు ఇచ్చి ప్రజలను మోసం చేసి వంచించిన సంగతి తెలిసిందే దానికి తెలంగాణ ప్రజలు పెద్ద ఎత్తున బుద్ధి చెప్పి వారిని ఇంటికి పంపడం జరిగింది గతంలో తెలంగాణ ప్రభుత్వం సమగ్ర సకుటుంబ సర్వే చేపట్టి ప్రజలను తప్పుదోవ పట్టించింది.అదేవిధంగా ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిగా విఫలమై ఆరు గ్యారెంటీలు అమలుకు నోచుకోలేక ఈరోజు ఇంటింటి సర్వే ద్వారా ఈ ప్రభుత్వం ప్రజలను మరొకసారి తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసిన కనీసం కాంగ్రెస్ పార్టీపై ఒక్క మాట మాట్లాడకుండా టీఆర్ఎస్ కు బీటీ అయినటువంటి కాంగ్రెస్ ను ప్రశ్నించడం మానేసిన బోయినపల్లి వినోద్ కుమార్ మీరు ఒకసారి ఆలోచించుకోవాలి మీ నాయకులు కేటీఆర్ పాదయాత్ర చేస్తా అంటున్నారు మీ మోసపూరిత అహంకార పాలతో అణచివేయబడి ప్రజలు మీరు ఎక్కడ కనబడితే అక్కడ పొట్టు పొట్టు చంపడానికి సిద్ధంగా ఉన్నారు మరి ఆలోచించుకొని నిర్ణయం తీసుకోవాలి మీరు ప్రెస్ మీట్ లో పెట్టి మాట్లాడే ముందు జాగ్రత్తతో మాట్లాడండి ఎందుకంటే ఎక్కడుంది బిజెపి అన్న మీరు అదే బిజెపి చేతిలో ఓడిపోయినారు. గమనించగలరు అని మీడియా ద్వారా మిమ్మల్ని హెచ్చరిస్తా ఉన్నామని చెప్పుకొచరు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు పొంచెట్టి రాకేష్ నాయకులు పెరుక గంగరాజు, చిరం తిరుపతి, గాడికొప్పుల జీవన్, చింతకుంట సాగర్, వంకాయల కార్తీక్, కూతురు మహీందర్, పెరుక రంజిత్,బిజెపి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పలువురు కుటుంబాలకు పరామర్శ



**రాయికోడ్ తెలంగాణ పత్రిక నవంబర్ 02**సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండల్ లోని రాయికోడ్, పంపాడ్, నాగ్వార్, ఇ టికెపల్లి కంజమాల్ పూర్, మాటూరు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ డిసిసిబి వైస్ చైర్మన్ జైపాల్ రెడ్డి పరమర్శించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ తమ పార్టీ అండదండలు ఎప్పుడూ ఉంటాయని కుటుంబాలకు హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర యువ నాయకులు సాయికుమార్ బిఆర్ఎస్ పార్టీ మండల్ అధ్యక్షులు విట్టల్ , మండల పార్టీ ఉపాధ్యక్షులు మల్లేష్ కురుమ ,తూకరం, యూత్ అధ్యక్షులు అంజి, ఇటికెపల్లి తాజా మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి , ఇటికెపల్లి మాజీ సర్పంచ్ పెంటయ్య , ప్రవీణ్, టెంపుల్ మాజీ చైర్మన్ సంగమేశ్వర్ పాటిల్, ఎంపీపీ కో ఆప్షన్ ఆబేద్ అలీ, బీఆర్ఎస్ పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షులు అంజయ్య, . గ్రామ పార్టీ అధ్యక్షులు పాండు , హన్మంత్ రావు, మండల యువ నాయకులు కాశి బస్వారాజ్,మల్లు పటేల్, కిష్టా రెడ్డి, వినయ్ కుమార్, తదితరులు పార్టీ.నాయకులు.కార్యకర్తలు పాల్గొన్నారు

# దేశాయి బీడీ యాజమాన్యం కార్మికులను వేధించడం వెంటనే ఆపివేయాలి..

## -సిఐటియు డిమాండ్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 2. తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా శనివారం కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం లో లేబర్ కమిషనర్ కి దేశాయి బీడీ కంపెనీ కార్మికుల పట్ల వేధింపులు మానుకోవాలని మెమోరాండం ఇవ్వడం జరిగింది. దేశాయి బీడీ కంపెనీ యాజమాన్యం చేస్తున్నటువంటి దోపిడీ గురించి తెలంగాణ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షులు కె చంద్రశేఖర్ మాట్లాడుతూ కార్మికుల నుంచి వసూలు చేస్తున్నటువంటి పది రూపాయలు కామారెడ్డి జిల్లా పరిధిలో దాదాపు అనేక వేలకు పైగా కార్మికులు పనిచేస్తున్నారు ప్రతి నెలకు ఒక కోటి 60 లక్షల రూపాయలు పది రూపాయల పేరుతో యాజమాన్యం కార్మికుల శ్రమను దోపిడి చేస్తుంది అలాగే చాటు పేరుతో శాంపిల్ పేరుతో తీసుకుంటున్నటువంటి బీడీని తక్షణమే ఆపివేయాలి ఆపెయ్యకపోతే హైదరాబాద్ సీఎం క్యాంప్ ఆఫీసులో ఫిర్యాదు చేస్తామని అలాగే సిఐడి ఎంక్వయిరీ కోరుతామని హెచ్చరిస్తున్నాం. ఇకనైనా యాజమాన్యం తన తప్పు తెలుసుకొని కార్మికులకు జరుగుతున్న అన్యాయాన్ని ఆపేయాలి కార్మికులు మాకు అన్యాయం జరుగుతుందని అడిగిన కార్మికులను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి తర్వాత బ్రాంచ్లలో చెకింగ్ పేరుతో విలేజ్ కి పోయి కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తూ యూనియన్ ను సంప్రదించొద్దు అని చెప్తూ బెదిరించడం జరిగింది ఈ పద్ధతి వెంటనే ఆపివేయాలి. ఇది ఇలాగే కొనసాగితే మేము తెలంగాణ బీడీ అండ్ సిగర్ వర్కర్స్ యూనియన్ సిఐటియు గా మేము ఎలాంటి పోరాటాలకైనా సిద్ధమని యాజమాన్యానికి హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కర్రోల్ల సత్యం జిల్లా నాయకులు బోనగిరి శ్రీహరి పాల్గొన్నారు.

# న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమం విజయవంతానికి కృషి చేయాలి

## -స్కూల్ ఎడ్యుకేషనల్ డైరెక్టర్ ఈవీ నరసింహారెడ్డి






**నిర్మల్ జిల్లా ప్రతినిధి నవంబర్-1-తెలంగాణ పత్రిక:-** శనివారం సాయంత్రం హైదరాబాద్ నుండి న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం అమలుకు సంబంధించి విద్యాశాఖ డైరెక్టర్ సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ డైరెక్టర్ మాట్లాడుతూ, జిల్లాల్లో న్యూ ఇండియా లిటరసి ప్రోగ్రాంను పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చే బాధ్యత అధికారులందరిపై ఉందన్నారు. గ్రామాల్లోని నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా వాలింటర్లను గుర్తించాలని తెలిపారు. కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాంకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. ఇప్పటికే జిల్లాలో ఈ కార్యక్రమానికి అర్హులైన నిరక్షరాస్యులను, వీరికి శిక్షణను ఇచ్చే వాలింటర్లను గుర్తించినట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఈఓ రవీందర్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి పరశురాం, డిపిఓ శ్రీనివాస్, లైజనింగ్ అధికారి నరసింహమూర్తి, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగా చిల్కానగర్ డివిజన్ కి ఏఈ గా పదవి బాధ్యతలు చేపట్టిన వినీత్ కి శాలువాతో సత్కరించిన కార్పొరేటర్ బన్నాల,



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 2 ( తెలంగాణ పత్రిక)**చిల్కానగర్ డివిజన్ ఏఈ గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన వినీత్ రావు చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ను మర్యాదపూర్వకంగా కార్పొరేటర్ కార్యాలయంలో కలవడం జరిగింది అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ఏఈ వినీత్ కి శాలువాతో సత్కరించి బాధ్యతగా పనిచేసుకోవాలని కోరుతూ, వెంటనే వర్కింగ్ ఇన్స్పెక్టర్ కేదార్ తో కలిసి డివిజన్ నాలుగు మూలలు తెలుసుకోవాల్సిందిగా, అదేవిధంగా పెండింగ్లో ఉన్న పనులను కాంట్రాక్టర్ల నంబర్లను, జరుగుతున్న పనులను పర్యవేక్షించాల్సిందిగా కోరడం జరిగింది, గతంలో పనిచేసిన ఏఈ రాజ్ కుమార్ జిహెచ్ఎంసి పనులను సమయానుసారం పూర్తి చేసుకోవడం చాలా అభినందనమని వారి పని తీరుని కొత్తగా వచ్చిన ఏఈ వినీత్ కి తెలుపుతూ అలాగే పని చేసి మంచి పేరు తెచ్చుకోవాలని కోరడం జరిగింది కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు కాకుండా జగన్ మొద్దులకు వారు పాల్గొన్నారులి

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన సరిత తిరుపతయ్య





**తెలంగాణ పత్రిక / రంగారెడ్డి జిల్లా బ్యూరో**జూబ్లీహిల్స్, హైదరాబాద్ – దీపావళి సందర్భంగా, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ మరియు జెడ్పి మాజీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమెతో పాటు నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యుడు మల్లు రవి కూడా ఉన్నారు. సరితమ్మ ముఖ్యమంత్రితో చర్చలలో పాల్గొంటూ, గద్వాల అభివృద్ధికి అవసరమైన సంక్షేమ కార్యక్రమాలు, ప్రాజెక్టులు, మరియు సామాజికాభివృద్ధి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. చీకట్లను తొలగిస్తూ గద్వాల ప్రజల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. గత పదేళ్ల విధ్వంసపు పాలన తర్వాత, ప్రజాపాలన ద్వారా గద్వాల ప్రాంతంలో సంక్షేమం మరియు అభివృద్ధి వర్ధిల్లాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ తదితరులు కూడా పాల్గొన్నారు.

# గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ ను కలిసి ఘనంగా సన్మానించిన

## డిసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ కేసోరామ్ సిమెంట్ కాంట్రాక్టు యూనియన్ అధ్యక్షులు -సుర సమ్మయ్య





పాలకుర్తి,నవంబర్-2(తెలంగాణ పత్రిక ):- ఇటీవల నియమితులు అయినా పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలిసి డీసిసి ప్రధాన కార్యదర్శి, కేసోరామ్ సిమెంట్ కాంట్రాక్టు యూనియన్ మాజీ అధ్యక్షులు సూర సమ్మయ్య అయన ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొలిపాక సుజాత కౌన్సిలర్, లావణ్య- నాగరాజు జిల్లా మహిళ కాంగ్రెస్ పార్టీ ఉప- అధ్యక్షురాలు, పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తలారి శంకర్, వేల్పుల రాజ్ కుమార్, మంచినీళ్ల భాస్కర్, డాక్టర్ తిరుపతి, చిలగని రాజేష్ , రమేష్ ,తదితరులు పాల్గొన్నారు...

# డిగ్రీ,పీజీ అడ్మిషన్ల ప్రక్రియ గడువు పొడిగింపు

## రీజినల్ కోఆర్డినేటర్ డా.యం. శ్రద్ధానందం

**సిద్దిపేట, నవంబర్02(తెలంగాణ పత్రిక):**డా.బీ.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ ప్రాంతీయ అభ్యాసకుల సహాయ కేంద్ర%శీ% రీజినల్ కోఆర్డినేటర్ డా.యం శ్రద్ధానందం శనివారం ప్రకటన విడుదల చేశారు. డా.బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో 2024-25 విద్యాసంవత్సరానికి గాను డిగ్రీ(సి బి సి స్)ప్రథమ, ద్వితీయ,తృతీయ, పిజి(సెమిస్టర్ లేకుండా )ప్రథమ, ద్వితీయ,సంవత్సర కోర్సుల్లో ఎలాంటి అపరాధ రుసుము లేకుండ అడ్మిషన్ పొందుటకు గడువు పొడిగించారన్నారు చివరి తేది:15-11-2024. అడ్మిషన్ కోరే విద్యార్థులు డిగ్రీ,ప్రథమ సంవత్సర%శీ% లో అడ్మిషన్ పొందుటకు ఇంటర్మీడియట్/ఓపెన్ స్కూల్ సొసైటీ / పాల్ టెక్నిక్/ఐటీఐ (10o2) తత్సమాన కోర్సుల్లో ఉత్తీర్ణులు అర్హులు. పిజి ప్రథమ సంవత్సర%శీ%లో అడ్మిషన్ పొందుటకు గాను డిగ్రీ తత్సమాన కోర్సుల్లో ఉత్తీర్ణులు అయిన వారు అర్హులన్నారు.అడ్మిషన్లకు అభ్యర్థులు ఆన్లైన్,లేదా మీసేవ లేదా ఇంటర్నెట్ కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకుని రిజిస్ట్రేషన్ ఫారంతో పాటు సంబందించిన ఒరిజినల్స్ మరియు జిరాక్స్ సర్టిఫికెట్స్ కాఫీలు జతపరిచి సమీప అభ్యాసకుల సహాయ కేంద్రంలో వెరిఫికేషన్ చేసుకున్న తరువాత %ూ% ఆన్లైన్,మీసేవ,ఇంటర్నెట్ కేంద్రాల్లో ఫీజు చెల్లించిన తరువాత రిజిస్ట్రేషన్ ఫారం మరియు జిరాక్స్ సర్టిఫికెట్స్ కాఫీలు అభ్యాసకుల సహాయ కేంద్రంలో సమర్పించి అడ్మిషన్ పొందగలరని తెలిపారు.మిగతా వివరాలకు సిద్దిపేట స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు డా.బీ.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ ప్రాంతీయ అభ్యాసకుల సహాయ కేంద్ర%శీ%ను సంప్రదించగలరు.ఫోన్ నంబర్: 7382929615

డా.బీ ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల-సిద్దిపేట.

# ప్రాథమిక పాఠశాల అభివృద్ధి పనులను పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్మన్



**రాజన్న సిరిసిల్ల జిల్లాఎల్లారెడ్డిపేట తెలంగాణ పత్రిక నవంబర్ 2** మండలంలోని నారాయణపూర్ గ్రామంలోనీ ప్రాథమిక పాఠశాలలో ఎస్ డి ఎఫ్ ఫ్యాండ్స్ తో చేపట్టిన అభివృద్ధి పనులను మార్కెట్ కమిటీ చైర్మన్ సబేరా బేగం పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలకు ఎస్డిఎఫ్ ఫండ్స్ ద్వారా ఐదులక్షల రూపాయలు మంజూరు అయ్యాయి. విద్యార్థులకు టాయిలెట్స్ మంచినీటి సౌకర్యం ఏర్పాటుకు చేపట్టిన నిర్మాణం పనుల తీరును ఏ ఏం సి చైర్మెన్ పరిశీలించారు. అనంతరం పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ తాళ్లపల్లి భాగ్యమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ ను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నిమ్మ లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మహేందర్ ,సహకార సంఘండైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్, నాయకులు నిమ్మ మల్లారెడ్డి ,ఎస్.కె మజీద్ , నల్ల పరుశు రాములు , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య మధుసూదన్ రెడ్డి, లింగాల నరేందర్, నారాయణరావు, మల్లారెడ్డి లుపాల్గొన్నారు.

# సుల్తానాబాద్ ఏఎంసీ చైర్మన్ కు ఘన సన్మానం

**సుల్తానాబాద్,నవంబర్-02 (తెలంగాణ పత్రిక):**సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా నియమితులైన మినుపాల ప్రకాష్ రావును తన నివాసంలో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ సౌత్ ఇండియా వైస్ చైర్మన్, పెద్దపల్లి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు జూపల్లి తిరుమల్ రావు , తెలంగాణ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ వైస్ చైర్మన్ కస్తూరి లక్ష్మారెడ్డిలు శాలువాతో ఘనంగా సన్మానించారు. తమ ఆత్మీయ సోదరునికి ఏఎంసీ చైర్మన్ పదవి రావడం ఎంతో ఆనందంగా ఉందని తిరుమల్ రావు, లక్ష్మారెడ్డి లు తెలిపారు.



# సమగ్ర కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**తెలంగాణ పత్రిక నల్గొండ నవంబర్ 02:** ఈ నెల 6 నుండి నిర్వహించనున్న సామాజిక ,ఆర్థిక, విద్య, రాజకీయ మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విషయమై శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.అనంతరం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ లో అధికారులతో ఇదే విషయమై సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా జారీ చేసిన ఆదేశాల ప్రకారం సామాజిక ,ఆర్థిక, విద్య, రాజకీయ మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను సర్వే ఎన్యుమరేటర్లుగా తీసుకోవడం జరుగుతుందని ,ఇందుకుగాను జిల్లాలో ఉన్న ఎస్జిటి ఉపాధ్యాయుల జాబితాను తక్షణం సమర్పించాలని డి ఈ ఓ ను ఆదేశించారు .సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు జిల్లాలో అందుబాటు లో ఉన్న ఎస్ జి టి టీచర్లు,సరిపోని పక్షంలో ఇదివరకు గుర్తించిన ఎన్యుమరేటర్లలో ప్రతిభ కలిగిన వారిని సర్వేకు తీసుకోవాలని, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, వివిధ శాఖలలో పనిచేసే జూనియర్ అసిస్టెంట్లు, మెప్మా రిసోర్స్ పర్సన్లు, సిఆర్పిలు, తదితరులు అందరిని ఎన్యు మరేటర్లు గా తీసుకోవాలని చెప్పారు .అలాగే సర్వే నిర్వహించిన అనంతరం తక్షణమే డేటా ఎంట్రీ చేసేందుకు డాటా ఎంట్రీ ఆపరేటర్లను ,సిస్టమ్స్ ను గుర్తించి సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఎన్యు మరేటర్లకు ఇచ్చేందుకు తిరిగి గుర్తింపు కార్డులను తయారు చేయాలని, స్టిక్కర్లు అన్నిటిని మరోసారి ముద్రించి సిద్ధం చేసుకోవాల్సిందిగా ఆమె ఆదేశాలు జారీ చేశారు . ఎస్జిటి టీచర్లతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించనున్న దృష్ట్యా వారికి శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.సిపిఓ వెంకటేశ్వర్లు ,జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, ఆర్డిఓ అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, ఈ డి ఎం దుర్గారావు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.కాగా అంతకుముందు రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక పాఠశాల టీచర్లతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ సర్వే ఎలాంటి తప్పులు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, ముందుగా ఇండ్ల జాబితా



తయారు చేయాలని ,సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై విస్తృత ప్రచారం కల్పించాలని, 6 తేదీ నుండి సర్వే నిర్వహిస్తున్న విషయం అన్ని పట్టణ ప్రాంతాలతో పాటు, గ్రామీణ ప్రాంతం వరకు చేరాలని, సర్వే వివరాల సేకరణ తర్వాత ఏకకాలంలో డేటాను కంప్యూటరైజేషన్ చేయాలని, ఎట్టి పరిస్థితులలో తప్పు వివరాలు డేటా ఎంట్రీ చేయకూడదని ఆయన ఆదేశించారు.

## కార్తీక మాస ప్రారంభం సందర్భంగా దీపోత్సవం



**నిర్మల్ జిల్లా ప్రతినిధి నవంబర్-2-తెలంగాణ పత్రిక:-** శనివారం నుండి కార్తీక మాసం ప్రారంభమయిన సందర్భంగా దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శ్రీ జ్ఞాన సరస్వతి దేవి బాసర ఆలయంలో ప్రతినిత్యం ప్రదోషకాలంలో ఆలయ ప్రాంగణంలో దీపోత్సవం నిర్వహించారు. ఇందులో భాగంగా శనివారం సాయంత్రం దేవస్థాన సహాయ కార్యనిర్వహణాధికారి మరియు ఆలయ సిబ్బంది వైదిక బృందం సమక్షంలో విశేషంగా దీపోత్సవ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దీపాలను వెలిగించారు.

# ఆధిపత్య వర్గాలకు కాంగ్రెస్ పార్టీలో ఎప్పటికి స్థానం లేదు

## మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామ చిన వెంకట్ రెడ్డి

**తెలంగాణ పత్రిక మోతె నవంబర్ 2:** కాంగ్రెస్ పార్టీ లో అది పత్య వర్గాలకు ఎప్పటికి అవకాశం లేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామ చిన వెంకట్ రెడ్డి అన్నారు శనివారం మండల కేంద్రం లోని బొక్క వెంకట్ రెడ్డి గృహం లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్య కర్తలు సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కి సంబంధం లేని వ్యక్తి కనీసం సభ్యత్వం కూడా లేని వ్యక్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా ఎవరు నియమించడం ఏమిటని ప్రశ్నించారు కొందరు వ్యక్తులు వారి రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా బి అర్ ఎస్ పార్టీ వారితో కుమ్మక్కై గ్రామం లో రాజకీయం కలుషితం చేస్తున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు గడిసిన 10సంవత్సరాలు గా బి అర్ యస్ ప్రభుత్వం లో డబులు బెడ్ రూమ్ ఇండ్లు అమ్ముకొని ఇంటి స్థలాలు కబ్జా చేసి లోన్ల పేరుతో డబ్బులు దండుకొని అర్హులైన పేదలకు ఎలాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకుండా చేసిన ఘనులు నేడు మళ్ళీ కాంగ్రెస్ పార్టీ లోకి వచ్చి గ్రామం లో కాంగ్రెస్ పార్టీ నీ విచ్ఛిన్న చేయడం సరైన పద్ధతి కాదని తెలిపారు ఎంతో కష్ట పడి కోదాడ ఎమ్మెల్యే గా



పద్మావతి నీ గెలుపించుకోవడం జరిగిందని తెలిపారు గత రెండు రోజులుగా గ్రామం లో జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ ఎన్నిక తెలంగాణ రాష్ట్రం లో ఎలాంటి ఉత్తర్వులు లేవని జిల్లా పార్టీ పిలుపు లేకుండా నియోజక వర్గ వ్యాపితంగా లేని గ్రామ అధ్యక్షుని ఎన్నిక ఎట్లా ఉంటుందని ప్రశ్నించారు గ్రామం లో కాంగ్రెస్ పార్టీ సభ్యులందరి సమక్షం లో ఎన్నికను ప్రజా స్వామ్య పద్ధతిలో చేయాలని ఎమ్మెల్యే పద్మావతి కి మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి కి తెలియ జేశారు ఈ కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొక్క ఉపేందర్ రెడ్డి ఐతబోయిన వెంకన్న బొడ్డు సాలయ్య బొల్లం నారాయణ కారింగుల కనకయ్య మల్సూర్ శ్రీకాంత్ డి ఎల్లయ్య వీర బాబు వీరాస్వామి వెంకన్న సాలయ్య జహంగీర్ గోపి పేరమయ్య వెంకటయ్య గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

# ధాన్యపు కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన

## రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు



**బాన్సువాడ ఆర్ సి నవంబర్ 02 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలంలోని తాడ్కోలు గ్రామంలో ధాన్యపు కొనుగోలు కేంద్రాలను శనివారం రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



రైతులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఉన్నత అధికారులతో మాట్లాడి ధాన్యం కొనుగోలు తరలింపు కోసం బాన్సువాడ మండలానికి సంబంధించిన ధాన్యాన్ని 11 రైస్ మిల్లులకు కేటాయించడం జరిగిందన్నారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమములో కామారెడ్డి జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఖలేఖ్,మాజీ జెడ్పిటిసి గోపాల్ రెడ్డి,సొసైటీ అధ్యక్షులు గంగులా గంగారాం,బాన్సువాడ యువజన అధ్యక్షులు చిన్నారెడ్డి అగ్రికల్చర్ ఆఫీసర్,వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం అమ్మిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమఅవ్వాలి

## -కలెక్టర్ కిషోర్ కుమార్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి-నవంబర్-2-తెలంగాణ పత్రిక:-** శనివారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో బ్యాంకర్లు, రైస్ మిల్లర్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వరి ధాన్యం అమ్మకంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ధాన్యం అమ్మిన వెంటనే రైతుల ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకుగాను బ్యాంకు అధికారుల సహకారం చాలా కీలకమన్నారు. రైస్ మిల్లర్లు, బ్యాంక్ అధికారులు సమన్వయంతో పనిచేసి సకాలంలో రైతులకు డబ్బులు అందే విధంగా చూడాలన్నారు. ఈ సమావేశంలో డిఎస్ఓ కిరణ్ కుమార్, డిఎం సివిల్ సప్లయిస్ వేణుగోపాల్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ గోపాల్, బ్యాంక్ అధికారులు, రైస్ మిల్లర్లు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణ లో కుల గణన చేయడం స్వాతిస్తునాం దానితో పాటు మైనారిటీలో

## (ముస్లిం)ఉన్నటువంటి కూలలను గణన చేయాలి

## చందూరి హన్మాండ్లు బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి

**బాన్సువాడ ఆర్ సి నవంబర్ 2 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం లో ముస్లిలు కూడా బీసీ రిజర్వేషన్ తీసుకుంటున్నారు కదా వారికి మరి కుల గుణన వర్తించదా ముస్లిములు కూడా పాపం పేదవారు కదా వారికి రాజ్యాంగ బద్ధ ఫలాలు వద్ద ఒకసారి ఆలోచించండి.ఎలక్షన్ ల సమయంలో మైనారిటీ ల ఓట్ల కోసం తిరిగే నాయకులు ఏ ఐ ఎం ఐ ఎం,కాంగ్రెస్,బి ఆర్ ఎస్ ఎందుకు అడగడం లేదు మైనారిటీ ఓట్లు కావాలి కానీ వాళ్ళ అభివృద్ధి అవసరం లేదా ఇప్పటికి కూడా మైనారిటీ లోని చాలా వర్గాల వారు ఫుట్ బోర్డు పైన వ్యాపారలు చేసుకుంటూ తమ జీవితలను గడుపుతున్నారు వీళ్ళ వెనుకబాటు తనానికి కాంగ్రెస్ పార్టీయే కారణం



75 సంవత్సరల లో కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వేవాడుకుంది ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీలలో ఉన్నటువంటి పేద కులాలను గుర్తించి వారికి న్యాయం చేయాలి నరేంద్ర మోడీ ప్రభుత్వం సబ్కా సాత్ సబ్కా వికాస్ నినాదంతో న ముందుకెళ్తుంది కాంగ్రెస్ పార్టీ మాత్రం ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తుంది ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

# చేప పిల్లలను విడుదల చేసిన

## ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్





**బాన్సువాడ ఆర్ సి నవంబర్ 2 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలంలోని తాడుకోల్ గ్రామంలో శనివారం రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు 100% అందించే చేప పిల్లలను రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ చెరువులో వదిలారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల కుటుంబాలకు జీవనోపాధి కల్పించేందుకు 100% సబ్సిడీతో విత్తనాలను అందించడం జరుగుతుందని, దళారులను నమ్మి మోసపోవద్దన్నారు.ఈ కార్యక్రమములో కామారెడ్డి జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఖలేఖ్,మాజీ జెడ్పిటిసి గోపాల్ రెడ్డి సొసైటీ ఛైర్మెన్ గంగుల గంగారాం, బాన్సువాడ నియోజకవర్గం యువజన అధ్యక్షులు మధు, సుదర్శన్ రెడ్డి,హన్మాండ్లు,ఎంపీడీఓ,సెక్రటరీ,మాజీ సర్పంచ్ రాజు,రామ్ రెడ్డి,వెంకట్ రెడ్డి,బోయసంగం నాయకులూ పాల్గొన్నారు.

# కార్తీక మాసం ప్రారంభం కావడంతో మల్లన్న ఆలయానికి తరలివచ్చిన భక్తులు



కొమురవెల్లి, నవంబర్ 02, (తెలంగాణ పత్రిక):శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో కార్తీక మాస ఆరంభాన్ని పురస్కరించుకొని స్వామివారి సన్నిధిలో శనివారం సాయంకాలం స్వామివారికి విశేష అర్చన చేసి శ్రీ లలితా సహస్రనామ పారాయణం చేయించి సువాసినిలచేత దీపారాధన చేయించడం జరిగింది. అనంతరం స్వామివారికి మహా మంగళహారతి, మహా మంత్రపుష్ప సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి సువాసినిలకు అమ్మవార్ల ప్రసాదంగా తాంబూలము, భక్తులందరికీ తీర్థ ప్రసాద వితరణ చేయడం





జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆగమ పాఠశాల విద్యార్థులు అధికారులు పాల్గొన్నారు.

# హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి %-% ఏఐటీయూసీ డిమాండ్

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక నవంబర్ 02:** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించి వారికి పెరిగిన ధరలకు అనుకూలంగా వేతనాలు చెల్లించాలని పని ప్రదేశంలో ప్రభుత్వం చెప్పే విధంగా మౌలిక సదుపాయాలు కల్పించాలని తాడుమావుల ప్రతితనుకు 60 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల ఏడోవ తేదీన జరిగె జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాను విజయవంతం చేయాలని మండలంలోని ఇందిరమ్మ కాలనిలో కార్మికుల సమస్యల కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అధ్య వేణు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సోమ నాగరాజు,హమాలి కార్మిక



సంఘం నాయకులు బచ్ పల్లి శంకర్,బర్ల శ్రీనివాసు, బట్టు మల్లయ్య,కోట శంకర్,బర్ల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు సందర్శించిన ఎమ్మెల్యే

**తుంగతుర్తి నవంబర్ 2 ( తెలంగాణ పత్రిక ) ప్రతినిధి:** తుంగతుర్తి మండల కేంద్రం లో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు సందర్శించిన తుంగతుర్తి శాసనసభ్యులు శ్రీ మందుల సామేలు గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు తెలంగాణ సంక్షేమ హాస్టల్ విద్యార్థులని దృష్టిలో పెట్టుకొని వాళ్లకి నాణ్యమైన విద్య ఆరోగ్యం పటిష్టంగా అందించాలని కాస్మోటిక్, డైట్ చార్జీలు పెంచినందుకు సీఎం రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే మందుల సామేలు గారువిద్యార్థులకు కాస్మోటిక్, డైట్ ఛార్జీలు పెంచినందుకు




తుంగతుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో నిర్వహించిన కృతజ్ఞత సభలో పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన ఎమ్మెల్యే మందుల సామేలు గారు

# నిర్మల్ జిల్లా ఎన్.ఎస్.యు.ఐ ఆధ్వర్యంలో మహిళలకు చీరల పంపిణీ

**నిర్మల్ జిల్లా ప్రతినిధి నవంబర్-2-తెలంగాణ పత్రిక:-** కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ పుట్టిన రోజు సందర్భంగా శనివారం రోజు నిర్మల్ పట్టణంలోని మహాలక్ష్మి వాడ లో నిర్మల్ జిల్లా ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షులు ఎంబడి రాకేష్ ఆధ్వర్యంలో మహిళలకు చీరల పంపిణీ చేశారు ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఎన్నో గొప్ప గొప్ప కార్యక్రమాలు చేసినటువంటి గొప్ప వ్యక్తి ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అని ఆయన అన్నారు. ప్రజల మనిషిగా ముందుకు వెళుతున్న వెంకట్ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మండల అధికారులు

**మేడిపల్లి, భీమారం. నవంబర్ 2 (తెలంగాణ పత్రిక)** మేడిపల్లి మండలంలోని కట్లకుంట, పోరుమల్ల గ్రామాలలోని ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల తహాషీల్దారు, ప్రత్యేక అధికార్ల ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో తహశీల్దారు వసంత, మండల ప్రత్యేక అధికారి సురేంద్ర కుమార్, గ్రామ పంచయతి కార్యదర్శి, ఏ ఇ ఓ సౌజన్య, సీసీలు శ్రీనివాస్, రత్నాకర్, ఆయా గ్రామాల గ్రామ సంఘాల అధ్యక్షులు, రైతు సలహా కమిటీ సభ్యులు, రైతులు, విఓఏలు తదితరులు పాల్గొన్నారు.



# నూతన కలెక్టర్ ను కలిసిన ఉద్యోగుల సంఘం

**తెలంగాణ పత్రిక,నల్గొండ నవంబర్ 02:** తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నల్లగొండ జిల్లా సంఘం తరపున జిల్లాకి నూతనంగా వచ్చిన జిల్లా కలెక్టర్ శ్రీమతి ఇలా త్రిపాఠి ని కలిసి బోకే సమర్పించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అలాగే సబ్ కలెక్టర్ మిర్యాలగూడ శ్రీ అమిత్ నారాయణ్ ని, శ్రీ జె. శ్రీనివాస్ అడిషనల్ కలెక్టర్ ని కలిసి శుభాకాంక్షలు తెలుయజేయనైనది. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో శ్రీ ఎం శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు, శ్రీ జె బాలరాజ్ రెడ్డి సెక్రటరీ, శ్రీ అమరేందర్ అసోసియేట్ ప్రెసిడెంట్, శ్రీ కె సందీప్ రెడ్డి కోశాధికారి, శ్రీమతి చరిత ఉపాధ్యక్షురాలు, శ్రీ మహ్మద్అథర్ పర్వేజ్ సంయుక్త కార్యదర్శి, శ్రీ మహ్మద్ జాకీర్అలీ



ఆఫీస్ సెక్రటరీ, శ్రీ మహ్మద్ హనీఫ్ ప్రచార కార్యదర్శి, శ్రీ వి శివ కుమార్ కార్యవర్గ సభ్యులు మరియు ఇతర టీజీఓసభ్యులు పాల్గొన్నారు.

## యాచారం నూతన సి ఐ గా బాధ్యతలు చేపట్టిన నరసింహారావు

**యాచారం నవంబర్ 02 (తెలంగాణ పత్రిక):**-యాచారం మండలం సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నరసింహారావు శనివారం రోజు బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ సిఐగా విధులు నిర్వహించిన శంకర్ కుమార్ మహేశ్వరం ట్రాఫిక్ కి బదిలీ అవ్వగా ఆ స్థానం లో నరసింహారావు వచ్చారు.ఈ సందర్భంగా సర్కిల్ కార్యాలయానికి చేరుకున్న ఆయన బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ శాంతిభద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేస్తానన్నారు.అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.పోలీస్ స్టేషన్ కు వచ్చేవారు మధ్య దళారులను నమ్మవద్దన్నారు.సమస్య ఉన్నప్పుడు నేరుగా వచ్చి ఫిర్యాదు చేయాలని,ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినట్లయితే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.



# కల్టివేటరే కింద పడి వ్యక్తి మృతి

**నర్సాపూర్ ప్రతినిధి నవంబర్:02( తెలంగాణ దినపత్రిక** )ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కల్టివేటర్ కింద పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన బడంపేట్ గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది.సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం బడంపేట్ గ్రామ భాజపా బూత్ అధ్యక్షులు కొమురయ్య మృతి చెందిన విషయాన్ని నాయకుల ద్వారా తెలుసుకున్న మెదక్ భాజపా ఎంపీ రఘునందన్ రావు శనివారం నర్సాపూర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని మృతదేహాన్ని పరిశీలించారు.కొమురయ్యను హత్య చేసి ఉంటారని కుటుంబీకులు అనుమానం వ్యక్తం చేయడంతో సిసి ఫుటేజ్ ద్వారా పూర్తి విచారణ జరపాలని రఘునందన్ రావు అన్నారు.ఆయన వెంట రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురలీధర్ యాదవ్, వాల్దస్ మల్లేష్ గౌడ్,మండల అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్,కౌన్సిలర్



యాదగిరి,సంఘసాని సురేష్, అరవింద్,భరత్,వెంకట రమణారావు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# గడ్డం లచ్చయ్య ఇకలేరు..

**- అనారోగ్యంతో బాధపడుతూ మృతి**

**(తెలంగాణ పత్రిక. చందుర్తి మండలం నవంబర్ 02.)**చందుర్తి మండల కేంద్రానికి చెందిన చాకలి లచ్చయ్య కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం సాయంత్రం మృతి చెందారు.. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ అజీమ్ మాట్లాడుతూ,పీరీల పండగ వచ్చిందంటే తన వేషధారణలతో ఆలరించి.. తన మాటలతో, చేష్టలతో నవ్విస్తూ ఎంతో ఆనందం పంచే లచ్చయ్య .. మృతి చెందడం ఎంతో బాధాకరం వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని చెప్పుకొచ్చారు. చందుర్తి కి చెందిన నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# 35 శాతమే వేతన పెంపు

బోయింగ్ కంపెనీ ప్రతిపాదనకు కార్మికుల తిరస్కారం రెంటాన్ (వాషింగ్టన్) : వేతనాల పెంపుపై బోయింగ్ కంపెనీ తాజాగా చేసిన ప్రతిపాదనలను ఫ్యాక్టరీ కార్మికులు వ్యతిరేకించారు.తమ ధర్నాను కొనసాగించారు. వేతనాల పెంపు కోరుతూ గత ఆరు వారాలుగా కార్మికులు కొనసాగుతున్న సమ్మె కారణంగా బోయింగ్ ఫ్యాక్టరీలో ఉత్పత్తి నిలిచిపోయింది. కంపెనీ యాజమాన్యం ఇచ్చిన కాంట్రాక్ట్ ఆఫర్పై బుధవారం ఓటింగ్ జరిగిందని, ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ మెషినిస్ట్స్ అండ్ ఏరోస్పేస్ వర్కర్స్ సభ్యులు 64శాతం మంది దీన్ని వ్యతిరేకించారని స్థానిక యూనియన్ నేతలు తెలిపారు. ఏటికేడాది కంపెనీ కార్మికులను మోసం చేస్తూ సరిగా వ్యవహరించనప్పుడు అందుకు తగిన పర్యవసానాలు వుంటాయన్నది సుస్పష్టమని, ఇందుకు సాక్ష్యాలు కూడా వున్నాయని ఐఎఎం డిస్ట్రిక్ట్ 751 యూనియన్ అధ్యక్షుడు జాన్ హోల్డెన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కంపెనీ ఈ ఓటింగ్పై వెంటనే ఎలాంటి వ్యాఖ్య చేయలేదు.జనవరిలో అలాస్కా ఎయిర్లైన్స్ విమానం తలుపు ఊడిపోయిన నేపథ్యంలో పలు సంస్థల దర్యాప్తులను ఎదుర్కొంటున్న బోయింగ్కు ఇదొక సవాళ్ల సంవత్సరంగా మారింది. అటువంటి పరిస్థితుల్లో సెప్టెంబరు 13న ఈ వివాదం




రేగింది. ఈ సమ్మె కారణంగా కంపెనీకి నగదు అందుబాటులో లేకుండాపోయింది. నాలుగేళ్ల కాలంలో 35శాతం వేతనాలు పెంచుతామన్నది కంపెనీ ఇచ్చిన తాజా ఆఫర్. తొలుత కంపెనీ ఇచ్చిన ఆఫర్ 25శాతం పెంపు కావడంతో కార్మికులు సమ్మె చేపట్టారు. ఆరు వారాల సమ్మె నేపథ్యంలో కంపెనీ తాజాగా 35శాతానికి పెంచింది. దాన్ని కార్మికులు తిరస్కరించారు. మూడేళ్ల కాలంలో 40శాతం వేతనాలను పెంచాలని యూనియన్ డిమాండ్ చేస్తోంది.

# యూట్యూటర్లకు అదిరిపోయే న్యూస్..!



ప్రముఖ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్ఫామ్ యూట్యూబ్కు ఉన్న ఆదరణ ఎలాంటిదో ప్రత్యేకంగా చెప్పాల్సిందే. ప్రపంచవ్యాప్తంగా ఈ యాప్కు విపరీతమైన క్రేజ్ ఉంది. యూట్యూబ్ ద్వారా ఎంతో మంది తమ ట్యాలెంట్ను ప్రపంచాన్ని చాటుకుంటున్నారు. అంతేనా భారీగా ఆదాయం సైతం ఆర్జిస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా క్రియేటర్ల కోసం కొత్త ఫీచర్ను తీసుకొచ్చింది యూట్యూబ్. క్రియేటర్లకు ఆదాయం పెంచడమే లక్ష్యంగా ఈ కొత్త ఫీచర్ను తీసుకొచ్చారు. షాపింగ్ అఫ్లియేట్ ప్రోగ్రామ్ పేరుతో యూట్యూబ్ కొత్త ఫీచర్ను పరిచయం చేసింది. ఈ ఫీచర్ సహాయంతో ర్హులైన క్రియేటర్లు తన వీడియోల్లో ఉత్పత్తులను ట్యాగ్ చేసి ఆదాయాన్ని సంపాదించుకోవచ్చు. కాగా ఈ ఫీచర్ ఇప్పటికే దక్షిణ కొరియా, అమెరికా లాంటి దేశాల్లో అందేబాటులోకి రాగా.. ఈ సేవల్ని తాజాగా మరిన్న దేశాలకు విసర్తించేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఇందులో భాగంగా యూట్యూట్ తాజాగా ఈ సేవలను భారత్లోనూ లాంచ్ చేసింది. ఇందుకోసం గాను మింత్రా, ఫ్లిప్కార్ట్తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. అర్హులైన కంటెట్ క్రియేటర్లందరికీ ఈ సదుపాయం అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు యూట్యూబ్ తెలిపింది. ఈ ఫీచర్ను పొందాలంటే క్రియేటర్లు ముందుగా యూట్యూబ్ షాపింగ్లో సైనప్ అవ్వాల్సి ఉంటుంది. మీ దరఖాస్తును యూట్యూబ్ అమోదం తెలిపిన తర్వాత ఈ సదుపాయాన్ని యాక్సెస్ చేసుకోవచ్చు. దీంతో యూట్యూబ్లో అప్లోడ్ చేసే వీడియోలు, షార్ట్లు, లైవ్స్ట్రీమ్లో ఉత్పత్తులను ట్యాగ్ చేయొచ్చు. యూజర్లకు ఆ ఉత్పత్తులు నచ్చితే పక్కనే ఉన్న షాపింగ్ సింబల్పై క్లిక్ ఆ ప్రొడక్ట్ వివరాలు కనిపిస్తాయి. దీనికోసం వేరే బ్రౌజర్ పేజ్కు కూడా వెళ్లాల్సిన పనిలేదు. అక్కడే ఉత్పత్తి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చన్నమాట.

## మీ జిమెయిల్ స్టోరేజీ పూర్తిగా

# నిండిపోతే ఇలా చేస్తే సరిపోతుంది!

నేటి యాంత్రిక కాలంలో జిమెయిల్ అకౌంట్ లేకుండా ఏ ఒక్కరు ఉండరు అనేది తెలిసిన విషయమే. అదేవిధంగా స్మార్ట్ ఫోన్ ఉన్న ప్రతి ఒక్కరికి జీమెయిల్ అకౌంట్ అనేది ఉంటుంది. ఎందుకంటే ఈమెయిల్ అకౌంట్ లేకుండా అసలు ఫోన్ ఆన్ చేయడమే చాలా కష్టం. ఆండ్రాయిడ్ ఫోన్లలో ఇది తప్పనిసరి కావడంతో జిమెయిల్ అకౌంట్ అనేది తప్పనిసరి అయిపోయింది. అయితే గత కొంతకాలంగా స్మార్ట్ ఫోన్ యూజర్లను ఒక సమస్య వేధిస్తోంది. నీ జీమెయిల్ స్టోరేజీ 15 జిబి పూర్తిగా అయిపోయిందని ఓ మెసేజ్ వస్తూ, ఇంకాస్త స్పేస్ కావాలంటే కొనుగోలు చేయమని గూగుల్ మెసేజ్ లు పెడుతుండడంతో చాలామంది వినియోగదారులు కంగారుపడుతున్నారు. అయితే ఇక్కడ అందరికీ స్పేస్ కోసం డబ్బులను వెచ్చించే స్తోమత అందరికీ ఉండకపోవచ్చు. సాధారణంగా ఫోన్ వాడుతున్న ప్రతి ఒక్కరూ, ఫోటోలు వీడియోలు క్రమం తప్పకుండా తీయడంతో, ఆ 15 జిబి కొద్ది సమయంలోనే బ్యాకప్ రూపంలో నిండిపోవడంతో ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నాయని ఇట్టే మనం అర్థం చేసుకోవచ్చు. అయితే అలాంటప్పుడు కొన్ని చిట్కాలు ద్వారా స్టోరేజీని మ్యారేజ్ చేసుకోవచ్చని కొంతమంది నిపుణులు చెబుతున్నారు. దానికోసం గూగుల్ స్టోరేజ్ ఆప్షన్ లోకి వెళ్లి 'క్లీన్ అప్' ఆప్షన్ ఎంచుకొని అవసరమైన డేటాను ఉంచుతూ, అవసరం లేని డేటాను డిలీట్ చేయడం ద్వారా కొంత మేర స్పేస్ సంపాదించవచ్చు. అదేవిధంగా, ఎక్కువ



మోతాదులో స్పేస్ ఆక్యుపై చేసిన ఫైళ్లను కంప్రెస్ (కుదించడం) చేయడం ద్వారా మరికొంత స్పేస్ పునరుద్ధరణ చేయవచ్చు. అదేవిధంగా ఎక్కువగా ఎవరైనా గూగుల్ క్రోమ్ వంటి వాటిని వాడినట్లయితే, అందులోని గత హిస్టరీని తొలగించడం ద్వారా కొంతమేర స్పేస్ సంపాదించవచ్చు. ఇక స్మార్ట్ ఫోన్లు ఉపయోగిస్తున్నటువంటి ప్రతి ఒక్కరు తెలుసుకోవలసిన విషయం ఏమిటంటే, మీరు ఎలాంటి ఫోటోని క్లిక్ చేసిన, అది గూగుల్ క్లౌడ్ లో స్టార్ కాబడుతుంది కాబట్టి, అవసరమైనప్పుడు మాత్రమే మీ ఫోన్ కెమెరాను వాడవలసిందిగా నిపుణులు సూచిస్తున్నారు.

# ట్రంప్ విజయం సాధిస్తే భారత్ ఐటీకి కష్టాలు..!



అమెరికాలో ఎన్నికల తేదీలు దగ్గరపడే కొద్దీ ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లు రానున్న ఫలితాలపై అంచనాలతో అప్రమత్తంగా వ్యవహరిస్తున్నాయి. తాజాగా ట్రంప్ విజయం భారత్పై ఎటువంటి ప్రభావం చూపిస్తుందనే అంశంపై ఫిలిప్ క్యాపిటల్ సంస్థ ఓ నివేదికను విడుదల చేసింది. రిపబ్లికన్ పార్టీ విజయంతో వీసా విధానాలు మరింత కఠినతరంగా మారతాయని.. ఇవి ఐటీ కంపెనీలకు సవాళ్లను విసురుతాయని పేర్కొంది.

దీంతో కంపెనీలు ఇబ్బందులు తగ్గించుకోవడానికి అత్యధికంగా ఆన్సైట్ మార్కెట్లలో స్థానికులనే నియమించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అభిప్రాయపడింది. దీంతోపాటు నియర్ షోర్ డెలివరీ సెంటర్ల సంఖ్యను పెంచాల్సి ఉంటుందని పేర్కొంది.

ఇక ఆటోమొబైల్ రంగంలో భారత్ నుంచి విడిభాగాల ఎగుమతులు తగ్గుముఖం పట్టొచ్చని పేర్కొంది. ట్రంప్ విద్యుత్తు వాహనాలకు ఇన్సెంటివ్లను తగ్గించే అవకాశాలుండటంతో భారత్ నుంచి ఎగుమతి అయ్యే వాటి స్పేర్పార్టులపై స్వల్పకాలం పాటు ప్రతికూల ప్రభావం ఉంటుందని అంచనా వేసింది. అదే సమయంలో హైబ్రీడ్ వాహనాల మార్కెట్ వృద్ధి చెందడంతో కుదురుకుంటుందని తెలిపింది.

# భారతదేశంలో అత్యధిక దేవాలయాలు ఉన్న రాష్ట్రాలు ఏవో తెలుసా..

భారతదేశంలో దేవాలయాల సంఖ్య చాలా ఎక్కువగా ఉంటుంది అనే విషయం మన అందరికీ తెలిసిందే. కొన్ని ప్రాంతాలలో మరీ ముఖ్యంగా ఎక్కువ దేవాలయాలు ఉంటూ ఉంటాయి. ఇక ఏదైనా ప్రసిద్ధి పొందిన దేవాలయం ఉంది అంటే దాని చుట్టు పక్కల కూడా పెద్ద ఎత్తున దేవాలయాలు ఉంటాయి. ఇకపోతే భారత దేశంలో అత్యధిక దేవాలయాలు కలిగిన టాప్ 7 రాష్ట్రాలు ఏవి ..? ఆ రాష్ట్రాలలో ఎన్ని దేవాలయాలు ఉన్నాయి అనే వివరాలను తెలుసుకుందాం.రాజస్థాన్ : రాజస్థాన్ రాష్ట్రం భారతదేశంలో ఎక్కువ దేవాలయాలు కలిగి ఉన్న లిస్ట్ లో ఏడవ స్థానంలో ఉంది. ఈ రాష్ట్రంలో 39000 దేవాలయాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ : భారతదేశంలో అత్యధిక దేవాలయాలు కలిగి ఉన్న రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 6 వ స్థానంలో ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 47000 దేవాలయాలు ఉన్నాయి. గుజరాత్ : భారత దేశంలో అత్యధిక దేవాలయాలు ఉన్న రాష్ట్రాలలో గుజరాత్ 5వ స్థానంలో ఉంది. ఇక్కడ 50000 దేవాల యాలు ఉన్నాయి. పశ్చిమబెంగాల్ : భారతదేశంలో అత్యధిక దేవాలయాలు కలిగి ఉన్న రాష్ట్రాల్లో పశ్చిమ బెంగాల్ 4 వ స్థానంలో ఉంది. ఈ రాష్ట్రంలో మొత్తం 53500 దేవాలయాలు ఉన్నాయి. కర్ణాటక : మన దేశంలో అత్యధిక దేవాలయాలు కలిగిన రాష్ట్రాలలో కర్ణాటక 3 కే స్థానంలో ఉంది. ఈ రాష్ట్రంలో మొత్తం 61000 వేల దేవాలయాలు ఉన్నాయి. మహారాష్ట్ర : మన దేశంలో అత్యధిక దేవాలయాలు కలిగి ఉన్న రాష్ట్రాలలో మహారాష్ట్ర 2వ స్థానంలో ఉంది. ఇక్కడ దాదాపు 77000 దేవాలయాలు ఉన్నాయి. తమిళనాడు : భారత దేశంలో అత్యధిక సంఖ్యలో దేవాలయాలు ఉన్న రాష్ట్రాలలో తమిళ నాడు మొదటి స్థానంలో ఉంది. ఇక్కడ దాదాపు 79000 దేవాలయాలు ఉన్నాయి.మన దేశంలో అత్యధిక దేవాలయాలు కలిగిన టాప్ 7 రాష్ట్రాలలో ఈ రాష్ట్రాలు ఉన్నాయి.

## నూతన డిఎంహెచ్వో బాధ్యతలు స్వీకరణ..

### డిఎంహెచ్వో కు అభినందనలు తెలిపిన సిబ్బంది..

**(తెలంగాణ పత్రిక ఖమ్మం ప్రతినిధి నవంబర్ 2)**ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ కళావతి బాయి



శనివారం డిఎంహెచ్వో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్యం అందే విధంగా తన వంతు కృషి చేస్తానని డిఎంహెచ్ అన్నారు అలాగే నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించే ప్రైవేటు ఆసుపత్రులపై చర్యలు తప్పవని అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో, సైదులు మరియు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఇనుప మంచం పడడంతో విద్యార్థి మృతి

**జహీరాబాద్ తెలంగాణ పత్రిక నవంబర్ 02**జహీరాబాద్ పట్టణంలో శనివారం ఉదయం అందాజ ఏడు గంటల సమయం లో సెవెంత్ డే స్కూల్



నందు ఐదవ తరగతి చదువుతున్న సాత్విక్ తండ్రి శ్రీకాంత్ వయసు 12 సంవత్సరాలు ఫిఫ్త్ క్లాస్ ఇతను డబుల్ కాట్ బెడ్ నుంచి కిందకు దిగుతుండగా ప్రమాదవశాత్తు బోర్లా పడి బెడ్డు కూడా అతనిపై పడడంతో తల వెనుక భాగంలో బలమైన గాయమైంది. వెంటనే స్కూలు యజమాన్యం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డ్యూటీ డాక్టర్ గారు పరిశీలించి చనిపోయినడని నిర్ధారించడం జరిగింది. ఇట్టి విషయమై విద్యార్థి తండ్రి శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టడం జరుగుతుంది






Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State.
Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# మహాత్మ జ్యోతి బా పూలే పాఠశాలలో సంబరాలు



జగిత్యాల జిల్లా మెట్పల్లి నవంబర్ 2 ( తెలంగాణ పత్రిక ) మెట్పల్లి మండలం మహాత్మ జ్యోతి బా పూలే గురుకులం విద్యార్థులు సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కు కు ధన్యవాదాలు తెలిపారు... డైట్ మెస్ కాస్మెటిక్ చార్జీలు పెంచిన సందర్భంగా విద్యార్థులు కేక్ కట్ చేసే సంబరాలు జరుపుకున్నారు..ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం డి జుబేర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు...

# కటింగ్ లేకుండా ప్రతి గింజకు మద్దతు ధర చెల్లిస్తాం

**- ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదే.**

**- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు.**

సుల్తానాబాద్,నవంబర్-02 (తెలంగాణ పత్రిక):సుల్తానాబాద్ మండలం నరసయ్యపల్లి, బొంతకుంటపల్లి,గర్రెపల్లి, భూపతిపూర్, ఐతరాజ్ పల్లి, దుబ్బపల్లి గ్రామాల్లో సింగిల్ విండో, ఐకెపి ల ద్వారా ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు సెంటర్లను శనివారం స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ,ఎలాంటి వడ్ల కటింగ్ లు లేకుండా ధాన్యం కొనుగోలు చేపించే బాధ్యత తనది అన్నారు. ప్రతి గింజకు మద్దతు ధర చెల్లించి వడ్లను కొనుగోలు చేయడం జరుగుతుందని చెప్పారు. సన్నవడ్లు వేసుకోమని చెప్పి రైతులను దివాలా తీయించింది బీఆర్ఎస్ కాదా అని విమర్శించారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని వివరించారు. అలాగే, సన్న వడ్లకు క్వింటాలుకు రూ.5 వందల చొప్పున బోనస్ చెల్లించడం జరుగుతుందన్నారు. ఎన్ని క్వింటాళ్ల సన్నవడ్లు అమ్మితే రైతులకు పరిమితి లేకుండా క్వింటాల్ కు రూ. 500 చొప్పున బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు.నాణ్యమైన నిర్ణీత తేమతో కూడిన వడ్లను



తీసుకువచ్చే బాధ్యత రైతులదని అన్నారు.సెంటర్లలో వడ్లను కాంట వేసిన అనంతరం రైతులు రసీదులు కొంది నిరంధిగా వెళ్లవచ్చని పేర్కొన్నారు. సెంటర్ల ఇన్చార్జిలు ఇలాంటి తేడాలు లేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు. రైతులకు ఎక్కడ మోసం జరిగినా సహించేది చేసేది లేదని స్పష్టం చేశారు. గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు వడ్ల కటింగ్ల పేరిట రైతులను నిలువునా ముంచారని ఆరోపించారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు వల్ల వడ్ల కటింగ్ లకు స్థానం లేకుండా చేశామని చెప్పారు. ప్రజల ఆశీర్వాదం



తమకు ఉన్నంతకాలం ఇదే పద్ధతిని కొనసాగిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్, డైరెక్టర్లు, మార్కెట్ డైరెక్టర్లు మండల అధ్యక్షులు చిలుక సతీష్,జానీ,తీర్మల్ రావు, రాజేశ్వర్ రావు, సందీప్ రావు,అనుష, తిరుపతి, భక్కయ, వెంకట రమణ రావు, రాజిరెడ్డి, వెంకన్న, రాజు, రమేష్, అశోక్ రెడ్డి, రాజిరెడ్డి ప్రజాప్రతినిధులు,మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాజేశ్వర్ రావు పేట్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

జగిత్యాల జిల్లా మెట్పల్లి మండలం నవంబర్ 2 ( తెలంగాణ పత్రిక ) మెట్పల్లి మండలం రాజేశ్వర్ రావు పేట గ్రామంలో శనివారం రోజు వరి ధాన్యం కొనుగోలు కేంద్రమును ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో చైర్మన్ నేరెలా శంకర్ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి ఏపూరి రాజకుమార్ కృష్ణమూర్తి బుచ్చిరెడ్డి దాత్రిగా గోవర్ధన్ గ్రామ రైతులు సభ్యులు పాల్గొన్నారు.



# పీఎస్ఆర్, కేబిఆర్. వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం...

**- గంధపు రాజు దత్తు ఆధ్వర్యంలో...**

తెలంగాణ పత్రిక పోతంగల్ నవంబర్ 2.పోతంగల్ మండల కేంద్రంలోని గంధపు రాజు దత్తు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పిఎస్ఆర్, కేబిఆర్ వాలీబాల్ టోర్నమెంట్ పోటీలను మాజీ జెడ్పిటిసి పుప్పాల శంకర్ ప్రారంభించారు. ఈ పోటీల ప్రారంభం సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత క్రీడారంగంలో నైపుణ్యతను పెంపొందించుటకు యువకులు ఆదర్శంగా ఉండాలని సూచించారు. పోటీల్లో గెలుపు ఓటములు సమానంగా తీసుకోవాలని యువతకు తెలిపారు. ఈ పోటీల్లో వివిధ గ్రామాల నుండి 20 టీంలు పాల్గొనడం జరిగిందన్నారు. మొదటి బహుమతిగా 11వేల 111 రూపాయలు,రెండవ బహుమతిగా 5 వేల 555 రూపాయలను ప్రకటించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు, విశాల సహకార సంఘం అధ్యక్షులు శాంతిస్వర్ పటేల్, మాజీ జెడ్పిటిసి శంకర్ పటేల్, గంధపు పవన్ కేశ వీరేశం గంట్ల విట్టల్ కాషాగౌడ్ భూమయ్య



బాన్సువాడ నియోజకవర్గం కార్యదర్శి గంధపురాజు దత్తు మండల యూత్ అధ్యక్షులు మన్సూర్, మండల మైనార్టీ నాయకులు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వాలీబాల్ క్రీడాకారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం రవాణాకు ఇబ్బందులు లేకుండా చర్యలు

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- ధాన్యం రవాణా పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్-02 (తెలంగాణ పత్రిక):జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం రవాణాకు ఎక్కడ ఇబ్బందులు లేకుండా అవసరమైన వాహనాలు సమకూర్చాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం రవాణా పై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో ధాన్యం రవాణా కోసం అవసరమైన మేర వాహనాలను సమకూర్చాలని కలెక్టర్ సంబంధిత ఏజెన్సీలను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో ఎక్కడ వాహనాలు లేకపోవడం వంటి ఇబ్బందులు రావడానికి వీలులేదని, టెండర్ లో సూచించిన నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ తెలిపారు.ధాన్యం రవాణా సంబంధించి వాహనాలు అందుబాటులో లేవని తన దృష్టికి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని,



వాహనాల సరఫరాకు ఇబ్బందులు ఉంటే ఇప్పుడే టెండర్లు రద్దు చేసుకోవాలని, టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు అవసరమైన వాహనాలు ఎప్పటికప్పుడు సరఫరా చేస్తూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం రవాణా జరిగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి శ్రీ మాల, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడి ఆశ్రమంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు...



తెలంగాణ పత్రిక కోటగిరి నవంబర్ 1. కోటగిరి మండలంలోని ఏక్లాస్ పూర్ క్యాంప్ గుమ్మడి ఆశ్రమంలో గోపాలమిత్ర రాము లక్ష్మీ దంపతుల కూతురు గాయక్వాడ్ హర్షిణి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆశ్రమంలోని చిన్నారులు కేకును కట్ చేసి హర్షిణి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆశ్రమం చిన్నారులు మాట్లాడుతూ.. ఇలాంటి వేడుకలను ఆశ్రమంలో జరుపుకోవడంతో చాలా సంతోషిస్తున్నామన్నారు. తల్లిదండ్రులు లేని లోటును మర్చిపోయామని గుర్తు చేసుకున్నారు.మాజీ సర్పంచ్ స్వరూప గంగాధర్ ప్రెస్ క్లబ్ కమిటీ కార్యవర్గ సభ్యులందరూ హర్షినికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు . పుట్టినరోజు వేడుకల కార్యక్రమం సందర్భంగా మాజీ సర్పంచ్ స్వరూప గంగాధర్ మాట్లాడుతూ... నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని దీవించారు .ఇలాంటి వేడుకలను మునుముందు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటు ఆమెను దీవించారు. అనంతరం రాము లక్ష్మీ దంపతులు గుమ్మడి ఆశ్రమంలోని చిన్నారులకు అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష ఉపాధ్యక్షులు కార్యవర్గ సభ్యులు, అశ్రమ నిర్వాహకులు మధు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ బాధితుడికి అండగా నిలిచిన అభ్యుదయ సేవా ఫౌండేషన్

**- ఆసుపత్రి చికిత్స కోసం 10000/- వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేత**

లింగాపూర్ ఆసిఫాబాద్ నవంబర్ 02:తెలంగాణ పత్రిక లింగాపూర్ మండల కేంద్రానికి చెందిన జాధవ్ రవీందర్ గత కొన్ని రోజులుగా కిడ్నీ డిసీజ్ అనారోగ్యంతో బాధపడుతు మంచాన పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న అభ్యుదయ సేవా ఫౌండేషన్ గౌరవ సభ్యులు రాథోడ్ యువరాజ్ టీచర్, రాథోడ్ రమేష్ బీజేపీ మండల అధ్యక్షులు, జాధవ్ సంజీవ్ ఎస్సిఆర్పి , రాథోడ్ మారుతీ, జాధవ్ సుశీల్, దవనే విశ్వకాంత్, జాధవ్ మారుతీ, జాధవ్ రంజిత్, జాటోత్ దవిత్ కుమార్ చేతుల మీదుగా శనివారం బాధితుడికి 10000/- వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. నిరుపేద కుటుంబానికి అండగా ఉండాలనే మానవతా దృక్పథంతో ఈ సహాయాన్ని అందజేశామని గౌరవ సభ్యులు జాటోత్ దవిత్ కుమార్ తెలిపారు.తాను కష్టంలో ఉన్నానని గుర్తించి చికిత్స కోసం ఆర్థిక



సహాయం అందించి అండగా నిలిచిన అభ్యుదయ సేవా ఫౌండేషన్ గౌరవ సభ్యులకు జాధవ్ రవీందర్ కుటుంబ సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# తడి చెత్త పొడి చెత్త పరిసరాల పరిశుభ్రత పై సాంస్కృతిక సారథి కళాకారుల ప్రదర్శన

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక నవంబర్ 02: రాజన్న సిరిసిల జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యములో ముస్తాబాద్ మండలం అవునూర్ గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి ఎడమల శ్రీధర్ రెడ్డీ కళా బృందంచే కళా ప్రదర్శన ఇవ్వడం జరిగింది తడి పొడి హాని కలిగించే చెత్తలు వేరు చేసి మన ఇంటి ముందుకు వచ్చే గ్రామ పంచాయతీ వాహనానికి అందించాలని ఇంటిలో మూడు చెత్త బుట్టలు వాడుతూ చెత్తలను వేరు చేయాలని మన ఇంటిలో మన వాడలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గృహ జ్యోతి మహాలక్ష్మి రైతు ఋణ మాఫీ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని స్వచ్ఛ ధనం పచ్చదనం వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ప్రాణ వాయువును అందించే పచ్చని చెట్లు ప్రతీ ఒక్కరూ వారి ఇంటి ముందర పెంచుకోవాలని గ్రామ ప్రజలకు పాటల ద్వార అవగాహన కల్పించడం జరిగింది. ఈ



కార్యక్రమములోటీమ్ లీడర్ ఎడమల శ్రీదర్ రెడ్డి కళాకారులు శ్రీరాముల రామచంద్రం ,గడ్డం శ్రీనివాస్ ,గుగ్గిల్ల పర్ష రాములు ,వంతడుపుల గణేశ్ ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఎంబీబీఎస్ సీట్ సాధించిన పూసలపాటి వరుణ్ నీ సన్మానించిన కొత్త కళ్యాణ్ కుమార్

వనపర్తి జిల్లా,చిన్నంబావి ప్రతినిధి(తెలంగాణ పత్రిక)02 చిన్నంబావి మండలం వెల్టూరు గ్రామంలో కురుమూర్తి లక్ష్మి ల తనయుడు పుసలపాటి వరుణ్ ఎంబీబీఎస్ సీట్ సాధిచడం జరిగింది. వారి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కొల్లాపూర్ నియోజకవర్గ యువ నాయకులు కొత్త కళ్యాణ్ కుమార్ ,చిన్నం బావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ వెల్టూరు మాజీ సర్పంచ్ పల్లె మద్దిలేటి సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆకుల వెంకటేష్ భోగ్యం రమేష్ నరసింహ కురుమయ్య, తిరుమలేష్ సంజీవ ప్రకాష్ యాదవ్ ,రమేష్,మాల శివుడు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

మధిర / ముదిగొండ తెలంగాణ పత్రిక న్యూస్ :-ముదిగొండ మండలం వల్లభి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల మేలు కోరే ప్రభుత్వామని అన్నారు. రైతులకు సంబంధించి ఒక ప్రత్యేకమైన ఆలోచనతో ప్రభుత్వం ముందుకు వెళ్తుతుందని అన్నారు..ఈ సన్న ధాన్యం రూ..500 బోనస్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం రైతులకు సంబంధించిన అన్ని వాగ్దానాలను తమ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.. ధాన్యం అమ్మిన తరువాత రెండు మూడు రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎలాంటి కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమ్మినేని రమేష్ బాబు, సొసైటీ చైర్మన్ తుపాకుల



యలగొండ స్వామి, పసుపులేటి దేవేందర్,వల్లభి మాజీ యంపిటిసి భిచ్చాల భిక్షం, పుల్లారెడ్డి రాఘవ,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషనుకి కట్టుబడి కుల గణన

- రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్
- బీసీల రిజర్వేషన్లను పెంచడానికే కుల గణన
- చరిత్రలో నిలిచిపోయేల తెలంగాణ నుండి ప్రారంభం.
- బీసీలను మోసం చేసిన బీఆర్ఎస్
- మంచైనా, చెడైనా జిల్లా మంత్రిగా నాదే బాధ్యత
- కుల గణన సర్వే ఎన్రోల్మెంటుపై కార్యకర్తలకు మంత్రి దిశానిర్దేశం
- నాలుగైదు రోజుల్లో కార్యకర్తలకు అండగా నియోజకవర్గ సమావేశాలు ఏర్పాటు







ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, నవంబర్ 02 (తెలంగాణ పత్రిక) : కరీంనగర్ జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అధ్యక్షతన కుల గణన సమగ్ర కుటుంబ సర్వే పై కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరైనారు. సమగ్ర కుల గణన ఇంటింటి సర్వే ఆవశ్యకత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ జిల్లా కాంగ్రెస్ నేతలు కుల గణన చేసే ఎన్రోల్మెంట్ అధికారులతో ప్రతి ఇంటికి, గడపకి వెళ్లి చెప్పాల్సిన అంశాలపై కార్యకర్తలకు మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ...కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ఉన్న 7 అసెంబ్లీ పరిధిలో ఉదయం 7 నుండి సాయంత్రం 7 వరకు ప్రతి అంశం పై మాట్లాడుకుందమన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గాంధీ భవన్ లో కాంగ్రెస్ పార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. తెలంగాణలో 33 జిల్లాలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సంబంధిత శాఖ మంత్రిగా కొన్ని అంశాలు మీ దృష్టికి తీసుకొస్తున్నని, కామారెడ్డి డిక్లరేషన్ లో కుల గణన చేసి బీసీ రిజర్వేషన్ల సంఖ్య పెంచుతామని చెప్పామన్నారు. ఫిబ్రవరి 4న కుల గణన పై క్యాబినెట్ తీర్మానం చేసిందని, ఫిబ్రవరి 15 న శాసన సభలో మీ కరీంనగర్ బిడ్డ గా తీర్మానం పెట్టిన తరువాత 150 కోట్లు కేటాయించిది అన్నారు. నిరంజన్ చైర్మన్ గా ముగ్గురు సభ్యులతో బీసీ కమిషన్ ఏర్పాటు చేసిందని, ప్లానింగ్ కమిషన్ కు అప్పగించిందని తెలిపారు. టీచర్లతో కూడా ఈ సర్వే నిర్వహించాలని జీవో ఇచ్చిందన్నారు. రాష్ట్రంలో 80, 90 వేల వరకు క్షేత్ర స్థాయి వరకు ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేస్తారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి 150 ఇల్లు వివరాలు సేకరిస్తారని, 56 ప్రశ్నలతో ఒక ప్రశ్నపత్రం తయారు చేశారన్నారు. కరీంనగర్ జిల్లాలో 3 లక్షల 70 వేల ఇళ్లకు 2500 మంది సర్వే చేస్తారని తెలిపారు. ప్రభుత్వం నుండి సర్వే చేస్తున్న అధికారులతో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఇతర నేతలు ఒక టీంగా ఏర్పడి ఇందిరమ్మ కమిటీ, బీసీ సెల్, ఎస్సి సెల్ ఇతర కాంగ్రెస్ పార్టీ నేతలు వారికి ఎన్యుమారెట్స్ కి అండగా వెళ్లి కుటుంబాలకు కుల గణన సర్వేపై చెప్పాలని తెలిపారు. దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఈ కార్యక్రమం చేపడతామని చెప్పాలని కోరారు. ప్రతి ఇంటికి కాంగ్రెస్ కార్యకర్తలు వెళ్లి మన నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ దీని వల్ల అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని, కుల గణన మన బాడి కి ఎక్స్ రే లాగ ప్రజలకు న్యాయం చేయడానికి పని చేస్తుందని విషయాన్ని ప్రజలకు చెప్పాలని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, కార్యనిర్వహక అధ్యక్షుడు, శాసన సభా ప్రతిపక్ష నేత వారి కుటుంబ సభ్యులే అందులో ఒక పదవి బీసీలకు ఇవ్వండని, ఇంటి సమస్యలు పరిష్కారం చేసుకోవడానికి మన కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో కూర్చొని మాట్లాడుకుందామన్నారు. ఎదుటి వారు బీఆర్ఎస్, బీజేపీ నేతలు మన పార్టీ మీద దాడి చేస్తే మూకుమ్మడిగా కలిసి ఎదురు దాడి చేయాలని, మన పార్టీనీ ఎదుటి వ్యక్తులు తిడితే తల్లిని తిట్టినట్టుగా భావించాలని, గ్రామాల్లో ఎవరికి తలవంచుకుని అవసరం లేదని, బీఆర్ఎస్, బీజేపీ నేతలను గ్రామాల్లో గట్టిగా నిలదీయాలని పేర్కొన్నారు. లక్ష రూపాయల రుణమాఫీ ఐదు సంవత్సరాలు చేశారని, మేము లక్ష ,లక్ష 50 వేలు, 2 లక్షల లోపు ఉన్న వారికి రుణమాఫీ చేశామన్నారు. 2 లక్షల పైన ఉన్నవారికి కూడా రుణమాఫీ చేస్తం పైన ఉన్న అప్పు కట్టుకుంటే 2 లక్షల జమ చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారని అన్నారు. రైతు రుణమాఫీ చేశామని గ్రామాల్లో రచ్చబండ దగ్గర బల్లగుద్ది చెప్పాలని, మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సు ,10 లక్షల ఆరోగ్య శ్రీ, 500 కి గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ రాకపోతే ఎంపీడీఓ ఆఫీస్ కి వెళ్లి పిర్యాదు చేయాలని కోరారు. వాళ్ళకి అవి ఇప్పించే బాధ్యత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలదేనని, ప్రతి నియోజకవర్గానికి ఇల్లు లేని పేదలకు 3500 ఇల్లు ఇప్పించే బాధ్యత మన ప్రభుత్వందేనని, బండి సంజయ్ తెలంగాణ కు ఏం తెచ్చారు, తెలంగాణ కు ఒక్క రూపాయి కేటాయించలేదని, 2 కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని, రైతు నల్ల చట్టాలు తెచ్చారని, తెలంగాణ భారీ వర్షాలతో తీవ్ర నష్టం జరిగితే ఎస్టిమేషన్ చెప్తే బిచ్చం లాగ వేశారని, బండి సంజయ్, కిషన్ రెడ్డి కేంద్ర మంత్రులుగా ఉండి ఏం చేశారో చెప్పాలని మండిపడ్డారు. మంచైనా చెడైనా ఈ జిల్లా మంత్రిగా నాదే బాధ్యతని, మీకు అండగా ఉంటానని, పని చేసిన ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని, ఎవరు అధైర్య పడవద్దని కోరారు. ఈ జిల్లా నుండి కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం ఎమ్మెల్యేలుగా ఉన్నారని, పోటీ చేసిన ప్రణవ్, శ్రీనివాస్ ఉన్నారన్నారు. గతంలో వాళ్ళు దోపిడీ చేశారని, ఈ ప్రభుత్వ ఉద్దేశ్యం దోపిడీ కాదని, ఎక్కడ అవినీతి జరిగిన చర్యలు తీసుకునే సానుకూల వాతావరణం కల్పిస్తున్నామన్నారు. ఇది చరిత్ర లో నిలిచిపోయే కార్యక్రమం తెలంగాణ నుండి ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. ఇందులో పాల్గొనడం మన అదృష్టం, ఒక చారిత్రాత్మక ఘటనలో మన భాగస్వామ్యం అవడం చరిత్రలో నిలిచిపోతుందాని అన్నారు. నా 150 ఇళ్లకు సక్రమంగా సమాచారం అందించడానికి నా కృషి ఉంటుందని అందరూ భావించాలని, ప్రతి ఒక్కరూ గురుకుల హాస్టల్ కి వెళ్లి స్వీట్లు పంచి విద్యార్థులతో సంబరాలు చేసుకోవాలని, 10 సంవత్సరాల తర్వాత మెస్ కాస్మొటిక్ చార్జీలు పెంచింది తమ ప్రభుత్వమేనని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం కల్పిస్తున్నామన్నారు. గురుకుల అద్దె బకాయిలు 50 శాతం చెల్లించామని, దసరా తరువాత గెట్లకు తాళాలు వేస్తే చర్యలు తప్పవని హెచ్చరించామని పేర్కొన్నారు. కుల గణన ద్వారా ఎవరికింతో వారికి అంత న్యాయం జరగాలని మన నాయకుడు రాహుల్ గాంధీ చెప్పినట్టు ముందుకు పోవాలని, ప్రతి ఇంటికి కాంగ్రెస్ కార్యకర్తలుగా తిరిగండి ప్రజల్లో ఏదైనా అసంతృప్తి ఉంటే వారి దగ్గర నుండి సమాచారాన్ని సేకరించి ప్రభుత్వానికి నివేదిక అందించండని, నాలుగైదు రోజుల్లో నియోజకవర్గల వారీగా సమావేశాలు ఏర్పాటు చేసి వారి సమస్యలు తెలుసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో కరీంనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్ , హుజూరాబాద్ కాంగ్రెస్ ఇన్చార్జి వొడితల ప్రణవ్, మాజీ ఎమ్మెల్యే అరేపల్లి మోహన్, సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ సత్తు మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో ప్రారంభమైన కార్తీక మాస వేడుకలు



వేములవాడ సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక నవంబర్ 02: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానం కార్తీక మాసం వేడుకలకు ముస్తాబైంది. నేటి నుంచి డిసెంబర్ 2వ తేదీ వరకు నిర్వహించే ఈ వేడుకలకు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా, విద్యుత్ దీపాలతో, రంగు రంగుల పూల అలంకరణతో తీర్చిదిద్దారు. కార్తీక మాస వేడుకల్లో భాగంగా దేవదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు నెల రోజుల పాటు ఆలయంలో ప్రతి రోజూ సామూహిక కార్తీక దీపోత్సవం తో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో వినోద్ రెడ్డి తెలిపారు. వేడుకల నిర్వహణకు సంబంధించి భక్తి భావం ఉట్టిపడేలా, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల ఏర్పాటు చేసినట్లు ఈఓ స్పష్టం చేశారు. ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 8గంటల వరకు కొనసాగే ఈ వేడుకల్లో భక్తులు, కళాకారులు అధిక సంఖ్యలో సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఇదిలా ఉండగా కార్తీక మాసం ప్రారంభమవడం తో ఆలయానికి భక్తుల తాకిడి రోజురోజుకు పెరుగుతుంది. ఆలయానికి వచ్చిన భక్తులు కార్తీక దీపాలను వెలిగించి మొక్కులు చెల్లించుకుంటున్నారు. భక్తుల రాకతో ఇన్ని రోజులు బోసిబోయిన ఆలయ పరిసరాల్లో ఒక్కసారిగా సందడి నెలకొంది.

## ప్రతి కుటుంబం వివరాలు తప్పులు లేకుండా సేకరించాలి

- నిబంధనలకు అనుగుణంగా రేషన్ సరుకులు అందచేయాలి
- సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే మరియు ఎఫ్. పి. షాపులను ఆకస్మిక తనిఖీలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

కోనరావుపేట సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక నవంబర్ 2:హౌస్ లిస్టింగ్ సర్వే లో ప్రతి కుటుంబం వివరాలు తప్పులు లేకుండా సేకరించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే(సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)లో భాగంగా సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డ్, అలాగే కోనరావుపేట మండలం కొలనూర్, ధర్మారంలో కొనసాగుతున్న సర్వే ప్రక్రియను అదనపు కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ ఎన్యుమరేటర్ బ్లాక్ పరిధిలోని దాదాపు పది ఇండ్లలో చేపట్టిన హౌస్ లిస్టింగ్ సర్వేను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే(సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)లో భాగంగా తేదీ 01.11.2024 నుండి 03.11.2024 వరకు హౌస్ లిస్టింగ్ సేకరిస్తారని వివరించారు. ఇక్కడ ఎస్డీసీ రాధాభాయ్, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ లావణ్య తదితరులు పాల్గొన్నారు. నిబంధనలకు అనుగుణంగా సరుకులు ఇవ్వాలి.. రేషన్ దుకాణాల్లో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా లబ్ధిదారులకు సరుకులు ఇవ్వాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డులోని రేషన్ దుకాణాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. లబ్ధిదారులకు సరుకులు పంపిణీ చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. దుకాణంలో నిల్వ ఉన్న సరుకులు, రిజిస్టర్లు తనిఖీ చేసి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.





## రైతు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు వెంటనే చేయాలి

- బీఆర్ఎస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి
- దాన్యం కొనుగోలు చేయకపోతే
- బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని
- బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే ఎం పద్మా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 02: తెలంగాణ పత్రిక కొబ్బరికాయలు కొడుతూ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం కాదు త్వరితగతిన అకాల వర్షాల నుంచి రైతులను ఆదుకుని ధాన్యాన్ని తూకం వేసి కర్షకులను ఆదుకోవాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు... ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... సోమవారం నుండి కొనుగోలు కేంద్రాల్లో దాన్యం తూకం చేయకపోతే బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల తరఫున అన్నదాతల పక్షాన నిలబడి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తామని చెప్పి పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయకుండా రైతులను నిండా ముంచిందన్నారు.రైతు భరోసా ఇవ్వకుండా రైతులను నట్టేట ముంచిందన్నారు.కాంగ్రెస్ పార్టీని నమ్మి రైతులు ఓట్లేస్తే ఆరు కాలం రైతులు కష్టపడి పండించిన పంటను కూడా ప్రభుత్వం కొనుగోలు చేయకుండా రైతులకు చుక్కలు చూపిస్తున్నారని ఆరోపించారు. గత బి అర్ ఎస్ ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వెనువెంటనే కొనుగోలు కేంద్రాల ప్రారంభించి త్వరితగతిన ధాన్యం తూకం వేసి 72 గంటల్లో రైతుల ఖాతాలో నగదు జమ చేశామని గుర్తు చేశారు. సన్న నరకానికి రూ. 500 బోనాస్ ఇవ్వడం దేవుడెరుగు, అసలు ధాన్యమే కొనడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు టపారియన్ కవర్లు ఇవ్వకపోవడం ద్వారా ధాన్యం అకాల వర్షాలకు తడచి ముద్దయి మొలకలు వస్తున్నాయి. దీనివలన రైతులు క్వింటాళ్ల కొద్దీ ధాన్యం నష్టపోతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తడిసిన మొలకెత్తిన ధాన్యాన్ని కొనుగోలు చేసి గిట్టుబాటు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## క్రీడాకారులకు టీషర్ట్ ల పంపిణి



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్, 02) బోయినిపల్లి రాజన్న సిరిసిల్ల జిల్లా మండలం లో తేది:27/10/2024 రోజు కొదురుపాక లో జరిగిన,ఎస్ జీ ఫ్ యూ, 17 కబడ్డి పోటీలలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి క్రీడలకు ఎంపికైన క్రీడాకారులకు అడగగానే క్రీడా దుస్తులను అందించిన రాఘవేంద్ర హాస్పిటల్ యాజమాన్యా%శీ% అందుకు తోడ్పడిన దీక్షిత్, రాజేష్, గ్రామ యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## నవంబర్ 4న - ఛలో హైదరాబాద్

- పోరు బాట విజయవంతం చేయండి
- వేదిక :- పెద్దమ్మ గుడి, బంజారహిల్స్, హైదరాబాద్.

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్,02)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి గత కొన్ని నెలలుగా తాజా మాజీ సర్పంచులకు రావల్సిన పెండింగ్ బిల్లులు రాష్ట్ర ప్రభుత్వ తక్షణమే చెల్లించాలని పలు నిరసన కార్యక్రమాలు చేస్తూనే ఉన్నాము. రాజన్న సిరిసిల్లా జిల్లాలో కూడ తేది: 18/10/2024 నుండి 28/10/2024 వరకు రిలే నిరాహార దీక్షలు చేయడం జరిగింది. అయిన రాష్ట్ర ప్రభుత్వం సర్పంచుల సమస్యను ఏ మాత్రం కూడా పట్టించుకోవడం లేదు. సర్పంచులు గ్రామాలను అభివృద్ధి చేసి, అప్పుల పాలయ్యారు. మరియు ఆత్మహత్యలు కూడా చేసుకోవడం జరిగింది. అయినా ప్రభుత్వంలో ఏలాంటి చలనము లేదు. గతంలో పి.సి.సి. అధ్యక్షులుగా ఉన్న,రేవంత్ రెడ్డి, ప్రస్తుత ముఖ్యమంత్రి మరియు పంచాయతి రాజ్ మినిస్టర్ సీతక్క,సర్పంచులకు న్యాయ బద్దంగా రావల్సిన పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని, సర్పంచులను ఇబ్బందులకు గురి చేయడం సరైనదని కాదని మాట్లాడారు. కాని అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి గాని మరియు పంచాయితిరాజ్ మంత్రి సీతక్క, గాని పెండింగ్ బిల్లుల పై సర్పంచులు పోరాటం చేస్తున్నా దాని పై స్పందించకపోవడం కక్ష్య సాధింపు చర్యగానే కనబడుతుంది.కావున ఇప్పటికైన ప్రభుత్వం వెంటనే స్పందించి సర్పంచులకు రావలసిన పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలి. లేదంటే రాష్ట్ర సర్పంచుల జె.ఎ.సి. మరియు రాష్ట్ర అధ్యక్షులు సురివి యాదయ్య గౌడ్,పిలుపు మేరకు ఈ నెల నవంబర్, 4 ( సోమవారం) రోజున ఉ? 8.00 గంటలకు రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచులందరు ఛలో హైదరాబాద్ పోరుబాటకు రావాలని పిలుపు నిచ్చారు. ఇందులో భాగంగా జిల్లా అధ్యక్షులు అక్కెనపెల్లి కరుణాకర్,ప్రధాన కార్యదర్శి దుమ్మ అంజయ్య,మన జిల్లా సర్పంచులందరు పెద్ద ఎత్తున ఇట్టి కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా జె.ఎ.సి. కార్యవర్గం చాకలి రమేష్, వెన్నమనేని వంశికృష్ణ, కోల నర్సయ్య, గున్నాల లక్ష్మణ్, సిరికొండ శ్రీనివాస్, గాండ్ల సుమతి, తాడెపు ఎల్లం, కీర్తిరెడ్డి వెంకటనర్సింహా రెడ్డి, దోమకొండ ఎల్లం, ఆరె మహేందర్, మల్యాల దేవయ్య, గోగు పర్శరాంలు తదితరులు పాల్గొన్నారు.

# ఊరికెళ్లొచ్చే వరకు ఇల్లు గుల్లా



## - తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేస్తున్న దొంగలు

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 02, (తెలంగాణ పత్రిక): ఈ మధ్యన రోజు రోజుకు దొంగలు రెచ్చిపోతున్నారు. తాళం వేసి ఉన్న ఇండ్లను లక్ష్యంగా చేసుకొని దొంగతనాలు పగలు రాత్రి తేడా లేకుండా రెచ్చిపోయి చేస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన ముఠాలు, అలాగే స్థానికంగా నేరచరిత్ర కలిగిన వ్యక్తులు చోరీలకు పాల్పడుతున్నారు. తాజాగా గజ్వేల్ పట్టణంలోని సంగాపూర్ రోడ్డులో తాళం వేసిన ఇంటి తాళాలు పగలగొట్టి ఆరు తులాల బంగారు ఆభరణాలతో పాటు 65 వేయిల రూపాయల నగదును దొంగలు దోచుకెళ్లారు. ఈ దొంగతనానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. గజ్వేల్ పట్టణంలోని సంగాపూర్ రోడ్డులో నివాసం ఉంటున్న రఘుపతి మూడు రోజుల క్రితం కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్ వెళ్లారు. శుక్రవారం తిరిగి ఇంటికి వచ్చి చూడగా ఇంట్లో దొంగతనం జరిగినట్లు గుర్తించాడు. ఇంటి తాళాలు పగలగొట్టి ఉన్నాయని ఇంట్లో నుంచి ఆరు తులాల బంగారు ఆభరణాలతో పాటు 65 వేయిల రూపాయల నగదును అపహరించుకపోయినట్లు ఆయన తెలిపారు. వెంటనే గజ్వేల్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో రంగంలోకి దిగిన పోలీసులు క్లూస్ టీంతో ఆధారాలు సేకరిస్తున్నారు. దొంగల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు గజ్వేల్ సిఐ సైదా స్థానిక విలేకరులతో వెల్లడించారు.

# చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం

**- సన్నరకం వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్.**
**- రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి.**
**- భూషణ్ రావు పేట,కథలపూర్, సిరికొండ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.**



కోరుట్ల తెలంగాణ పత్రిక, నవంబర్ 2.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని, రైతును రాజు చేయాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి సంకల్పమని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు.శనివారం ఫ్యాక్స్,ఐకెపి ఆధ్వర్యంలో కథలపూర్ మండల కేంద్రంలో, భూషణ్ రావు పేట,సిరికొండ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ దళారీ వ్యవస్థకు స్వస్తి పలికి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు.. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కొనుగోలు కేంద్రాల నిర్వహణను మహిళా సంఘాలకు అప్పజెప్పడం జరిగిందని పేర్కొన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులకు ఉచిత విద్యుత్ పంపిణీ ఫైల్ పై తొలి సంతకం చేయడం జరిగిందన్నారు..క్షేత్ర స్థాయిలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. రైతులకు మేలు కలిగే కార్యక్రమాలు రాబోయే రోజుల్లో చేపడుతామని అన్నారు. రైతు భరోసా త్వరలోనే ఇస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటన చేశారని గుర్తు చేశారు. రుణమాఫీ లో భాగంగా సుమారు 18 వేల కోట్ల రూపాయలను 22 లక్షల మంది ఖాతాల్లోకి జమ చేశామని తెలిపారు. సాంకేతిక సమస్య వల్ల కొందరు రైతుల ఖాతాల్లో జమ కాలేదని, అవి జమ చేయడానికి వ్యవసాయ శాఖ, బ్యాంకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు..రైతుల సంక్షేమం కోసం ఆనాడు రాజశేఖర్ రెడ్డి అహర్నిశలు శ్రమించేవాడని, అదే స్ఫూర్తితో ప్రస్తుతం రేవంత్ రెడ్డి, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వ పరంగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు..కథలాపూర్ మండల కేంద్రంలో 220 %ఎజ% సబ్ స్టేషన్ మంజూరు అయ్యిందని అలాగే సిరికొండ గ్రామంలో 33/11 %ఖజ% సబ్ స్టేషన్ మంజూరు అయ్యింది ని పేర్కొన్నారు..కథలపూర్, మేడిపల్లి, బీమారం మండలాల వరదప్రదాయని కలికోట సూరమ్మ చెరువు ద్వారా 43 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామని తెలిపారు.. కలికోట సూరమ్మ చెరువు కుడి ఎడమ కాలువలకు నిర్మాణానికి భూ సేకరణ నిమిత్తం నోటిఫికేషన్ త్వరలోనే మంజూరు చేయడం జరుగుతుందని రైతులందరూ సహకరించాలని పేర్కొన్నారు..17 శాతం తేమ వచ్చాక ధాన్యం తూకం వేయడం జరుగుతుందని, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని రకాల ఏర్పాట్లు చేయడం జరుగుతుందిని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు..

# జిపి కార్మికుల పై అధికారులు వేధింపులు మానుకోవాలి



## - సీఐటీయూ డిమాండ్.

తెలంగాణ పత్రిక కోటగిరి నవంబర్2.కోటగిరి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులపై అధికారులు వేధింపులు మానుకోవాలని, అవసర నిమిత్తం రెండు రోజులు విధులకు రాలేకపోతే వేతనంలో కోతలు పెట్టడం సరికాదని అధికారులు పద్ధతి మార్చుకోవాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నన్నేసాబ్ అన్నారు. శనివారం కోటగిరిలో గ్రామపంచాయతీ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించి, నెలకు 26 వేల వేతనం ఇవ్వాలని, పీఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. అధికారుల వేధింపులు మానుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, ఈనెల 6న నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ (ఎన్ టీఆర్ చౌరస్తా) వద్ద ఒక రోజు నిరాహార దీక్ష చేపట్టనున్నామని తెలిపారు. మండలంలోని గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికులందరూ సకాలంలో పాల్గొని, నిరాహార దీక్షను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆనంద్, పోశెట్టి, సాయిలు, బ్రహ్మం, లక్ష్మి, గంగవ్వ, సాయవ్వ తదితరులు పాల్గొన్నారు

# బీసీ కుల గణన సమావేశానికి బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు



చేర్యాల, నవంబర్ 02, (తెలంగాణ పత్రిక): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీ కుల గణన సమావేశం శనివారం జనగామ జిల్లా కేంద్రంలో జరిగింది. ఈ సమావేశానికి చేర్యాల నుండి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డిని వారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుర్మా ఆగం రెడ్డి, మంచాల చిరంజీవులు, దాసరి శ్రీకాంత్, ఆడెపు నరేందర్, శ్రీనివాస్ గౌడ్, జవహరుద్దీన్, అంబటి అంజయ్య గౌడ్ తదితరులున్నారు.

# తెలంగాణ ప్రజలను మరోసారి మోసం చేసేందుకు కేటీఆర్ డ్రామాలు

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు సారిక శ్రీనివాసరెడ్డి**



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 02, (తెలంగాణ పత్రిక):తెలంగాణ ప్రజలను మరో సారి మోసం చేసేందుకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మళ్ళీ డ్రామాలు మొదలు పెట్టారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఊడేం సారిక శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్రమంతా పాదయాత్ర చేస్తానని ఆయన చెబుతుంటే దేనికో అర్థం కావడం లేదని ఆమె అన్నారు. ప్రజ్ఞాపూర్ లో శనివారం విలేకరుల సమావేశంలో సారిక శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హరీష్ రావును ప్రతిపక్ష నేతగా చేయాలనుకుంటున్న ఆలోచన పసిగట్టిన కేటీఆర్ కేసీఆర్ దగ్గర మార్పులు కొట్టేయడానికి పాదయాత్ర చేస్తారా.!? లేక సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో నిరుద్యోగులు మహిళలకు పెద్దపీట వేస్తున్నారని చాటింపు వేయడానికి పాదయాత్ర చేస్తారా.!? కేటీఆర్ సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. పాదయాత్ర మాట అటు ఉంచి ముందు కేసీఆర్ ఫామ్ హౌస్ నుంచి బయటకు రావాలని ఆమె అన్నారు. కేటీఆర్ కు పాదయాత్ర చేసే నైతిక అర్హత లేదని స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఊడేం సారిక శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చింది మీరు కాదా.!? గాడి తప్పిన ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి పరుస్తూ ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న సీఎం రేవంత్ రెడ్డిపై అక్కసుతో దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. పదేళ్ల అధికారంలో ఉండి గజ్వేల్ నియోజకవర్గంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారా, దళితులకు మూడెకరాల భూమి పంపిణీ చేశారా అని ఆమె ప్రశ్నించారు. అభివృద్ధి పనులలో అవినీతికి పాల్పడితే జైలుకు పంపిస్తా అన్న కేసీఆర్ ఆయన హయాంలో గజ్వేల్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనులలో జరిగిన అవినీతిలో ఎంతమందిని జైలుకు పంపించారో చెప్పాలని నిలదీశారు. కేవలం కాంట్రాక్టర్ల కమిషన్లతో నాయకుల జేబులు నింపారు తప్ప ప్రజలకు ఆయన చేసింది ఏమీ లేదని అధికారకం కోల్పోయాక అసహనంతో బిఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారని ఆమె ఘాటుగా విమర్శించారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ అగ్రనాయకులు రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధికి అడ్డుపడకుండా నిర్మాణాత్మకమైన ప్రతిపక్షంగా వ్యవహరించాలని సారిక శ్రీనివాస్ రెడ్డి హితవు పలికారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**-రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**
**-ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన ఇంటర్మీడియట్ గోడౌన్ లను గుర్తించాలి**
**-రైస్ మిల్లుల వద్ద తాలు పేరుతో ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదు**
**-ధాన్యం కొనుగోళ్ల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్**





కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 2. తెలంగాణ పత్రికజిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా, ధాన్యం కొనుగోళ్లపై తీసుకోవాల్సిన చర్యల గురించి పౌర సరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహన్ అధికారులకు సూచించారు.మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు. జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు. దొడ్డు రకం ధాన్యం సన్న రకం కోనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని అన్నారు. జిల్లాలో రైస్ మిల్లర్ల వద్ద తాలు పేరుతో ఎటువంటి ధాన్యం కోతలు చేయవద్దని, కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాత కొనుగోలు చేయాలని, రైతులకు ఎటువంటి నష్టం రావడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి సూచించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లతో సమావేశాలునిర్వహించాలని, ప్రభుత్వ ఉత్తర్వులు 27 పై చర్చించాలని, రైస్ మిల్లర్లచే బ్యాంక్ గ్యారంటీ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయవచ్చని అన్నారు.రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్రపరిచేందుకు అవసరమైన మేర ఇంటర్మీడియట్ గోడౌన్ సన్నద్ధం చేయాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా బార్డర్ల వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లాలో 423 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంతో పాటు ధాన్యం కొనుగోళ్ళ ప్రారంభించడం జరుగుతున్నాయని తెలిపారు. కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. అవసరమైన గోదాం లను గుర్తించడం జరిగిందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, ఇన్చార్జి పౌరసరఫరాల అధికారి నరసింహారావు, జిల్లా సహకార అధికారి రాం మోహన్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జిల్లా మార్కెటింగ్ అధికారిని రమ్య, తదితరులు పాల్గొన్నారు.

# బహుజన వర్తమానం గొప్ప పుస్తకం బహుమానం

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 02 వర్తమాన బహుజన శ్రామిక రాజకీయ అవగాహనతో రచయిత దండి వెంకట్ ఇటీవల రాసిన "బహుజన వర్తమానం" పుస్తకం ముంబై నుంచి విచ్చేసిన ఆలిండియా అంబేడ్కర్ సంఘం నాయకులైన మూలనివాసి మాలజీ ఆయన టీంకు అందజేశారు.స్పష్టమైన మార్క్సిజం అంబేద్కరిజం సైద్ధాంతిక పునాదిగా రాజకీయ అవగాహనతో సామాజిక విప్లవకవి రచయితగా తెలంగాణలో దండి వెంకట్ తనదైన ముద్ర వేసుకున్న విషయం తెలిసిందే.ప్రజల ఆర్థిక రాజకీయ సామాజిక సాంస్కృతిక అంశాలను పలు సందర్భాలలో సోషల్ మీడియాలో రాసిన వ్యాసాల సంకలనమే ఈ పుస్తకమని మూలనివాసి ఈ సందర్భంగా పేర్కొన్నారు.బహుజన లెఫ్ట్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ రాసిన పుస్తకాన్ని శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పార్టీ జిల్లా ఆఫీస్లో ఆయన అందజేశారు.ఈ సందర్భంగా మాలజీ మాట్లాడుతూ వెంకట్ ఒక అత్యంత శ్రమ దోపిడికి గురిచేయబడ్డా సాధారణ బిసి (ఎ) వడ్డెర కుటుంబంలో జన్మించిన ఆయన గత 37ఏండ్లుగా కమ్యూనిస్టు ఉద్యమం ద్వారా మార్క్సిజాన్ని, అంబేద్కరిజాన్ని అధ్యయనం చేయడం వల్ల స్పష్టమైన బహుజన శ్రామిక దృక్పథం కల్గిన రియల్ కమ్యూనిస్టుగా ఎదిగారని కొనియాడారు. మరోవైపు కులవర్గ సైద్ధాంతిక అవగాహనకు లోబడి బహుజనుల స్థితిగతులను వస్తువుగా చేసుకోని ఇప్పటి వరకు అక్షర దండి యాత్ర, ధిక్కారం, అసుర పునర్నవం లాంటి కవితా సంకలనాలు ఉన్నాయన్నారు.అయితే నిరంతరం స్టడి చేస్తూ కులవర్గ దోపిడి వ్యవస్థ మార్పుకు మరిన్ని రచనలు చేయాలని మాలజీ అభిలాషించారు.ఈ భేటీలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఇత్వార్ పేట్ లింగన్న, కేశ్ పల్లి రవి, విజయ్ సాలుంకే, రాజేందర్ ఉన్నారు.



# 2025-26 సంవత్సరానికి గాను ఉపాధి హామీ పనుల కొరకు ప్రణాళిక

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్, 02) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రం లో ఈరోజు ఉపాధి హామీ పనుల ప్రణాళిక 2025-26 ఆర్థిక సం నకు గాను పనులను గుర్తింపునకు గాను గ్రామసభ లో బోయినిపల్లి గ్రామం లో శ్రీయుత ఎంపీడీఓ ( స్పెషల్ ఆఫీసర్ ) జయశీల హాజరు అయి, 14300 పనిదినాలు లక్ష్యం కొరకు 76.40 లక్షల విలువ గల పనులను గుర్తించుటకు మరియు వివిధ రకాల సుస్థిర పనులను చేయుటకు ప్రణాళిక ఉండాలని తెలిపారు,ఈ కార్యక్రమం లో,ఏపీఓ.సబిత, పిఎస్. రాజశేఖర్, టిఏ.మహేష్ ఎఫ్ ఏ.మహేందర్, గ్రామ ఈజిఎస్ లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ విప్ ని కలిసిన మోతె రాజిరెడ్డి

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక నవంబర్ 02: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన టి,ఎన్,ఎస్,ఎఫ్ మాజీ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షుడు మోతె రాజిరెడ్డి.ఈ సందర్భంగా మోతె రాజిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య సమస్యలపై చర్చినట్లు,ప్రభుత్వ పాఠశాలల్లో,గురుకులాల్లో మౌళిక వసతులు కల్పించాలని,ఫీజు రియంబర్స్మెంట్ పూర్తి స్థాయిలో విడుదల చేయాలని కోరారు.ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పందిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు అని రాజిరెడ్డి తెలిపారు.ఆయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరే మల్లేశం వున్నారు



# తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా జిల్లా దీపారాణి

కోరుట్ల , తెలంగాణ పత్రిక నవంబర్ 02 :జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన జిల్లా దీపారాణి ని తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్ శనివారం నియమాక ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జిల్లా దీపారాణీ మాట్లాడుతూ.. పద్మశాలి మహిళల సంక్షేమానికి , చేనేత పరిశ్రమ పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.తన నియామకానికి సహకరించిన పద్మశాలీ నాయకులు వాసం భూమానందం , రుద్ర శ్రీనివాస్, గుంటుక ప్రసాద్ తో పాటు రాష్ట్ర , జిల్లా , పట్టణ , మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



# మార్కాండేయ గుడికి రాతి ధ్వజ స్థంభం బహుకరణ

**- రూ,1,25,000 ఇచ్చిన రియల్టర్ గజ్జెల శంకర్ రెడ్డి.**

హుజూర్ నగర్ రూరల్/ మేళ్ళ చెరువు/ నవంబర్ 2( తెలంగాణ పత్రిక): సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో శ్రీ ఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవస్థానము నందు నూతనముగా నిర్మిస్తున్న మార్కండేయ సహిత బద్రావతి భావన రుషి దేవాలయమునకు 1,25,000/ విలువచేసే రాతి ధ్వజ స్తంభాన్ని మేళ్లచెరువు వాసి జి.యస్.ఆర్ రియాల్టర్ గజ్జెల శంకర్ రెడ్డి ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా దాత గజ్జెల శంకర్ రెడ్డి మాట్లాడుతూ.. దేవాలయమునకు రాతి ధ్వజ స్తంభాన్ని ఇవ్వటంలో తనకు ఎంతో సంతోషంగా ఉన్నదని, పద్మశాలీలు అందరూ ఇలాగే ఐక్యతగా ఉండి అందరితో పనులు చేయించుకోవాలని నవంబర్ 18 వ తారీకున జరిగే దేవాలయ ప్రతిష్ట, కీర్తిధ్వజ ప్రతిష్ట,విగ్రహ ప్రతిష్టలన్నీ పద్మశాలీలందరూ ఐక్యతతో,సంతోషంతో, భక్తి భావంతో జరుపుకోవాలని, పద్మశాలీలకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా పద్మశాలీయులందరూ గజ్జల శంకర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు



చేయాలని గజ్జల శంకర్ రెడ్డి ని పద్మశాలీలు కొనియాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ సామిలేటి రంగారావు,మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు మిట్టకోలు సాయికుమార్,గ్రామ అధ్యక్షులు అవ్వారు రాజు, పద్మశాలి కుల బాంధవులు ఎలమంద, రమేష్ ,వీరలింగం, శ్రీను, గణేష్, శివ, మధు, చందు, నరసింహారావు, నరేష్, వెంకట్, సురేష్, శ్రీనివాస్, అంజి ,తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్,గంజాయి,మత్తు పదార్థాల నివారణ పై సాంస్కృతిక సారదుల కళా ప్రదర్శన

బోయినిపల్లి , తెలంగాణ పత్రిక నవంబర్ 02 రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో బోయినిపల్లి మండలం మల్లాపూర్ గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు కళా బృందం కళాప్రదర్శనఇచ్చారు.డ్రగ్స్,గంజాయి, మత్తు పదార్థాలకు యువకులు బానిస కావద్దని,మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితాలు నాశనం అవుతాయని,మరియు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ ల ను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పాట,మాట ద్వారా చక్కని కళా ప్రదర్శన ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరు కూడా గ్రామపంచాయతీ సిబ్బందికి తడి పొడి చెత్తను వేరువేరు చేసి గ్రామపంచా సిబ్బందికి అందించాలని అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత సీజనల్ వ్యాధులపై చక్కని పాటలు పాడి ప్రజలను చైతన్య పరిచారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తగా ఉండాలని , తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనంపై గ్రామ ప్రజలకు



పాటల ద్వారా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి వేములవాడ టీం లీడర్ పొత్తూరి రాజు. కళాకారులు గడ్డం దేవయ్య పూదూరు సంజీవ్ అంతర్పుల ఝాన్సీ లావణ్య కిన్నర శ్రీలత అనుముల శిరీష మరియు మల్లాపూర్ గ్రామ కార్యదర్శి కె.మహేందర్ రెడ్డి , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కొత్తపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

తెలంగాణ పత్రిక కోటగిరి నవంబర్2. కోటగిరి మండలంలోని కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం సంఘ కార్యదర్శి కమలేష్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యాన్ని విక్రయించాలని రైతులకు కోరారు. ప్రవేట్ వ్యక్తుల మాటలు నమ్మి రైతులు ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సిబ్బంది సైదయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# దానాలన్నింటిలో కెల్లా అన్నదానం మిన్న

**- నిరుపేద కుటుంబాలకు ఆత్మబంధు చేయూత**

**- బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్- బుసిరెడ్డి పాండురంగారెడ్డి**

తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 02:నిరుపేదలకు నేనున్నానంటూ భరోసా కల్పించడం... అండగా వుంటా-అన్ని విధాలా ఆదుకుంటా అంటూ.... అంత్యక్రియలు అనంతరం ఆత్మబంధు(భోజనాలు) నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రధాత బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని పలు మండలాల పరిధిలో గల గ్రామాల్లో నివసించే కమ్మపాటి నర్సయ్య, పెద్దవూర మండలం, శిరసనగండ్ల గ్రామం.సకినాల గోపయ్య త్రిపురారం మండలం,బాబుసాయిపేట గ్రామం.వారు స్వర్గస్తులు అయ్యినారని మాకు తెలియగానే ఆ కుటుంబాలకి అండగా బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆత్మబంధు కార్యక్రమంలో భాగంగా గురువారం ఒక్కొక్క కుటుంబానికి 100 భోజనాలు చొప్పున పంపించడం.ఆర్థికంగా ఇబ్బందివున్న నిరుపేద కుటుంబాలకి మన ఆత్మబంధు ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుందని బుసిరెడ్డి పాండురంగారెడ్డి పిలుపునిచ్చారు.సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 9581742356 కు సంప్రదించవలసినదిగా కోరడమైనది.బుసిరెడ్డి



పాండురంగారెడ్డి మాట్లాడుతూ అన్నదానం కోటిగోవుల దాన ఫలితంతో సమానమైనది.దానాలన్నింటిలో కెల్లా అన్నదానం మిన్న మనిషిని పూర్తిగా సంతృప్తి పరిచేది ఒక్క అన్నదానం మాత్రమే.భగవంతుడు ఇచ్చిన సంపదలో మనిషి బ్రతికివున్నన్ని రోజులు అహంబ్రహ్మాస్మి భావనతో నాలో దైవత్వాన్ని అలవరుచుకొని దానధర్మాలు చేస్తున్నాను అని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ అన్నారు.నలుగురిని ఆదరిద్దాం అనే సదుద్దేశంతో ఈ ఆత్మబంధు కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి: కలెక్టర్

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 02 వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ధాన్యం సేకరణ కేంద్రాల్లో కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు.శనివారం ఇందల్వాయి మండలంలోనిధర్పల్లి,ఎల్లారెడ్డి పల్లిలో సహకార సంఘాలఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సందర్శించారు.సెంటర్లల్లో సమస్యలపై రైతులతో మాట్లాడారు.ఖరీఫ్సీజన్లో లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరించాలన్నారు.రైతులు ధాన్యం తెస్తే వెంటనే తూకం వేసి లారీల్లో లోడ్ చేయించి రైస్ మిల్లులకు పంపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.గన్నీబ్యాగుల కొరత లేదన్నారు.ఆయన వెంట అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్, ఐడీసీఎంఎస్ ఛైర్మన్ తారాచంద్, డీఎస్వో అరవింద్ రెడ్డి,సివిల్ సప్లయిస్ డీఎం అంబదాస్



రాజేశ్వర్,డీసీవో శ్రీనివాస్ తదితరులున్నారు.

# విద్యార్థులు హెచ్ఐవి పైన అవగాహన పెంచుకోవాలి

**-అదనపు జిల్లా కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 2. తెలంగాణ పత్రికజిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖలోని ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో యూత్ ఫెస్ట్ లో భాగంగా పాఠశాల విద్యార్థులకు, మరియు కళాశాల విద్యార్థులకు హెచ్ఐవి/టీబీ, రక్తదానం పైన జిల్లా స్థాయి రెడ్ రన్, క్విజ్ పోటీలు డ్రామా మరియు రీల్స్" పోటీలను నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ప్రతివిభాగం నుండి మొదటి ప్రైజ్ (1000 రూపాయలు క్యాష్ ప్రైజ్, ద్వితీయ స్థానం (750 రూపాయలు క్యాష్ ప్రైజ్, అలాగే తృతీయ స్థానం (500క్యాష్ ప్రైజ్ లు ను శనివారం అదనపు జిల్లా కలెక్టర్ ఎల్వీ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీద విద్యార్థులకు ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ ప్రోగ్రాం అధికారి డా,రాధిక డిపిఎం సుధాకర్ , డి ఏ ఏ మహేష్ అలాగే సౌత్ క్యాంపస్ ప్రొఫెసర్ అంజయ్య ,విద్యార్థులు, ప్రభుత్వ డిగ్రీ



కళాశాల విద్యార్థులు , ఎస్ ఆర్ కె డిగ్రీ కళాశాల మరియు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు టీచర్లు లెక్చరర్స్ పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తూకం పక్కాగా వేయాలని

**- ధాన్యంలో చెత్త లేకుండా ప్యాడీ క్లీన్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 2. తెలంగాణ పత్రికశనివారం రోజున రామారెడ్డి మండలం పోసాని పేట్ గ్రామంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం ను శుభ్ర పరచాలని(ప్యాడీ క్లీన్) మానిటరింగ్ అధికారిని ఆదేశించారు. అలాగే 40 కిలోల 600 గ్రాముల ధాన్యం బస్తాలో నింపి పక్కాగా తూకం వేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. వర్షాల వలన ధాన్యం తడిసి పోకుండా కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్ సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి రాం



మోహన్, మానిటరింగ్ అధికారి యు. సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక ఆర్థిక సర్వే పరిశీలించిన ఆర్డిఓ...

నూతనకల్,నవంబర్ 2 (తెలంగాణ పత్రిక) రాజస్వ మండల అధికారి సూర్యాపేట శ్రీ వేణు మాధవరావు తహసీల్దార్ శ్రీనివాసరావు కలిసి మండలంలోని సామాజిక ఆర్థిక సర్వే ఎర్ర పహాడ్ మరియు నూతనకల్ గ్రామాలలో పరిశీలించినారు.మరియు వేగవంతముగా పారదర్శకతతో హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పూర్తి చేయుటకు ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్లను ఆదేశించినారు. అదేవిధంగా ఎర్ర పహాడ్ లోని ధాన్య కొనుగోలు కేంద్రము పరిశీలించి రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ధాన్యమును కొనుగోలు చేయుటకు, ధాన్యము కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయుటకు టార్పాలిన్ మరియు గన్ని బ్యాగులను సరిపడా ఉండాలని ఆదేశించినారు.



# సధర్ ఉత్సవాలలో పాల్గొన్న తెలంగాణ స్పీకర్...

శేరిలింగంపల్లి నియోజకవర్గం, నవంబర్ 02, తెలంగాణ పత్రిక,దీపావళి పర్వదిన సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ గంగారం విలేజ్ , అన్నపూర్ణ ఎన్క్లేవ్ కాలనీలో పొట్లచెరువు ఉదయ్ ఆధ్వర్యంలో , జరిగిన సధర్ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఇ సందర్భంగా ముఖ్య అతిదులుగా విచేసిన బిగ్‌బాస్ ఫేమ్ సోహైల్ , బలగం హీరో ప్రియదర్శిని , తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శేరిలింగంపల్లి ఎంఎల్ఏ ఆరెకపుడీ గాంధీ , జగదీశ్వర్ గౌడ్ ,ఎంబీసి చైర్మన్ జైపాల్ బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ చందనగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, రాగం నాగేందర్ యాదవ్ మిర్యాల రాఘవరావ్,గంగిరెడ్డి రవీందర్ రెడ్డి,మరియు కాలని



వాసులు పి వెంకట్రాజ్ పీ దినేష్ పి దిలీప్ పీ వినీత్ పీ విశాల్ జి మహేందర్ సాయి తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు పాడై 2నెలలు- అడ్రస్ లేని ఆర్- బి..

**- మరమ్మతు కు నోచుకోని జన ప్రయాణ రహదారి..**

**- ఆందోళన కరంగా ఇనుగుర్తి-చిన్న ముప్పారం రోడ్డు..**



( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి నవంబర్ 2: రెండు మాసాల క్రితం భారీగా కురిసిన వర్షాల మూలంగా మండల కేంద్రం ఇనుగుర్తి నుంచి చిన్న ముప్పారం వెళ్లే ఆర్ అండ్ బి బిటి రోడ్డు వరద నీటికి ధ్వంసమయింది. బంధం ఏరియాలో రోడ్ వరద కోతకు గురై సుమారు 100 మీటర్ల పొడవు దెబ్బతింది. నరసరం దాటిన తర్వాత సైతం చిన్న ముప్పారం వైపు వెళ్లే రోడ్డు ఇదే తరహాలో దామేజయింది.యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాల్సిన ఆర్ అండ్ బి శాఖ అడ్రస్ లేదు.రెండు నెలలుగా రాకపోకలు చేస్తున్న ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. సంబంధిత ఆర్ అండ్ బి శాఖ ఇప్పటివరకు రహదారి మరమ్మతులు చేపట్టలేదు.ట్రాక్టర్లు,ఫారెస్ట్ లోని జామాయిల్ కర్ర కోసం వెళ్లే భారీ వాహనాలైన లారీలు రాకపోకలు చేయడంతో దెబ్బతిన్న రహదారి మరింత పగుళ్లకు లోనవుతోంది.దీంతో ఆ రూట్ లో వెళ్లే వాహనదారులు, బాటసారులు ధ్వంసమైన రోడ్డు వద్ద ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నప్పటికీ సంబంధిత శాఖ రోడ్డు రిపేర్ పనులు చేపట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడం ప్రజల సహనాన్ని పరీక్షించడమే అవుతోంది.ఇప్పటికైనా రోడ్డుకు మరమ్మతులు చేసి రాకపోకలకు ఆటంకం కలగకుండా చూడాలని సంబంధిత అధికారులను ప్రజలు కోరుతున్నారు.

# డైట్ ఛార్జీల పెంపుపై గొల్లపల్లి గురుకులంలో సంబరాలు

**- విద్యార్థులతో కేక్ కట్ చేయించిన ప్రిన్సిపల్**



గొల్లపల్లి మండలం , నవంబర్ 2 (తెలంగాణ పత్రిక) రాష్ట్ర సర్కారు ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుల డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచడంతో గొల్లపల్లి లోని మహాత్మా జ్యోతి బాపూలే బాలికల గురుకుల పాఠశాలలో సంబరాలు జరుపుకొన్నారు. పాఠశాల ఆవరణలోనే ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చెరుకు సుస్మిత విద్యార్థులతో కేక్ కట్ చేయించి సంబరాలను జరుపుకొన్నారు. ఈ సందర్భంగా డి.సి.వో, ప్రిన్సిపాల్ చెరుకు సుస్మిత మాట్లాడుతూ నిరుపేద విద్యార్థిని, విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనం అందించాలని డైట్, కాస్మోటిక్ ఛార్జీలను పెంచారన్నారు. అలాగే ఈ నిధులు పక్కదారి పట్టకుండా ఉండేందుకు గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లించే ఏర్పాట్లు చేయడం విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతోందన్నారు. ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో ఈ సారి 40శాతం డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచడంతో రాష్ట్రంలోని 7 లక్షల 65వేల 705 మంది విద్యార్థులకు న్యాయం జరుగుతుందని అన్నారు. డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశంలతో పాటు పలు శాఖల కార్యదర్శులకు విద్యార్థుల పక్షాన ప్రిన్సిపాల్ చెరుకు సుస్మిత కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో అ పాఠశాల టీచర్లు, సిబ్బంది, విద్యార్థినులు ఉన్నారు.

# పేద విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం అభినందనీయం

**- సిద్దిపేట జిల్లా విద్యాశాఖాధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి**



నంగునూరు, నవంబర్ 2 (తెలంగాణ పత్రిక):ప్రభుత్వ పాఠశాలల్లోని పేద విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు గోకులాశ్రమం నిర్వాహకులు ముందుకు రావడం అభినందనీయమని జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం సిద్దిపేట అర్బన్ మండలం వెల్కటూరులోని గోకులాశ్రమం ద్వారా నంగునూరు మండలంలోని మగ్దుంపూర్, ప్రాథమిక, ఉన్నత పాఠశాలలతో పాటు ముండ్రాయిలోని ప్రాథమికోన్నత పాఠశాల, సిద్దిపేట అర్బన్ మండలంలోని వెల్కటూరు ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, బక్రిచెప్యాల ఉన్నత పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమాన్ని డిఈఓ శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. గోకులాశ్రమం వ్యవస్థాపకులు మధుసూదన రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో డి ఈ ఓ మాట్లాడుతూ పేద విద్యార్థులకు బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని అందించాలని సంకల్పంతో గోకులాశ్రమం నిర్వాహకులు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని తన చేతుల మీదుగా ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. మంచి ఉద్దేశంతో ప్రారంభిస్తున్న ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ తరపున అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. మగ్దుంపూర్, వెల్కటూరులోని పాఠశాలల విద్యార్థులకు బోధన అభ్యసన సామాగ్రి, నోటు పుస్తకాలు, దుస్తులు అందించి ఇప్పటికే విద్యార్థులకు గోకులాశ్రమం అనేక విధాల సహకారం అందిస్తోందని తెలిపారు. గోగులాశ్రమం నిర్వాహకులు సరళా మాత మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే చాలామంది పేద విద్యార్థులకు సరైన పౌష్టికాహారం ఇంతక మానసికంగా, శారీరకంగా బలహీనంగా ఉంటున్నారని చెప్పారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ముందుగా గోకులాశ్రమం ఉన్న వెల్కటూర్, సిద్దాశ్రమం ఉన్న మగ్దుంపూర్ లోని ప్రాథమిక పాఠశాలలతో పాటు, ముండ్రాయి ప్రాథమికోన్నత పాఠశాల, బక్రి చెప్యాల ఉన్నత పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహారం వారంలో రెండు రోజులపాటు అందివ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం అయితే ప్రతిరోజు అందివ్వడంతో పాటు, మరిన్ని పాఠశాలల విద్యార్థులకు అందించేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు తగిరెడ్డి దేశి రెడ్డి, రాజ ప్రభాకర్ రెడ్డి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు దాసరి సుధాకర్, ముండ్రాతి రమేష్, దారం నాగేందర్ రెడ్డి, విజయ్ కుమార్, ప్రధానోపాధ్యాయులు ప్రశాంతి, పాకాల రాజయ్య, బండారి ప్రసాదరెడ్డి, ఆశ్రమ ప్రతినిధులు శ్రీరామ్ కుమార్, వెంకట జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి కుటుంబ సర్వేకు అన్ని విధాలుగా సన్నద్ధం: కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 02 రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల ఆర్థిక,సామాజిక, రాజకీయ,విద్య,ఉపాధి,కుల వివరాల సేకరణకై ఈ నెల 06 నుండి చేపట్టనున్న ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ కోసం అధికారులను, క్షేత్రస్థాయి సిబ్బందిని అన్ని విధాలుగా సన్నద్ధం చేశామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. ఇంటింటి సర్వే ఏర్పాట్లపై శనివారం రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు.నిర్ణీత కాలవ్యవధిలోపు ఇళ్ల జాబితా (హౌజ్ లిస్టింగ్) రూపకల్పన ప్రక్రియను పూర్తి చేసి ఎన్యూమరేషన్ బ్లాక్ లను పక్కాగా గుర్తించాలన్నారు. తదనుగుణంగా పూర్తిస్థాయిలో ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను సర్వేలో భాగస్వాములు చేయాలని, ఏకకాలంలో సర్వే, డేటా ఎంట్రీ సమాంతరంగా జరిగేలా చొరవ చూపాలన్నారు.కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ...ఏ ఒక్క నివాస గృహం సైతం తప్పిపోకుండా పకడ్బందీగా సర్వే నిర్వహించేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని అన్నారు. ప్రైమరీ పాఠశాలల ఉపాధ్యాయులు మధ్యాహ్నం ఒంటి గంట అనంతరం సర్వే నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. సర్వే సందర్భంగా సేకరించిన ఆయా కుటుంబాల స్థితిగతులకు సంబంధించిన వివరాలను వెంటవెంటనే ఆన్లైన్లో నిక్షిప్తం చేసేలా సరిపడా సంఖ్యలో డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించడం జరిగిందన్నారు.

# కబ్జాకోరల్లో మల్లికార్జున స్వామి భూములు



కొమురవెల్లి, నవంబర్ 02, (తెలంగాణ పత్రిక):కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం పరిధిలోని దేవాదాయ భూములలో అక్రమంగా వెలిసిన నిర్మాణాలను భారతీయ జనతా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించి శ్రీ కొమురవెల్లి మల్లికార్జున దేవస్థాన ఏఈఓ బుద్ది శ్రీనివాస్, కొమురవెల్లి తహసిల్దార్ లక్ష్మీనారాయణలకు శనివారం వినతి పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బూర్గోజు నాగరాజు స్వయంగా అక్రమ నిర్మాణాలను పరిశీలించి మాట్లాడుతూ దేవాలయ భూములలో అక్రమంగా కొందరు అధికార పార్టీ నాయకుల అండతో కొమరవెల్లి మల్లన్న భూములను కబ్జాలకు పాల్పడుతూ కిరాయిలు వసూలు చేస్తూ అధికారులను ప్రలోభాలకు గురిచేస్తూ మల్లన్న ఆలయ భూములను అన్యాక్రాంతం చేస్తున్నారని ఆరోపించారు. ఆలయ అధికారులు మల్లన్న భూములను కాపాడకపోతే త్వరలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఓబీసీ గీత సెల్ కన్వీనర్ ఘనబోయిన శ్రీనివాస్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కనకయ్య, మండల ఉపాధ్యక్షులు జనగామ తిరుపతి గౌడ్, యువ మోర్చా మండల అధ్యక్షుడు సానాది కర్ణాకర్, దళిత మోర్చా మండల అధ్యక్షుడు బచ్చలి రాజు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు తడకపల్లి కనకయ్య, యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి సరేళ్ల నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోండి

**- మంద అనిల్ కుమార్, ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు**



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక నవంబర్ 02:కరీంనగర్ ,ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రులు తమ పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమంలో ఓటరుగా నమోదు చేసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మంద అనిల్ కుమార్ సూచించారు. 2021 నవంబర్ వరకు డిగ్రీ పూర్తి చేసిన ప్రతి వారు ఎమ్మెల్సీ ఓటు వేయుటకు అర్హులని అందుకుగాను ప్రతి ఒక్కరు తమ ఓటు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఓటర్ నమోదు చేసుకోవడానికి చివరి తేదీ ఈనెల నవంబర్ 6 చివరి తేదీ కనుక ఈలోగా తమ ఫామ్ 18 ద్వారా తమ ఓటు హక్కును నమోదు చేసుకొని ఉండాలని కోరారు. అందుకను డిగ్రీ సర్టిఫికెట్ మేమో, ఓటర్ కార్డ్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్ కార్డు ఎంటర్ చేసుకొని దాని యొక్క జిరాక్స్ కాపీని స్థానిక ఎమ్మార్వో, ఆర్డీవో ఆ కార్యాలయాల్లో అందజేయాలని సూచించారు. తద్వారా ప్రభుత్వానికి గ్రాడ్యుయేట్ పట్టభద్రుల వాణిని వినిపించ దానికి సరైన వ్యక్తిని ఎన్నుకోవడానికి అవకాశం కలుగుతుందని తెలిపారు.

# పురాణే (పౌదయ్యా) మఠం నుండి శ్రీక్షేత్ర కపిలధార్ మన్మథ్ స్వామి పాదయాత్ర ప్రారంభం

**- 15వ మహా పాదయాత్ర ప్రారంభం**

**- బోధన్ నియోజకవర్గం**



ప్రతి నిధి నవంబర్ 02 (తెలంగాణ పత్రిక )శ్రీక్షేత్ర కపిలధార్ పుణ్యక్షేత్ర మన్మథ్ స్వామి దివ్య జిత్త స్మారక దర్శనం కొరకు నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణ వీరశైవ జంగమ లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో, సుంకిని సిద్దేశ్వర మహారాజ్ మల్లికార్జున్ అప్పు, సంతోష్ మహారాజ్ సౌజన్యంతో జంగం గల్లీలోని పురాణే (పౌదయ్యా) మఠం నిర్వాహకులు పురాణే అజయ్ కుమార్ నేతృత్వంలో 15వ మహాపాదయాత్ర శనివారం ప్రారంభమైంది. ఈ పాదయాత్ర కార్తీక మాసంలో ప్రారంభమై పౌర్ణమి నాటికి మహారాష్ట్రలోని బీడ్ జిల్లాలో గల మాంజర్ సొంబా లో గల వీరశైవ గురువు మన్మథ్ స్వామి దివ్య స్మారకాన్ని దర్శించే వరకు 15 రోజుల పాటు భక్తుల భజనలతో, కీర్తనలతో, కోలాటాలతో ముందుకు సాగుతుంది. అందులో భాగంగా నేడు యాత్ర బోధన్ లో ప్రారంభమై నాగన్ పల్లి, సాలూర, ఖాజాపూర్, హంగసా, కొల్లూరు మీదుగా సుంకిని కి చేరుకుంటుంది. ఈ సందర్భంగా యాత్ర నిర్వాహకులు పురాణే అజయ్ కుమార్ మాట్లాడారు. ఇట్టి కార్యక్రమంలో వీరశైవ జంగమ లింగాయత్ ప్రముఖులు విఠల్ దేశాయ్, శ్యామ్ రావు, శివకుమార్ అప్పు, నర్సింగ్ అప్పు, శంకర్ అప్పు, పౌదయ్య రాజేందర్, గంగాధరప్ప, విట్టల్ అప్పు, లక్ష్మణ్ పటేల్, యాదవ్ రావు పటేల్, నాగభూషణం పటేల్, పురాణే దిలీప్ కుమార్, మహిళా భక్తులు కమలా బాయ్, ప్రభావతి, చంద్రకళ, గోదావరి, గంగాసాగర్, జయశ్రీ, లావణ్య, తదితర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేశారు.

# కొత్తపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



తెలంగాణ పత్రిక కోటగిరి నవంబర్2. కోటగిరి మండలంలోని కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం సంఘం కార్యదర్శి కమలేష్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యాన్ని విక్రయించాలని రైతులకు కోరారు. ప్రవేట్ వ్యక్తుల మాటలు నమ్మి రైతులు ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సిబ్బంది సైదయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సెంటిమెంట్ దేవాలయంలో ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి ప్రత్యేక పూజలు



నంగునూరు, నవంబర్ 2 (తెలంగాణ పత్రిక): ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి శనివారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం కోనాయి పల్లి వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మరోసారి పోటీ చేసేందుకు సిద్ధమైన రఘోత్తం రెడ్డి వెంకటేశ్వర ఆలయంలో పూజలు నిర్వహించి తన ప్రచారాన్ని అధికారికంగా ప్రారంభించారు. గత ఎన్నికలకు ముందు కూడా ఆయన ఈ దేవాలయంలో పూజలు చేసి ప్రచారాన్ని ప్రారంభించారు. ఆ ఎన్నికల్లో ఆయన పి ఆర్ టి యు టీఎస్ అధికారిక అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. ఈసారి పిఆర్టియు టీఎస్ అధికారికంగా అభ్యర్థిగా వంగ మహేందర్ రెడ్డిని ప్రకటించింది. దీంతో ఉపాధ్యాయులతో విస్తృత పరిచయాలు కలిగి ఉన్న రఘోత్తం రెడ్డి మరోసారి పోటీ చేసేందుకు సిద్ధమై తన ప్రచారాన్ని ఇప్పటికే అనధికారికంగా ప్రారంభించారు. కాగా శనివారం ఉదయం కోనాయి పల్లి వెంకటేశ్వర ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని అధికారికంగా ప్రారంభించారు.

# న్యూ అంబేద్కర్ నగర్లో కార్పొరేటర్ శాంతి సాయి జన శేఖర్ పర్యటన



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 2 ( తెలంగాణ పత్రిక)న్యూ అంబేద్కర్ నగర్లో ఇప్పటివరకు భూగర్భ డ్రైనేజీలు పూర్తిగా కొత్తవి ఏర్పాటు చేయడం జరిగింది అలాగే మంచినీటి సమస్యలు పరిష్కరించడానికి కొత్త పైప్ లైన్లు వేయడం జరిగింది అలాగే దాదాపు అన్ని వీధుల్లో సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేయడం జరిగింది. మిగిలిన రెండు వీధుల్లో సిమెంట్ రోడ్డు పనులు చాలాకాలంగా పెండింగ్లో ఉన్నాయి. తొందర్లోనే రోడ్డు పనులు ప్రారంభిస్తామని కార్పొరేటర్ తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు సాయి జన్ శేకర్ యాదవ్ కట్ట బుచ్చన్న గౌడ్ రవి అశోక్ నర్సింగ్ రావు కాలనీవాసులు అంజి షర్ఫుద్దీన్ వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దూరు కేజీబీవీ ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



**- విద్యార్థినులతో పాఠ్యాంశాలు చదివించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి , తెలంగాణ పత్రిక నవంబర్ 2:రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూరు వద్ద ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)నీ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు .ఈ సందర్భంగా ఎనిమిది, తొమ్మిది తరగతులు కొనసాగుతూ ఉండగా తరగతి గదుల్లోకి వెళ్లి ఉపాధ్యాయుల బోధనను పరిశీలించారు 8వ తరగతిలో ఇంగ్లీషు పాఠ్యాంశాన్ని ఉపాధ్యాయురాలు బోధిస్తుండగా తరగతి గదిలో కలెక్టర్ కూర్చుండి పరిశీలించారు. పలువురు విద్యార్థులతో ఇంగ్లీష్ పాఠ్యాంశాలు చదివించారు అనంతరం కలెక్టర్ మాట్లాడారు ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఇంగ్లీష్, మ్యాథ్స్, సైన్స్ సోషల్ తదితర అంశాలపై పట్టు సాధించేలా ప్రతిరోజు చదివించడం రాయించడం చేయాలని కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ పావని కి సూచించారు.

# మితిమీరుతున్న బైక్ రేసర్ల ఆగడాలు

- **భయాందోళనలు పలు గ్రామాల ప్రజలు**
- **రొడ్డు పైకి రావడానికి**
- **భయపడ్తున్న పైక్ నడిపేవారు**
- **ప్రతి శనివారం,ఆదివారం, ఇదే పరిస్థితి**
- **పోలీసులు చూసి చూడనట్లు వదిలేస్తున్నారా**
- **అతివేగం 150నుండి180 స్పీడ్ ఉండొచ్చు అంచనాలు**

తెలంగాణ పత్రిక నవంబర్ (02)సంగారెడ్డి ఆందోల్ నియోజకవర్గం:-జాతీయ రహదారి అయినటువంటి 161 వ జాతీయ రహదారిపై బైక్ రేసర్లు విచ్చలవిడిగా రేసింగ్ నిర్వహిస్తున్నారు శనివారం ఆదివారం వచ్చిందంటే చాలు బైకర్లు రెచ్చిపోతున్నారు భయాందోళనలో పలు గ్రామాల ప్రజలు బైక్ రేసింగ్ చెప్పులతో భయాందోళన గురవుతున్నారు. రోడ్డుపైకి రావడానికి కూడా భయపడుతున్నారు ఈ రేజర్లను పట్టించుకునే నాధుడు లేడా వీళ్ళపై చర్యలు తీసుకోరా గతనెల క్రితం పోలీసులు ఒక బైక్ రేసర్ ని పట్టుకొని మందలించి పంపారా లేక వాళ్ల దగ్గర ఏమైనా ముడుపులు చెల్లించుకొని రేసింగ్ నిర్వహించుకోమని చెబుతున్నారా పోలీసు వ్యవస్థ ఏం చేస్తుంది? ప్రతి శని ఆదివారాలు. ఉదయం 7 గంటల తర్వాత లేదా అంతకుమునుపే రేజర్లు మితిమీరిన వేగంతో బైకులను నడుపుతున్నారు అలా వేగంగా వచ్చే బైక్లతో రోడ్డు క్రాస్ చేసి జనాలకు కానీ ఏదైనా యూటర్న్ తీసుకునే వాహనాలకు గాని చిన్న చిన్న వాహనాలు బైకులు గాని ఆటోలు లాంటి బానదారులు భయాందోళన గురవుతున్నారు ఎక్కడ దూరం కనిపిస్తున్న బైక్ కళ్ళు మూసి చూసేసరికి మా పక్కనుండి వెళ్ళిపోతుంది ఆ శబ్దానికే భయం వేస్తుంది అని ఆటో డ్రైవర్లు వాపోతున్నారు తక్కువ అన్న 150 నుండి 180 స్పీడ్ లో బైకులు నడిపిస్తున్నారు మరి పోలీసు వ్యవస్థ ఏం చేస్తుంది హైవే పెట్రోలింగ్ వస్తే ఏం చేస్తుంది వాళ్లపై చర్య తీసుకోరా తీసుకుంటే మరెందుకు మళ్లీ మళ్లీ ఇదే రోడ్ పైన ఎందుకు రైజింగ్ నిర్వహిస్తున్నారు గత నెలలో ఒక బైకర్ నీ పట్టుకొని జోగిపేట పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్లారు మరి పోలీసులు మందలించి వదిలేసారా లేక ముడుపులు తీసుకున్నారా ఈ విషయం ఇలా ఉంటే పలు గ్రామాలలోని ప్రజలు ఆ బైకర్లను చూసి భయపడుతున్నారు

# హబ్సిగూడ డివిజన్ పరిధిలో విద్యుత్ వినియోగదారుల సదస్సు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 2( తెలంగాణ పత్రిక)హబ్సిగూడ సర్కిల్ పరిధిలో గల అప్పిగూడ సైనిక్పురి కీసర డివిజన్ నందు ఆదివారం రోజున ఉదయం 10 :30..గంటలకు వారి వారి డివిజన్ పరిధిలో విద్యుత్తు వినియోగదారుల సదస్సు నిర్వహించబడును అప్పిగూడ డివిజన్ పరిధిలో గల ఉప్పల్ రామంతపూర్ బోడుప్పల్ చిల్కానగర్ ఉప్పల్ బాగాయత్ నాచారం మల్లాపూర్ హబ్సిగూడ సెక్షన్ల పరిధిలోగల విద్యుత్ వినియోగదారులకు సూపర్డెంట్ ఇంజనీర్ కార్యాలయం ఆవరణలో విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహిస్తున్నట్లు సూపర్డెంట్ హబ్సిగూడ, అప్పిగూడ డివిజన్ ఇంజనీర్ తెలిపారు, హబ్సిగూడ డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను ఫిర్యాదులను సలహాలను అధికారులకు తెలియజేయాలని కోరుతున్నాము,

# కెసిఆర్ కేటీఆర్ రాష్ట్రాన్ని పది సంవత్సరాలు నాశనం చేశారు

**- కేటీఆర్ పాదయాత్ర చేస్తే తన్నులు తినడం ఖాయం**

**- ఎంపీ అరవింద్ సంచలన వ్యాఖ్యలు**

జగిత్యాల పట్టణం నవంబర్02(తెలంగాణ పత్రిక)జగిత్యాలలో బీజేపీ నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఎంపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అరవింద్ మాట్లాడుతూ, కేటీఆర్ పాదయాత్ర చేస్తే తన్నులు తినడం ఖాయమని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ సంచనల కామెంట్స్ చేశారు.రాష్ట్రాన్ని కేసీఆర్, కేటీఆర్ పదేళ్లలో పూర్తిగా నాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాదయాత్రలు కాదు కదా రాష్ట్రమంతా పాకులాడినా కేసీఆర్ శ్రేణులకు కుక్క కూడా ఓటెయ్యదని అన్నారు. పదేళ్లపాటు రాష్ట్రంలో కళ్లు నెత్తినెక్కిన పాలనను ప్రజలు చూశారని, ఆర్థిక పరిస్థితిని దిగజార్చారని అన్నారు. ఇప్పటికే దరిద్రంగా ఉన్న రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరింత దరిద్రంగా తయారు చేస్తుందని విమర్శించారు.ఇచ్చిన హామీలు అమలు చేయలేకనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణను జాప్యం చేస్తున్నారంటూ ఆరోపించారు. లోకల్ బాడీ ఎలక్షన్స్ ఎప్పుడు పెట్టినా బీజేపీ సిద్ధంగా ఉందన్నారు. బీసీ కమిషన్ ఆధ్వర్యంలో చేపట్టిన కుల గణనను సక్రమంగా వేగంగా పూర్తి చేసి ఎన్నికలకు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 500 బోనస్ ఇస్తామన్న కాంగ్రెస్ పాలనలో కనీసం కొనుగోలు కేంద్రాలకు కూడా దిక్కులేవని, కళ్యాణ లక్ష్మితో పాటు ఇస్తామన్న తులం బంగారం ఏమైందని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీపై ఇప్పటికే గ్రామాల్లో రైతులు, మహిళలు వ్యతిరేకంగా ఉన్నారని పేర్కొన్నారు. సాధ్యం కాని హామీలు ఇచ్చి అనుకున్న దానికన్నా ముందే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో నేచురల్ డెత్ అయిందని అన్నారు. రాష్ట్రంలో బీజేపీ తప్పా మరో ప్రత్యామ్నాయం లేదన్నారు. సభ్యత్వ నమోదు పెద్ద ఎత్తున చేపట్టి నాయకులంతా సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బీజేపీ అధికారం చేపట్టేందుకు ఎంతో దూరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# సిపిఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయండి

**- సిపిఎంజిల్లా కార్యదర్శి ముశం రమేష్**



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక నవంబర్ 02:రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఈ నెల 19 ,20 తేదీల్లో నిర్వహించే సిపిఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సిపిఎంజిల్లా కార్యదర్శి ముశం రమేష్ పిలుపునిచ్చారు. శనివారం సిరిసిల్ల పట్టణంలో ని కామ్రేడ్ అమృత్ లాల్ శుక్ల కార్మిక భవన్లో సిపిఎం జిల్లా మహాసభల కరపత్రంను సిపిఎం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి. ముశం రమేష్ మాట్లాడుతూ..రాజన్న సిరిసిల్ల జిల్లాలో సిపిఎం కార్మిక కర్షక బడుగు బలహీన వర్గాల ప్రజా సమస్యలపై పోరాడుతున్న సిపిఎం పార్టీ జిల్లా మహాసభలు నవంబర్ 19 20 తేదీల్లో సిరిసిల్ల పట్టణంలో ని బివైనగర్ షాదీ ఖానా ఫంక్షన్ హాల్ లో రెండు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఇట్టి మహాసభల జయప్రదానికి జిల్లాలోని ప్రజలందరూ ఆర్థిక హార్దిక సహాయ సహకారాలు అందించాలని అన్నారు. సిపిఎం పార్టీ జిల్లాలో ఇల్లు లేని నిరుపేదల కోసం డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని, రైతులకు మద్దతు ధర, దళితులపై మహిళలపై జరిగిన దౌర్జన్యాలు, పవర్లూమ్, బీడి కార్మికుల, హమాలి, ఆశ, ఉపాధి హామీ కార్మికుల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహిస్తూ వస్తున్నదని అన్నారు. సిపిఎం పోరాటాల ఫలితంగా ప్రభుత్వం చాలా సమస్యలు పరిష్కరించడం జరిగింది అని, రాబోయే కాలంలో మరిన్ని ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్మించే కొరకు చర్చించి భవిష్యత్ కార్యాచరణ నిర్ణయించుకోవడం ఇట్టి మహాసభల్లో జరుగుతుంది అని అన్నారు. మహాసభల ప్రారంభం రోజున వేలాది మందితో ర్యాలీ సభ నిర్వహించడం జరుగుతుంది అని,జిల్లా నలుమూల నుంచి వచ్చే సిపిఎం ప్రతినిధులతో సభ నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో ఎగమంటి ఎల్లారెడ్డి, కోడం రమణ, జవ్వాజి విమల, సూరం పద్మ, అన్నందాస్ గణేష్. బింగి సంపత్ గడ్డం, రాజశేఖర్, జిదం కమలాకర్ తదితరులు పాల్గొన్నారు..

# ఒకే ఎన్నిక అంటున్న బీజేపీ ఒకే కులానికి ఒప్పుకుంటారా?

**- రాజ్యాంగాన్ని మార్చే మోదీ ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టండి**

**- అంబేద్కర్ అభయహస్తం అమలు చేయాలి**

**- కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు**



తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 02:దేశంలో నేడు బిజెపి ప్రభుత్వం వనేషన్ వన్ ఎలక్షన్ పేరుతో దేశ ప్రజలను నిరంకుశ పాలన వైపు తీసుకెళ్తుందని, దేశ ప్రజల సమైక్యతకు కావలసింది వన్ క్యాస్ట్ వన్ నేషన్ అని, భారత రాజ్యాంగానికి మతోన్మాద శక్తుల నుంచి ప్రమాదం పొంచి ఉందని, రాజ్యాంగ రక్షణకు యువతరం నడుం బిగించాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు.శనివారం నల్లగొండ దొడ్డి కొమురయ్య భవన్ లో కెవిపిఎస్ జిల్లాస్థాయి సమావేశం సంఘం జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశనికి ముక్య అతిధిగా పాల్గొన్న కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 110 దేశాల రాజ్యాంగాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి విభిన్న వైవిధ్యాలు కలిగిన దేశంలో దేశ ప్రజలందరినీ ఒకే తాటిపైన నిలబెట్టడానికి, కులం మతం భాషా ప్రాంతం అతీతంగా ప్రజలందరికీ సమాన హక్కులు ఉండే విధంగా భారత రాజ్యాంగాన్ని రూపొందించారని చెప్పారు.ప్రాచీన మనువాద సంస్కృతి సైదాంతిక భూమిక కలిగి ఉన్న ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లోని బిజెపి భారత రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి అంబేద్కర్ ఆలోచనలను తుద ముట్టించటానికి కుట్రలు కుతంత్రాలు చేస్తుందని విమర్శించారు .రాజ్యాంగ రక్షణ కోసం సామాజిక శక్తులు సమైక్యం కావాలన్నారు.చట్టం ముందు అందరూ సమానులేనని భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 14 పేర్కొంటుందని చెప్పారు భారత రాజ్యాంగం భారతీయులందరికీ అర్థమయ్యే రోజు రావాలన్నారు. కేవలం న్యాయ శాస్త్ర విద్యార్థులు న్యాయవాదులకు మాత్రమే రాజ్యాంగం అర్థం కావడం ద్వారా దేశ ప్రజలందరూ మత చాందస మూఢవిశ్వాసాల మాటున ఉన్నారని చెప్పారు మత రాజ్యాలన్నీ చీకటి రాజ్యాలు అయితే భారత రాజ్యాంగం సర్వసత్తాక గణతంత్ర సామ్యవాద సోషలిస్టు భావాలను సంతరించుకుందన్నారు నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొస్తున్న ఆర్ఎస్ఎస్ బిజెపి అట్టడుగు వర్గాల హక్కులను కాలరాస్తుందన్నారు. ప్రశ్నిస్తే నేరంగా భావిస్తున్న రోజులని ప్రశ్నించిన మేధావులైన దబోల్కర్ ఫన్సారే కల్బుర్గి గౌరీ లంకేష్ ఇటీవల ప్రొఫెసర్ జి ఎన్ సాయి బాబా మరణానికి కూడా బీజేపీ ప్రభుత్వం హత్యగావించిందన్నారు.మతాన్ని దేవుని రాజకీయాలతో మిలితం చేస్తూ మత విద్వేషాలను రెచ్చగొట్టడం ద్వారా బిజెపి ఎంఐఎం వంటి మతోన్మాద పార్టీలు పబ్బం గడుపుకుంటున్నాయని తద్వారా ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నాయని విమర్శించారు .దేశ సమైక్యత సమగ్రతల కోసం లౌకిక విలువల కోసం నేటి యువతరం కట్టుబడి ఉండాలని ఆయన పిలుపునిచ్చారు రాజ్యాంగం మౌలిక పునాదులుగా ఉన్న ప్రజాస్వామ్యం ఫెడరలిజం సామాజిక న్యాయం లౌకికత్వం నాలుగు మూల స్తంభాలను కాపాడుకోవాలన్నారు ప్రస్తుత దేశానికి మతోన్మాద గండం పొంచి ఉందని రాజ్యసభ స్థానాలలో రిజర్వేషన్ల తో పాటు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని తద్వారా సామాజిక న్యాయానికి బాట వేయాలని కోరారు ఎస్సీలలో క్రిమిలేయర్ పెట్టాలనే వాదనను ఆయన తిప్పి కొట్టారు దేశభక్తి అంటే శ్రమను గౌరవించడమే అని ఆయన పిలుపునిచ్చారు అసమానతల సమాజాన్ని అంతం చేయడం ద్వారా రాజ్యాంగ యొక్క ఉన్నత్యాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు .కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలులో విఫలమైందన్నారు ఎస్సి లకు చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం అంబేద్కర్ అభయ హస్తం ద్వారా ఉపాధి కల్పించాలన్నారు .ఎస్సి కార్పోరేషన్ ద్వారా ఉపాధి చూపాలన్నారు దళిత అసైన్డ్ భూములకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు .ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బొట్టు శివకుమార్ ద్రైద శ్రీను కోడి రెక్క మల్లయ్య, జిల్లా సహాయ కార్యదర్శులు పెరిక విజయ్ కుమార్ బొల్లు రవీంద్ర కుమార్ వంటేపాక కృష్ణ ,జిల్లా కమిటీ సభ్యులు చిలుముల రామస్వామీ దండు రవి శివ లింగం వెంకటయ్య దోరేపల్లి మల్లయ్య రాజు,దిండి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతులు కల్పనలో అన్ని చర్యలు చేపడతాం

**- కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 2( తెలంగాణ పత్రిక)చిల్కానగర్ డివిజన్లోని బాలాజీ ఎంక్లేవ్ కాలనీ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి వారి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి కార్పొరేటర్ కార్యాలయంలో కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ కు పలు సమస్యలపై వినతి పత్రం అందజేయడం జరిగింది. కాలనీలోని పలు రోడ్లులలో చెత్త డంపింగ్ యార్డ్ గా మారుతుందని, పలు వీధుల్లో వాటర్ లాగింగ్ పాయింట్ గా రోడ్లు ఏర్పడ్డాయని, అదేవిధంగా కాలనీలో నాలుగు చోట్ల లేఅవుట్ లో ఓపెన్ స్పేసెస్ గా ఉన్న ప్రాంతాలను ఆర్టికల్చర్ డిపార్ట్మెంట్ వారిచే బెంచీలు వేయించి లాన్స్ గా ఏర్పాటు చేయాల్సిందిగా కోరడం జరిగింది, అదేవిధంగా తరచుగా వాటర్ లీకేజ్ పాయింట్లను నూతన పైప్ లైన్ ల తో మార్చాల్సిందిగా వినతిపత్రంలో కోరడం జరిగింది, అదేవిధంగా ఓపెన్ స్పేస్ గా ఉన్న ఖాళీ స్థలంలో ఒక దానిలో సీనియర్ సిటిజనుల కొరకై భవనాన్ని నిర్మించాలని వినతిపత్రంలో కోరడం జరిగింది, కార్పొరేటర్ గీతా ప్రవీణ్ వెంటనే వివిధ శాఖల అధికారులతో దూరవాణిలో మాట్లాడుతూ, వీలైనంత త్వరలో పైన కోరిన అంశాల పై నూతన ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించడం జరిగింది,అదేవిధంగా కార్పొరేటర్ గీతా ప్రవీణ్ కాలనీ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి తో కాలనీ నిధులతో గార్బేజ్ పాయింట్ వద్ద కెమెరాలకు కాలనీ ఫండ్ ద్వారా ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది, వారు కూడా చెత్త నిర్మూలన కొరకై



కాలనీ నుండి కెమెరాలకు నిధులు సహకరిస్తారని చెప్పడం జరిగింది,కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ,బాలాజీ ఎంక్లేవ్ ప్రధాన కార్యదర్శి కవిన్ కెన్నెడీ, జాయింట్ సెక్రెటరీ శశికుమార్ మొదలగువారు పాల్గొన్నారు,

# నవంబర్ 4 నుంచి టాస్క్ సెంటర్ లో మొదటి బ్యాచ్



## - డిగ్రీ/బీటెక్ ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులు టాస్క్ ట్రైనింగ్ నీ సద్వినియోగం చేసుకోవాలి

పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్-02 (తెలంగాణ పత్రిక):జిల్లాలో ఏర్పాటు చేసిన టాస్క్ కేంద్రంలో మొదటి బ్యాచ్ శిక్షణ తరగతులు నవంబర్ 4 తారీఖు నుంచి ప్రారంభమవుతాయని, ఆసక్తిగల యువతీ యువకులు టాస్క్ రీజనల్ సెంటర్ లో క్లాసులకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఒక ప్రకటనలో తెలిపారు. టాస్క్ అనేది పరిశ్రమకు నాణ్యమైన మానవ వనరులు, సేవలను అందించే లక్ష్యంతో పరిశ్రమలకు %ఢ% అకాడెమియా మధ్య సమన్వయాన్ని తీసుకురావడానికి తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన లాభాపేక్ష లేని సంస్థ టాస్క్.పెద్దపల్లి రీజినల్ సెంటర్ లో నవంబర్ 4 నుండి మొదటి బ్యాచ్ డిగ్రీ/బిటెక్ ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం పేరు నమోదు చేసుకొని, తరగతులకు హాజరు కావాలని టాస్క్ రీజినల్ హెడ్ సవీన్ రెడ్డి తెలిపారు.టాస్క్ ద్వారా కనీసం 10 రోజులు సాఫ్ట్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్, ఐటీ స్కిల్స్ పై శిక్షణ పూర్తి అయిన తరువాత ఉద్యోగ అవకాశాన్ని కల్పించడం జరుగుతుంది అని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకుతెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్ - టాస్క్ పెద్దపల్లి (పాత ఎంపీడీఓ భవనం)7075522671 సంప్రదించాలని తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**
**- ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన ఇంటర్మీడియట్ గోడౌన్ లను గుర్తించాలి**
**- రైస్ మిల్లుల వద్ద తాళ్ళ పేరుతో ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదు**
**- ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**





సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక నమస్తే నవంబర్02:జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోలు పై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ధాన్యం కొనుగోలు పై తీసుకోవాల్సిన చర్యల గురించి పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహన్ అధికారులకు సూచించారు.

మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు.ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు. జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని,కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే యుద్ద ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు. దొడ్డు రకం ధాన్యం సన్న రకం కోనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని అన్నారు. జిల్లాలో రైస్ మిల్లర్ల వద్ద తాళ్ళు పేరుతో ఎటువంటి ధాన్యం కోతలు జర్గవద్దని, కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాత కొనుగోలు చేయాలని, రైతుకు ఎటువంటి నష్టం రావడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి సూచించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లతో సమావేశాలు నిర్వహించాలని, జీఓ 27 పై చర్చించాలని, రైస్ మిల్లర్లచే బ్యాంక్ గ్యారంటీ సమర్పిస్తామని అండర్ టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయవచ్చని అన్నారు.రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్ర పరిచేందుకు అవసరమైన మేర ఇంటర్మీడియట్ గో డౌన్ సన్నద్ధం చేయాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా బార్డర్ల వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటివరకు 175 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, నేడు మరో 73 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు 27 పై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించామని, ముందుగా రైస్ మిల్లర్లు అండర్ టేకింగ్ సమర్పించి తర్వాత బ్యాంకు గ్యారంటీలు సమర్పించాలని సమాచారం అందించామని, సిరిసిల్ల జిల్లాలో అవసరమైన మేర ఇంటర్మీడియట్ గోడౌన్లకు గాను ఆపీరియల్ పార్క్ వద్ద స్పేస్ అందుబాటులో ఉందని, రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే కొనుగోలు ప్రక్రియ ప్రారంభిస్తామని తెలిపారు.అనంతరం జిల్లాలో ప్రారంభించని 73 కొనుగోలు కేంద్రాలను సాయంత్రం నాటికి ప్రారంభించాలని కలెక్టర్ జిల్లా సహకార అధికారిని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు ఖీమ్యా నాయక్, డిఎం సివిల్ సప్లై రజిత, డి.సి ఎస్. ఓ. వసంత లక్ష్మి ,డి సి ఓ రామకృష్ణ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి క్రికెట్ టోర్నీకి ఎంపిక



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 02 నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు చెందిన హేమలత అండర్-19 క్రికెట్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ బుద్ధిరాజ్ తెలిపారు.ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థిని ఉత్తమ ప్రతిభ కనబరిచిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థిని శనివారం అధ్యాపకులు సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ప్రపంచం ఎర్రజెండా వైపు చూస్తుంది....

**- బిజెపి పాలనలో అఘోరాలు కార్పొరేట్ శక్తులు ప్రజలను పీక్కు తింటున్నారు**
**- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగన్న**



తెలంగాణ పత్రిక,వేములపల్లి నవంబర్ 02:కమ్యూనిస్టు అనుసరిస్తున్న సిద్ధాంతాలతో విధానాలతో ప్రపంచం మొత్తం ఎర్రజెండా వైపే చూస్తుందని బిజెపి పాలనలు గోరీలు అగోరాలు శవాలను పీక్క తింటుంటే కార్పొరేట్ శక్తులు ప్రజల రక్తాన్ని తాగుతున్నారని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు శనివారం మండల కేంద్రంలో 8వ మండల మహాసభ నిర్వహించారు. సభ ప్రారంభంలో అమరులైన కమ్యూనిస్టు కార్యకర్తలు నాయకులకు సంతాపం తెలియజేస్తూ జోహార్లు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఇటీవల కొంతమంది కమ్యూనిస్టులను చులకన చేస్తున్నారని భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం ఎర్రజెండాతోనే తిరుగుబాటు జరిగిందని గుర్తుంచుకోవాలన్నారు. ప్రపంచం ఎర్రజెండా విధానాలను అనుసరిస్తానికి సుముఖంగా ఉందన్నారు. శ్రీలంకలో కమ్యూనిస్టు రాజ్యం రావడానికి ఇదే నిదర్శనం అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం10 సంవత్సరాల ఆరు నెలల కావస్తున్న దేశ అభివృద్ధి జరగలేదన్నారు. ప్రాంతీయ పార్టీల సహకారంతో అధికారంలోకి వచ్చింది కానీ నైతికంగా ఓడిందన్నారు. ఒక చాయ్ వాళ పేద వారి సంక్షేమం కోసం పాటుపడకుండా అదాని అంబానీ వంటి కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను బంగారు పల్లెల్లో పెట్టి అప్పగించిందన్నారు. ప్రజా సంక్షేమం మరిచి ఒకే పాలన ఒకే భాష ఒకే పన్ను అంటూ అవసరం లేని విషయాలపై దృష్టి సారిస్తున్నారన్నారు. విజ్ఞానం పెరుగుతున్న సమయంలో మూడ విశ్వాసాలపై ప్రజల దృష్టిని మరల్చే విధంగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రజల మధ్య అసమానతలు సృష్టిస్తూ ప్రాంతీయ మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారన్నారు. రాబోయే కాలంలో ఇలాంటి శక్తులను ఎదురుకోవడం కోసం సమరశీల పోరాటాలు సాగించాలని అది కమ్యూనిస్టులతోనే సాధ్యమవుతుందన్నారు. దేశంలో పార్టీలు వేరైనా వారి విధానాలు ప్రజ వ్యతిరేక విధానాలేనని వాటికి ప్రత్యామ్నాయం సిపిఎం పార్టీ అన్నారు. అందరికీ విద్య, వైద్యం, కూడు, గూడు, గుడ్డ కావాలని కోరుకునేది సిపిఎం పార్టీ అన్నారు. దేశం రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయేలా పాలన సాగుతుందని ఒక కోటి 85 లక్షల కోట్లు దేశం అప్పు చేయగా ఎనిమిది లక్షల కోట్లు రాష్ట్రం అప్పు చేసిందన్నారు. దీంతో దేశంలో ప్రతి ఒక్కరిపై మూడున్నర లక్షల అప్పు పడనుందన్నారు. పాలకులు ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తే తిరుగుబాటు తప్పదని అది ఎర్రజెండా ద్వారానే కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది మాసాలవుతున్న సంక్షేమ పథకాలు అమలు చేయడంలో విఫలమైందన్నారు.పాలన మీద మంత్రులకు పట్టులేదని ప్రజల్లో అసంతృప్తి పెరిగిందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తే గత పాలకులకు పట్టిన గతే పడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ పద్ధతి మార్చుకోకపోతే ప్రశ్నిస్తామని ఉద్యమిస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలోని బిజెపి బిఆర్ఎస్ నాయకులు రాష్ట్ర ప్రయోజనం మరచి రాజకీయ ప్రయోజనం కోసం వెంపర్లాడుతున్నారన్నారు. సిపిఎం పార్టీ పేదవాళ్ల అసంఘటితకార్మికుల రైతుల ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. సీట్లు ఓట్లు ముఖ్యం కాదని ప్రజా సంక్షేమ ముఖ్యమన్నారు. అసమానతలు లేకుండా ఐక్యంగా పోరాటం సాగించాలన్నారు. సీతారాం ఏచూరి దేశంలోనే గొప్ప మేధావి అని అతని మరణం పార్టీకి తీరనిలోటని అన్నారు. అమరవీరుల ఆశయాలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. వేములపల్లి మండలంలో తోపుచర్ల పిర్కా కమ్యూనిస్టులకు కంచుకోట అన్నారు. స్వార్థ ప్రయోజనాలు స్వార్థ రాజకీయాల వల్ల కొంత బలహీన పడిందని దీనికి పూర్వ వైభవం తీసుకురావాలన్నారు. కమ్యూనిస్టు పార్టీ త్యాగాల తో ఏర్పడిందన్నారు. కొత్త తరం నాయకులు తయారవ్వాలని రెట్టింపు ఉత్సాహంతో పార్టీ బలోపేతానికి పాటుపడాలన్నారు. గతంలో పార్టీని వీడిన వారు సైతం ఎర్రజెండా వైపు రావడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. దేశానికి నిజమైన సైనికులు కమ్యూనిస్టులు అన్నారు. కమ్యూనిస్టులు బలహీనపడితే సమాజానికి నష్టమన్నారు. గ్రామాల్లో కార్యకర్తలు కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధి కోసం పాటుపడాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలన్నారు. ప్రతి శాఖ పనితీరును సమీక్షించుకొని బలోపేతం చేయాలన్నారు. రాబోయే కాలం కమ్యూనిస్టుల దేనన్నారు. అనంతరం మండల పార్టీ కార్యదర్శి పాదూ రి శశిధర్ రెడ్డి మండల నివేదికను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, గౌతమ్ రెడ్డి, పాదూరి గోవర్ధన, చిన్న సైదులు, మంగారెడ్డి, ఎస్కే ఆయుబ్, పరశురాములు ,సీతారాములు ,చైతన్య, సత్తిరెడ్డి ,ప్రణీత్ రెడ్డి, ధర్మయ్య, సంపత్ ,సైదులు, భిక్షం, ఇందిరమ్మ, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మల్లికార్జున యాదవ సంగం ఆధ్వర్యంలో మొక్కలు నాటిన సంఘ సభ్యులు



సారంగపూరు మండలం (తెలంగాణ దినపత్రిక) నవంబర్ 2 పర్యావరణ పరిరక్షణ, వాతావరణ కాలుష్య నియంత్రణకు ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలని పెంబట్ల మల్లికార్జున యాదవ సంగ సభ్యుడు ముండ్ల రాకేష్ అన్నారు. పెంబట్ల గ్రామం మల్లికార్జున యాదవ సంగం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ముండ్ల రాకేష్ మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు.అన్ని సంఘ భవనాల ముందు,పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయ స్థలాల్లో మొక్కలు నాటాలని పేర్కొన్నారు. మొక్కలు నాటడం అందరు బాధ్యతగా పరిగణించాలని, ప్రజాప్రతినిధులు, ప్రజలు, యువకులు సమన్వయంతో మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ముండ్ల రాకేష్, ముండ్ల రాజన్న, సంఘ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక నవంబర్ 02: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించి వారికి పెరిగిన ధరలకు అనుకూలంగా వేతనాలు చెల్లించాలని పని ప్రదేశంలో ప్రభుత్వం చెప్పే విధంగా మౌలిక సదుపాయాలు కల్పించాలని తాడుమావుల ప్రతితనుకు 60 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల ఏడోవ తేదీన జరిగె జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాను విజయవంతం చేయాలని మండలంలోని ఇందిరమ్మ కాలనిలో కార్మికుల సమస్యల కరపత్రాన్ని విడుదల చేశారు

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**
**- ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన గోడౌన్ లను గుర్తించాలి**
**- రైస్ మిల్లుల వద్ద తాళ్ళ పేరుతో ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదు**
**- ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్**





పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్ 02 (తెలంగాణ పత్రిక) : జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోలు పై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ధాన్యం కొనుగోలు పై తీసుకోవాల్సిన చర్యల గురించి పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహన్ అధికారులకు సూచించారు.మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు.సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు.జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో రైస్ మిల్లర్ల వద్ద తాళ్ళ పేరుతో ఎటువంటి ధాన్యం కోతలు జరగా వద్దని, కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాత కొనుగోలు చేయాలని, రైతుకు ఎటువంటి నష్టం రావడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి సూచించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లతో సమావేశాలు నిర్వహించాలని, జీఓ 27 పై చర్చించాలని, రైస్ మిల్లర్లచే బ్యాంక్ గ్యారంటీ సమర్పిస్తామని అండర్ టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయవచ్చని అన్నారు.రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్ర పరిచేందుకు అవసరమైన మేర గో డౌన్ సన్నద్ధం చేయాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా బార్డర్ల వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.ఈ విడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ వేణు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

- అన్నదాతల ఆర్థిక అభివృద్ధియే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ధాన్యం కొనుగోలులో అవకతవకలు జరుగుతే ఉపేక్షించేది లేదు
- రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజాను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది
- రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



తెలంగాణ పత్రిక : పాలకుర్తి/రాయపర్తిబీవరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని జగన్నాథపల్లి, గట్టికల్, ఊకల్,సన్నూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ కొనుగోలు కేంద్రలైన పిఎసిఎస్ మరియు ఐకెపి వరి ధాన్య%శీ% కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన స్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు హనుమా%శీ%డ్ల యశస్విని ఝూన్సీ రెడ్డి మాట్లాడుతూ అన్నదాతల ఆర్థిక అభివృద్ధియే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రేడ్డి పని చేస్తున్నారని,వరంగల్ రైతు సంఘర్షణ సభలో రాహుల్ గాంధీ రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ప్రభుత్వం,ప్రభుత్వ మద్దతు ధర సాధారణ రకానికి 2300,ఏ గ్రేడ్ రకానికి ,2320 ధరతో పాటు సన్న రకానికి 500 రూపాయల బోనస్ ఇస్తుందని అని తెలిపారు. రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రేవంత్ రెడ్డి అదేశాల మేరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని ఎమ్మెల్యే యేశస్విని రెడ్డి తెలిపారు.ధాన్యం కొనుగోలుల్లో అవకతవకలు జరుగుతే కఠిన చర్యలు తీసుకుంటామని, మిల్లర్లు కొత విధిస్తే తగిన చర్యలు ఉంటాయని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలనీ తెలిపారు.రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని దళారులను నమ్మి మోసపోవద్దు అని హితువు పలికారు.వాతావరణంలో వస్తున్న మార్పుల దృష్ట్యా అధికారులు త్వరగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని సూచించారు.రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఇబ్బందులు కలగకుండా చూడాలని నిర్వాహకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు,యూత్ అధ్యక్షులు, మండల సీనియర్ నాయకులు,యూత్ నాయకులు, కార్యకర్తలు,మహిళ నాయకురాలు, వివిధ గ్రామాల నాయకులు,సోషల్ మీడియా కో ఆర్డినేటర్స్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులకు ఇంటర్నేషనల్ ర్యాంకులు



**-గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్.**

పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్-02 (తెలంగాణ పత్రిక):సమ్మర్-2024 లో ఇండియన్ స్కూల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్, బెంగుళూరు వారు నిర్వహించిన ఒలంపియాడ్ ఎగ్జామ్ లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన 6 వ తరగతి విద్యార్థులు పెద్ది సాయి తేజ-48 వ ఇంటర్నేషనల్ ర్యాంక్, చాట్ల శ్రీమాన్-62 వ ఇంటర్నేషనల్ ర్యాంక్, మొహమ్మద్ రెహాన్-62 వ ఇంటర్నేషనల్ ర్యాంక్, 8 వ తరగతి విద్యార్థిని ఉట్నూర్ చక్రిక-ఇంటర్నేషనల్ 83 వ ర్యాంకులు సాధించినట్లు గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా విద్యాధికారిణి జి.మాధవి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఒలింపియాడ్ పరీక్షలను రాయడం వల్ల నేటి పోటీ పరీక్షల విధానం, ప్రశ్నలు అడిగే పద్ధతి తదితర భవిష్యత్ కి ఉపయోగపడే ఎన్నో విషయాలు తెలుసుకునే అవకాశం ఉందన్నారు. పోటీ పరీక్షలు రాసిన అనుభవం ఎక్కువగా లేకపోయినా, ఒలింపియాడ్ ఎగ్జామ్ ని చాలా బాగా రాసి, ఇంటర్నేషనల్ స్థాయి ర్యాంకులు సాధించడం అనేది గొప్ప విషయం అన్నారు. ఈ తరహా పరీక్షలు రాసేలా విద్యార్థులను ప్రోత్సహిస్తున్న గాయత్రి విద్యా సంస్థల యాజమాన్యాన్ని, మెడల్స్, ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించి వారికి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. అనంతరం గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థులకు భవిష్యత్ పోటీ పరీక్షల పట్ల ఉన్న భయాన్ని పోగొట్టి, వారిలో ఆత్మ విశ్వాసాన్ని పెంచేలా, ఒలింపియాడ్ పరీక్షలు రాసేలా విద్యార్థులను ప్రోత్సహిస్తూ, వారి పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండడం వల్లనే ఈ రోజు మా పాఠశాల పిల్లలు ఇంటర్నేషనల్ ర్యాంకులు సాధించడం జరిగిందన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్వ శిక్షా అభియాన్ జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.ఎం.షేక్, కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్ పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి



**-మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్**

సుల్తానాబాద్,నవంబర్-02 (తెలంగాణ పత్రిక ):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి(సమగ్ర ఇంటింటికుటుంబసర్వే)సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి,రాజకీయ,కుల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. శనివారం వార్డుల్లో ఇన్యూమరేటర్లు చేస్తున్న సర్వేను కమిషనర్ పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి ఒక్క ఎన్యుమరేటర్ ఒక్క కుటుంబం కూడ తప్పకుండా నమోదు చేయాలని, నమోదు చేసిన ఇంటికి తప్పకుండా సర్వేకు సంబంధించిన స్టికర్లు అంటించాలని అన్నారు. మీవద్దకు వచ్చే మా సిబ్బందికి ప్రజలు సహకరించాలని అలాగే ఇంత చక్కటి కార్యక్రమానికి తోడ్పడుతున్న చైర్ పర్సన్,వైస్ చైర్ పర్సన్,కౌన్సిల్ సభ్యులకు ఈకార్యక్రమన్ని ప్రజల్లోకి తీసుకెళున్న ఎలక్ట్రానిక్,ప్రింట్ మీడియా మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు,మున్సిపల్ మేనేజర్ అలిమొద్దిన్, ఇన్యుమరేటర్స్,వార్డు సూపర్ వైజర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అణగారిన వర్గాలకు ఉపయోగపడే విధంగానే సమగ్ర కుల గణన

**- రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి**



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 02నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మనాల మోహన్ రెడ్డి అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జిల్లా కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి పాల్గొన్నారు.అదేవిధంగా నూతనంగా నియమింపబడిన మార్కెట్ కమిటీ అధ్యక్షులకు,జిల్లా గ్రంథాలయ చైర్మన్ కు సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా భూపతి రెడ్డి మాట్లాడుతూ సమగ్ర కుల గణన అనేది అన్ని వర్గాల ప్రజలకు మంచి జగడానికే అని,కుల గణన జరిగితే కులంలో ఎందరు ఉన్నారో ఎవరికి ఏవిందంగా న్యాయం చేయగలమో అనే ఉద్దేశం తో ఈ కార్యక్రమ చేపట్టడం జరిగిందని,కుల సర్వే చేయించడం వల్ల కుటుంబాల యొక్క ఆర్థిక పరిస్థితి,ఉపది ఎలా అనే విషయాలు పరిగణనలోకి వస్తాయని,అందుకే దీనిని సమగ్ర కుటుంబ కుల సర్వేగా చేపట్టడం జరిగిందని,ఇది ఎన్నికలకు ముందే తీర్మానించడం జరిగిందని,ఎన్నికల్లో ఎలిచిన తర్వాత అసెంబ్లీలో తీర్మానం చేయడం జరిగిందని,అదేవిధంగా కులగణన అనేది ప్రభుత్వ కార్యక్రమం అయిన కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ ఇందులో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన అన్నారు.పూర్తిగా ఉపకులల వారీగా జాబితా ప్రభుత్వాల వద్ద లేదని,బిజెపి వాళ్ళు సామాజిక న్యాయం చేస్తామని చెప్తున్నారు కానీ కులగణన చేయలేదని,పేదలకు న్యాయం జరగాలన్న, ఉపాధి కావాలన్నా ఆర్థికంగా ఎదగలన్న ఒక నిర్దిష్ట జాబితా వుండాలని,దాని కోసమే కుల గణన అనేది ముఖ్యమని ఆయన అన్నారు. తెలంగాణ లో కులగనన చేసి అందరికీ న్యాయం అందించి దేశనికి ఆదర్శంగా నిలబడమే ప్రభుత్వ ఆలోచన కాబట్టి అందరూ దీనిలో పాల్గొనాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ సమగ్ర సర్వేలో మన జిల్లాలో గ్రామ పంచాయితీ సెక్రటరీలు,ఆశావర్కర్లు,ఉపాధ్యాయులు ఉన్నారని,వారు సజావుగా సర్వే నిర్వహించడానికి కాంగ్రెస్ కార్యకర్తలుగా వారి వెంట వుండి వారికి సహకరించాలని,సమగ్రసర్వేఅనేది విజయవంతంగా పూర్తి అయ్యేవిందగా చూడాలని అన్నారు.డిసెంబర్ 9 వ తేదీ వరకు సర్వే పూర్తి అవ్వాలనే అజెండాతో ముందుకు వెళ్లడం జరుగుతుందని,ఈ ప్రాతిపదికన జనాభాను బట్టి రిజర్వేషన్ నిర్ణయించవచ్చని,ఇది ప్రజలకు న్యాయంచేయాలనే ఆలోచనతో తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కూలగణన పూర్తి అయిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయని,కష్టపడ్డ కాంగ్రెస్ నాయకులందరికీ న్యాయం జరుగుతుందని అందరూ సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొనాలని ఆయన అన్నారు.ప్రధాని మోడీ ఇష్టమొచ్చినట్టు అబద్ధాలు మాట్లాడుతున్నాడని తెలంగాణలో ఆరు గారెంటీలు అమలు చేయడం లేదని మాట్లాడుతున్నాడని కానీ తెలంగాణలో మహిళకు ఉచిత బస్సు సౌకర్యం,200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,10లక్షల వరకు ఆరోగ్య శ్రీ,500 లకే గ్యాస్ సిలిండర్,వేల ఉద్యోగాల భర్తీ ఎన్ని కార్యక్రమాలు అమలు చేశామని అన్నారు.

లిక్కర్ కు ,డ్రగ్స్ కు భూముల ఆక్రమణకు సూత్రదరులుగా కేసీఆర్ కుటుంబం వుందని, కేసీఆర్ కుటుంబం అబడలు ఆడటంలో ముందుంటదని అన్నారు.ముఖ్యమంత్రి బిసి కమిషన్ ఏర్పాటు చేశారని బిసి లకు వున్న సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేయడం జరిగిందని భూపతి రెడ్డి అన్నారు.బిజెపి నాయకులు చెప్పిన పసుపు బోర్డు ఎక్కడ వుందని,స్మార్ట్ సిటీ ఎక్కడ వుందని ప్రశ్నించారు.నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం అనేది తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సమగ్ర కుల గణన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ పాల్గొని సక్రమంగా పూర్తి అయ్యే విధంగా దిశా నిర్దేశం చేయడానికి అని,కావున మండల అధ్యక్షులు గాని ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ప్రభుత్వాధికారులు తమ ప్రాంతంలో కుల సర్వే చేసే సమయంలో వారి వెంట ఉంటూ ప్రతి ఒక్క కుటుంబం సర్వే అయ్యే విధంగా ఏ కుటుంబం కూడా తప్పకుండా సర్వే చేయించడం తమ బాధ్యతగా తీసుకొని పనిచేయాలని ,సమగ్ర కుటుంబ సర్వే ని విజయవంతంగా పూర్తి చేయడం ద్వారా పేద ప్రజలకు అనగారిన వర్గాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ కార్యక్రమం ప్రభుత్వ కార్యక్రమం అయినప్పటికీ కలెక్టర్ గానీ ప్రభుత్వ సిబ్బంది పూర్తిగా తమ పనులను నిర్వహిస్తారు.అయినా కూడా కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయం కావున అందరూ పాల్గొనాలని మానాల మోహన్ రెడ్డి కార్యకర్తలకుదిశ నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహేర్ బిన్ హందాన్,జిల్లా గ్రంథలయ చైర్మన్ అంతారెడ్డి రాజారెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, ఐడీసీఎంస్ చైర్మన్ తర చంద్,డిసిసిబి వైస్ చైర్మన్ చంద్ర శేఖర్,రాష్ట్ర కాంగ్రెస్ ప్రచారకమిటీ మెంబర్ జావేద్ అక్రమ్, పీసీసీ కార్యదర్శి వేణు గోపాల్ యాదవ్,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రామార్తి గోపి,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విక్కీ యాదవ్,జిల్లా ఎన్ఎస్యుఐ అధ్యక్షులు వేణు రాజ్,పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగం,వేల్పూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యం రెడ్డి, కమ్మర్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య,ఆర్మూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయి బాబా గౌడ్,కార్పొరేటర్ రోహిత్,మహిళా కాంగ్రెస్ నాయకులు మరియు వివిధ మండలల అధ్యక్షులు మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కమ్మేసిన పొగమంచు





నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 02 చలికాలం మొదలవడంతో పొగమంచు కమ్మేస్తోంది. ఉదయం ఎక్కడ చూసినా మంచు దుప్పటి పరుచుకుంటోంది.

శనివారం ఉదయం నిజామాబాద్ %-% డిచ్ పల్లి రహదారి, కామారెడ్డి శివారులోని గురురాఘవేంద్ర కాలనీ,

పాత రాజంపేట రైల్వే గేటు సమీపంలో పొగమంచు రహదారిని పూర్తిగా కమ్మేసింది. ఎదురుగా ఏ వాహనం వస్తుందో తెలియనంతగా పొగ మంచు పేరుకుంది. దీంతో వాహన దారులు చాలా జాగ్రత్తగా వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.

# సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలి

**- గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి**



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 02, (తెలంగాణ పత్రిక):ప్రభుత్వం సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేశారు. గజ్వేల్ మండలంలోని రిమ్మనగూడ గ్రామంలో పత్తి చేను పనులను శనివారం వంటేరు ప్రతాప్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో ఉన్న సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని, ఇప్పటివరకు గజ్వేల్ నియోజకవర్గంలో సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయక పోవడం శోచనీయమన్నారు. దాదాపు గజ్వేల్ నియోజకవర్గ వ్యాప్తంగా సగానికి పైగా పత్తిని రైతులు దళారులకు అమ్ముకున్నారని దళారులు పత్తిని 5500 నుండి ఆరు వేల వరకు మాత్రమే క్వింటాలుకు దళారులు చెల్లించి దండుకుంటున్నారని ప్రతాప్ రెడ్డి తెలిపారు. దళారులతో కాంగ్రెస్ ప్రభుత్వం కలవడంతో ఇప్పటివరకు సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదన్నారు. అటు దళారులకు లాభం జరుగుతుందని ఆయన తెలిపారు. సీసీఐ కొనుగోలు కేంద్రాల వద్ద పత్తి క్వింటాలుకు 7500 రూపాయలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలోని కేసీఆర్ ప్రభుత్వ హయాంలో సీసీఐ కొనుగోలు కేంద్రాల వద్ద ఎంత ధర ఉన్న దానికంటే వెయ్యి రూపాయలు ఎక్కువగా గతంలో దళారులు చెల్లించారని ఆయన తెలిపారు. ఈ సారి దళారులు కాంగ్రెస్ ప్రభుత్వంతో కుమ్మక్కై సిసిఐ రేటు కంటే చాలా తక్కువగా చెల్లిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో మార్కెట్లో దళారులు రైతులకు నడ్డి విరుస్తున్నారని ధరలు తగ్గించి పత్తిని కొనుగోలు చేస్తున్నారని ప్రతాప్ రెడ్డి తెలిపారు. దళారుల వలన రైతులకు మోసం జరుగుతుందని, వెంటనే అధికారులు స్పందించి రైతులకు గిట్టుబాటు ధరను కల్పించాలని ఆయన అన్నారు. ఈసారి అధిక వర్షాలు ఏర్పడడంతో ఎకరానికి 15 కింటాలు రావలసిన పత్తి ఆరు, ఏడు క్వింటాళ్లు మాత్రమే రావడంతో రైతులు పెట్టిన పెట్టుబడి కూడా రాకపోవడంతో రైతులు దిగులు చెందుతున్నారని, వెంటనే రైతులకు పంట నష్టం అంచనా వేసి నష్టపరిహారం చెల్లించాలని ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి దళారీ వ్యవస్థను అరికట్టాలని ఇప్పటికైనా దళారులు క్వింటాలుకు ప్రభుత్వం ఇచ్చే రేటు కంటే తక్కువ కొనుగోలు చేస్తే దళారులపై యాక్షన్ తీసుకోవాలని వెంటనే గజ్వేల్ నియోజకవర్గంలో సీసీఐ కొనుగోలు కేంద్రాలను వంటేరు ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు. కనీసం ఇప్పటివరకు రైతులకు రుణమాఫీ కాక, రైతులకు ఇవ్వవలసిన ఈ దఫా రైతుబంధు రాక రైతులు చాలా ఇబ్బందులకు గురవుతుంటే పత్తికి రేటు రాకపోతుంటే ప్రభుత్వానికి కనీసం చీమకుట్టినట్టు కూడా లేదని వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ జెడ్పిటిసి బొల్లారం ఎల్లయ్య రమేష్ రైతులు తదితరులున్నారు.